నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 12 | సంచిక 87

శనివారం | 26 జనవరి 2019 | విజయవాడ | పేజీలు 12+16 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : షష్ఠి రా.10.36, నక్షత్రం. హస్త రా.9.22, వర్జ్యం ఉ.8.01 వరకు, తిరిగి తె.5.03 నుంచి
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.53

భారత రత్న ప్రణబ్



నానాజీ దేశ్‌ముఖ్, భూపేన్ హజారికాలకు మరణానంతరం పురస్కార ప్రకటన

సిరివెన్నెల సీతారామ శాస్త్రి, ద్రోణవల్లి హారిక, ఆచంట శరత్ కమల్, యడ్లపల్లి వెంకటేశ్వరరావులకు పద్మశ్రీ

నలుగురికి పద్మవిభూషణ్, 14 మందికి పద్మభూషణ్, 94 మందికి పద్మశ్రీ, వీరిలో 21 మంది మహిళలు


భూపేన్ హజారికా


నానాజీ దేశ్‌ముఖ్

పద్మ అవార్డుల జాబితా 11వ పేజీలో






2 లో

- కాంగ్రెస్ కురువృద్ధునికీ, ఆర్ఎస్ఎస్ ప్రముఖునికీ, కమ్యూనిస్ట్ కవికీ ఒకే సారి భారత అత్యున్నత పురస్కారాల ప్రకటన
- సంతోషం కలిగించిందన్న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ
- కేంద్ర ఆర్థిక, రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన ప్రణబ్
- రాజ్యసభకు ఐదు సార్లు, లోక్‌సభకు రెండుసార్లు ఎంపికైన ఘనుడు
- సుధాకంఠుడిగా పేరొందిన భూపేన్ హజారికా
- 1992లో దాదా సాహెబ్ ఫాల్కే అందుకున్న కోవిదుడు
- గ్రామీణ స్వయం సమృద్ధికి కృషి చేసిన నానాజీ దేశ్‌ముఖ్
- రాజకీయాలకు స్వస్తిపలికి సామాజిక సేవకు అంకితమైన సంస్కర్త
- స్వాగతించిన తెలంగాణ సిఎం కేసీఆర్

అగ్ర వర్ణ పేదల 10 శాతం కోటాను ఆపలేం



- స్టే ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీం కోర్టు
- రిజర్వేషన్ల చెల్లుబాటు అంశాన్ని పరిశీలిస్తాం
- నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్రానికి ఆదేశం
- గతంలో రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీం

వివరాలు 6లో

ఢిల్లీలో భారీ ఉగ్ర దాడికి కుట్ర



- ఇద్దరు టెర్రరిస్టులను అరెస్ట్ చేసిన పోలీసులు
- దేశ రాజధానిలోని లక్ష్మీనగర్‌లో ఘటన
- గణతంత్ర దినోత్సవం వేళ బీభత్సానికి ప్రణాళిక
- భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

6 లో

మంత్రులకు నోరెత్తే దమ్ము లేదు



- మోడీని మంత్రివర్గమంతా వ్యతిరేకిస్తోందన్న రాహుల్
- ప్రజల గళాన్ని కాంగ్రెస్ ఎల్లప్పుడూ వింటుంది
- మోడీ సర్వం తనకే తెలుసనుకుంటాడు
- ఒడిషా ప్రభుత్వంపైనా విరుచుకుపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు

వివరాలు 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

డ్వాక్రా మహిళలకు
మొబైల్ ఫోన్

ప్రపంచానికే దిక్సూచిగా ఏపీ డ్వాక్రా మహిళా సంఘాలు

- పదేళ్లలో దేశంలో ఏపి నంబర్ వన్
- మూడు విడతలుగా డ్వాక్రా మహిళల ఖాతాల్లో రూ.10 వేలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : ప్రపంచానికే ఒక దిక్సూచిలా రాబోయే కాలంలో రాష్ట్రంలో డ్వాక్రా మహిళా సంఘాలు నిలిచేలా ప్రోత్సహిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్ర వారం అమరావతి రాజధాని నేలపాడులో పసుపు కుంకుమ 2019 పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నేలపాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో మూడు విడతలుగా రూ.10 వేలు మీ అకౌంట్‌లో వేస్తానన్నారు. పించన్ల సమయంలోనే మూడు చెక్కులు ఫిబ్రవరి 3న రూ.2,500 చెక్కు, రెండో చెక్కు రూ.3,500, మూడవ చెక్కు రూ. 4000లను ఇస్తామన్నారు. చెక్కులు ఇచ్చిన ఆయా తేదిలు మార్చి 8, ఏప్రియల్ 5న వారి ఎకౌంట్‌లలో నగదు జమచేయడం జరుగుతుందన్నారు. అన్నగా మీకు తోడుగా, నీడగా ఉంటూ చేయూతనిస్తానన్నారు. ఏ రాష్ట్రంలోనూ 20 వేల రూపాయలు డ్వాక్రా మహి ళలకు ఇచ్చారా అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా



డ్వాక్రా సంఘాల మహిళలను అడిగారు. గతంలో ఇచ్చిన హామి మేరకు రూ.8,604 కోట్లతో ఒక్కో మహిళకూ రూ.10 వేలు వారి బ్యాంకు ఖాతాలో వేసామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులున్నా అపలు చేసి మరీ డ్వాక్రా మహిళలకు డబ్బులిచ్చి మనసు ఉన్న మనిషిగా రుజువు చేశానన్నారు. ఎవరి దయాదాక్ష ిణ్యాలు లేకుండా మహిళలు ఉండాలని రూ.21 వేల కోట్లు నాలుగున్నర సంవత్సరాల

మిగతా 6లో


అంతా ఇంతే!



ప్రతి సంవత్సరం పేదరికం గురించే మాట్లాడటం కాని మనలాంటి పేదల్ని పట్టించుకోవట్లేదు

భారత్ మన అందరిదీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి పిలుపు



- మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రశంస
- వోటింగ్‌ను పవిత్ర కార్యంగా భావించాలి
- ప్రజలంతా వోటు హక్కును వినియోగించుకోవాలి
- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దేశ ప్రజలు అందరూ పవిత్ర కార్యంగా భావించి వోటింగ్‌లో పాల్గొనాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పిలుపు ఇచ్చారు. 70వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామ్‌నాథ్ శుక్రవారం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది రాబోతున్న ఎన్నికలను 21వ శతాబ్దపు భారతదేశాన్ని మలిచే విశిష్ట అవకాశంగా పరిగణించాలని ఆయన సూచించారు. ఎన్నికలు అంటే రాజకీయ ప్రక్రియ కాదని, అది ఉమ్మడి విజ్ఞత, ఉమ్మడి కార్యాచరణ అని, ప్రజాస్వామిక స్ఫూర్తి, ఆదర్శాలు ప్రాతిపదికగా రానున్న 17వ లోక్‌సభ కొలువు తీరాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాల్లో

మిగతా 6లో

ముగిసిన మంత్రి లోకేష్ దావోస్ పర్యటన




- ఆంధ్రప్రదేశ్ బృందానికి మంత్రి లోకేష్ సమర్థ నాయకత్వం
- ప్రపంచ ఆర్థిక వేదికపై ఎపి అభివృద్ధిని వివరించిన మంత్రి
- ప్రముఖ కంపెనీల సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు
- బిల్ గేట్స్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్న లోకేష్

వివరాలు 6లో

కాంగ్రెస్‌తో ఎస్‌పి, బిఎస్‌పి కలిస్తే
బీజేపీ గల్లంతే

- కాంగ్రెస్‌తో వారు జత కలిస్తే అధికారానికి ఎన్డీయే దూరమే
- మాయవతి, అఖిలేష్, మమతా బెనర్జీ కలసిరావాలి
- అప్పుడు యూపీఏకు 269 సీట్లు, ఎన్డీయేకు 219 సీట్లు
- వెల్లడించిన ఇండియా టుడే- కార్వీ ఇన్‌సైట్స్ సర్వే




న్యూఢిల్లీ : గురువారం జాతీయ స్థాయిలో విడుదలైన సర్వేలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సరికొత్త చర్చకు తెర లేపాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నేతృత్వంలోని యూపీఏ కూటమితో సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ చేతులు కలిపితే ఎన్డీయే అధికారానికి దూర మయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, గడచిన లోక్ సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక స్థానాలు ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో దాదాపు క్లీన్ స్వీప్ చేసిన భారతీయ జనతా పార్టీ భారీగా నష్టపోనుందని 'ఇండియా టుడే-కార్వీ ఇన్‌సైట్స్' నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్

మిగతా 6లో

అటవీ సంపద రక్షణకు అత్యధిక ప్రాధాన్యత

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: అడవులు, అటవీ సంపదను కాపాడాలని, వాటి దోపిడీదారులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించవచ్చని ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖరరావు ఇచ్చిన అదేశాల నేపథ్యంలో ఉన్నతాధికారులు శుక్రవారం అటవీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సంఘాలతో సమావేశమయ్యారు. స్టేట్ ఫారెస్ట్ సర్వీస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్, తెలంగాణ ఎన్జీవో సంఘాలతో పీసీసీఎఫ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఇటీవల సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశాలను ఉద్యోగ సంఘాల నేతలకు ఉన్నతాధికారులు వివరించారు. వన్యప్రాణులు, అటవీ సంపద రక్షణకు అటవీ అధికారులు, సిబ్బంది మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణం కాపాడటం ద్వారా రాష్ట్ర ప్రజలకు మెరుగైన జీవనం ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పానికి అటవీ శాఖ పనితీరే కొలమానం అవుతుందని పీసీసీఎఫ్ తెలిపారు. ఆయా ఉద్యోగ సంఘాలు తమ పరిధిలో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని ఈ దిశగా మరింత జాగ్రుతం చేయాలన్నారు. సీ.ఎం ఆదేశాల తర్వాత తాజాగా జరుగుతున్న దాడుల్లో అనేక అటవీ నేరాలు వెలుగులోకి వస్తున్నాయని, కొన్ని చోట్ల సిబ్బంది ప్రమేయం కూడా ఉండటం అత్యంత బాధాకరమని పీసీసీఎఫ్ అన్నారు. అటవీ నేరాల విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఉద్యోగులతో సహా ఎంతటి వారున్నా ఉపేక్షించేదిలేదని వెల్లడించారు. అక్రమ కలప నరికివేత, స్మగ్లింగ్, జంతువుల వేట, అటవీ భూముల ఆక్రమణల విషయంలో అత్యంత కఠినంగా ఉండాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే, తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.





కులదీప్ నయ్యార్,



మోహన్‌లాల్



ప్రభుదేవా



కరియా ముండా



సునీల్ ఛేత్రి

భారత రత్న ప్రణబ్

● కాంగ్రెస్ కురువృద్ధునికీ, ఆర్ఎస్ఎస్ ప్రముఖునికీ, కమ్యూనిస్ట్ కవికీ ఒకే సారి భారత అత్యున్నత పురస్కారాల ప్రకటన ● సంతోషం కలిగించిందన్న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జి ● ఆర్థిక, రక్షణ శాఖ మంత్రిగా పని చేసిన ప్రణబ్ ● రాజ్యసభకు ఐదు సార్లు, లోక్‌సభకు రెండుసార్లు ఎంపికైన ఘనుడు ● సుధాకంఠుడిగా పేరొందిన భూపేన్ హజారికా ● 1992లో దాదా సాహెబ్ ఫాల్కే అందుకున్న కోవిదుడు ● గ్రామీణ స్వయం సమృద్ధికి కృషి చేసిన నానాజీ దేశ్‌ముఖ్ ● రాజకీయాలకు స్వస్తిపలికి సామాజిక సేవకు అంకితమైన సంస్కర్త ● స్వాగతించిన తెలంగాణ సిఎం కేసీఆర్



న్యూఢిల్లీ: మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న పురస్కారం ప్రకటించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించింది. అలాగే ఆరెస్సెస్ నేత నానాజీ దేశ్‌ముఖ్, ప్రముఖ గాయకుడు భూపెన్ హజారికాలకు మరణానంతరం భారతరత్న అవార్డును ప్రకటించింది. ఈ ముగ్గురు పేర్లను భారతరత్న పురస్కారానికి ఎంపిక చేస్తూ రాష్ట్రపతి భవన్ నుంచి శుక్రవారం ప్రకటన విడుదలైంది.

కాంగ్రెస్‌లో కీలక నేతగా ప్రణబ్

1935 డిసెంబర్ 11న జన్మించిన ప్రణబ్ ముఖర్జీ అంచలంచెలుగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. కేంద్ర ఆర్థిక, రక్షణశాఖ మంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు రక్షణమంత్రిగా, 2009 నుంచి 2012 వరకు ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ప్రణబ్ ముఖర్జీ 1969లో తొలిసారి రాజ్యసభకు ఎంపికయ్యారు. ఆ తర్వాత కేంద్ర భారీ పరిశ్రమల శాఖామంత్రిగా 1974లో బాధ్యతలు స్వీకరించారు. తదనంతరం కేంద్ర మంత్రివర్గంలో షిప్పింగ్, ట్రాన్స్‌పోర్టు, ఫైనాన్స్, రెవెన్యూ అండ్ బ్యాకింగ్, వాణిజ్య, ఉక్కు, గనులు, విదేశీ వ్యవహారాలు, రక్షణ, ఆర్థిక శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. ఈయన రాజ్యసభకు ఐదు సార్లు, లోక్‌సభకు రెండుసార్లు ఎంపికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలకమైన నేతగా, ట్రబుల్ షూటర్‌గా పేరుగడించి సీడబ్ల్యూసీ, ఏఐసీసీ సభ్యుడిగా కొనసాగారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి భూపేన్ హజారికా

అస్సామీ నేపథ్య గాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అస్సామీ నేపథ్య గాయకుడు, కవి, దర్శక నిర్మాత అయిన భూపేన్ హజారికా అస్సాంలోని చిన్న గ్రామం, సాదియాలో, ఉపాధ్యాయుల కుటుంబంలో 1926న జన్మించారు. సుధాకంఠుడిగా చిరపరిచుతులైన భూపేన్ హజారికా ఎక్కువగా అస్సామీలోనే పాటలు రాసి పాడినా ఇతర భాషల్లోనూ ఆయన పాటలు ప్రాముఖ్యం పొందాయి. ముఖ్యంగా బెంగాలీ, హిందీ భాషల్లోనూ ఆయన తన గానామృతాన్ని పంచారు. జానపద గీతాల్లో హజారికా దిట్ట. 1975లో బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్‌కు గాను నేషనల్ ఫిల్మ్ అవార్డు అందుకున్నారు. 1987లో సంగీత్ నాటక్ అకాడమీ అవార్డు, 1977లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 1992లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. భూపేన్ హజారికా నవంబరు 2011లో కన్నుమూశారు.

సమాజం కోసం అంకితమైన నానాజీ దేశ్‌ముఖ్

1916లో జన్మించిన నానాజీ దేశ్‌ముఖ్ తన జీవితమంతా సమాజం కోసం అంకితమై పని చేశారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణ స్వయం సమృద్ధికి విశేషంగా కృషి చేసిన నానాజీ దేశ్‌ముఖ్‌ను కేంద్రం గతంలో పద్మవిభూషణ్ బిరుదుతో సత్కరించింది. నానాజీ దేశ్‌ముఖ్ అసలు పేరు చండికాదాస్ అమృతరావు దేశ్‌ముఖ్. భారత జన్ సంఘ్ నేత అయిన నానాజీ దేశ్‌ముఖ్ రాజ్యసభ సభ్యుడిగా కూడా పనిచేశారు. బాలగంగాధర్ తిలక్‌ను ఆయనకు స్ఫూర్తి. సికార్‌లో హైస్కూలు విద్యను అభ్యసించిన ఆయన ఆ తర్వాత బిర్లా కాలేజీ (బిట్స్ పిలానీ)లో చదివారు. మహారాష్ట్రలో పుట్టినప్పటికీ రాజస్థాన్, యూపీలో ఆయన తన కార్యకలాపాలను చురుకుగా సాగించే వారు. 1977 ఎన్నికల్లో బలరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలిచారు. 1980లో 60వ పడిలోకి రావడంతో రాజకీయాలకు స్వస్తి పలికి పూర్తిగా సామాజిక కార్యక్రమాలకు అంకింతమయ్యారు.

అత్యున్నత పురస్కారానికి ప్రణబ్ అర్హుడు: కేసీఆర్

హైదరాబాద్: మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి ప్రతిష్టాత్మక భారతరత్న పురస్కారం లభించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారానికి ప్రణబ్ ముఖర్జీ సంపూర్ణ అర్హుడని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచడానికి, రాజ్యాం గాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రణబ్ ముఖర్జీ ఎంతో చొరవ చూపారని సీఎం కొనియాడారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక పదవులు నిర్వహించి దేశానికి ఎంతో సేవ చేశారని సీఎం అన్నారు. అలాగే పద్మశ్రీ పురస్కారం పొందిన తెలుగు వారికీ, ఇతరులకూ కూడా సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

112 మందికి పద్మ పురస్కారాలు

సిరివెన్నెలకు పద్మశ్రీ, కులదీప్ నయ్యర్‌కు పద్మభూషణ్



న్యూఢిల్లీ: పద్మ పురస్కారాలను కేంద్రం శుక్రవారం రాత్రి ప్రకటించింది. నలుగురు తెలుగు వారికి పద్మశ్రీ దక్కింది. సినీ గీత రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి, వ్యవసాయ శాస్త్రవేత్త యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చెస్ క్రీడాకారిణి ద్రోణవల్లి హారిక, టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు ఆచంట శరత్ కమల్ కు పద్మశ్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం 112మంది పద్మ అవార్డులు దక్కాయి. నలుగురికి పద్మవిభూషణ్, 14మంది పద్మభూషణ్, 94మందికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. టీజెన్ భాయ్, ఇస్మాయిల్ ఒమర్ గులే, అనిల్ కుమార్ మణిబాయ్ నాయక్, బల్వంత్ మోరేశ్వర్ పురంధరేకు పద్మవిభూషణ్ ఇస్తున్నట్లు ప్రకటించారు. సుఖ్‌దేవ్ సింగ్ దిందా, మహాశయ దారమ్ పాల్, దర్శన్‌లాల్ జైన్, అశోక్ లక్ష్మణరావు, కరియా ముండా, బుద్ధాదిత్య ముఖర్జీ, నటుడు మోహన్‌లాల్, నంబినారాయణ్, కుల్దీప్ నయ్యర్, మిసెస్‌బచేంద్రపాల్, వీకే షుంగ్లా, హుకుందేవ్ నారాయణ్, జాన్ చాంబర్స్(అమెరికా), ప్రవీణ్ గోర్దాన్ (సౌతాఫ్రికా)కు పద్మభూషణ్ అవార్డులను ప్రకటించారు. ఫుట్‌బాల్ క్రీడాకారుడు సునీల్ చత్రీ, డాన్స్ మాస్టర్ ప్రభుదేవా, మనోజ్ బాజ్‌పాయ్, గౌతం గంభీర్‌లకు పద్మశ్రీ దక్కింది.

వైసీపీలో చేరిన కడప కాంగ్రెస్ నేతలు



కడప,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీల్లో వలసలు పెరుగుతున్నాయి. ఇటీవల ఏపీ మంత్రి సోమిరెడ్డి బావ రామకోట సుబ్బారెడ్డి వైసీపీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. తాజాగా కడప జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు కునుమూరు హరిచంద్రా రెడ్డి, కనుమూరు హరిచంద్ర రెడ్డి తమ అనుచరులతో కలిసి వైసీపీలో చేరారు. శుక్రవారం హైదరాబాద్ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జగన్ వీరికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ జిల్లాలో పార్టీ బ్లోపేతానికి కృషి చేయాలనీ, రాజ్యన్న రాజ్యాన్ని తెచ్చుకుందామ్ని తెలిపారు. కనుమూరు మాట్లాడుతూ ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ టీడీపీతో కుమ్మక్కు అయిందని విమర్శించారు. కాంగ్రెస్–టీడీపీ రహస్య అజెండాతో ముందుకు పోతున్నాయని ఆరోపించారు. పార్టీ తీరు నచ్చకపోవడంతోనే వైసీపీలో చేరామని స్పష్టం చేశారు. ఏపీలో 60–70 నియోజకవర్గాల్లో దాదాపు 10,000 చొప్పున ఓట్లను చీల్చడానికి పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి టీడీపీతో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

పాటను రూపొందించిన జనసేన



అమరావతి,సూర్యబ్యూరో: మన గణతంత్ర దినోత్సవాన్ని జనసేన పార్టీ ఓ పాటను రూపొందించింది. ఒకడొచ్చాడు వచ్చాడు.. జాతిని జాగృతి గొలుప అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన కార్యక్రమాలతో సాగే ఈ పాటను నేడు రామ్ చరణ్ విడుదల చేశాడు. తన దృష్టిలో, లక్షలాది అభిమానుల దృష్టిలో బాబాయి ఎలా ఉంటాడో చెప్పే పాట ఇది అంటూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టాడు. 69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పాటను దేశం కోసం పోరాడిన హీరోలకు అంకితం చేస్తున్నా. నా దృష్టిలో, లక్షలాది అభిమానుల దృష్టిలో, అంతకన్నా ఎక్కువ ఉండే జన సైనికుల దృష్టిలో బాబాయి ఎలా ఉంటాడో చెప్పే ఓ పాట ఇది.. దీన్ని విని స్ఫూర్తి పొందండి. జై హింద్ అని చరణ్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ఈ పాటకు అటు పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తల నుంచి మంచి స్పందన వస్తోంది.

16 స్థానాల్లో టీఆర్ఎస్ గెలుపు ఖాయం



● రిపబ్లిక్ -సీ ఓటర్ సర్వేపై హర్షం వ్యక్తం చేసిన కేటీఆర్ ● 16 లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా టీఆర్ఎస్ వ్యూహరచన ● గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం చేస్తోన్న యువనేత ● ఇప్పటికే లోక్‌సభ సెగ్మెంట్లకు ఇన్‌చార్జిల నియామకం ● 2014లో 11 స్థానాలు గెలుచుకున్న టీఆర్ఎస్ ● ఈసారి టార్గెట్ 16

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రానున్నా లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ విజయ దుందుభి మోగించనుందని రిపబ్లిక్–సీ ఓటర్ సర్వేపై తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీరామారావు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను టీఆర్ఎస్ 16 స్థానాలు, ఎంఐఎం ఒక్క స్థానం సాధిస్తాయని రిపబ్లిక్–సీ ఓటర్ సర్వే స్పష్టం చేసింది. నేషనల్ అప్రూవల్ రేటింగ్స్ పేరిట జరిగిన ఈ సర్వే ఫలితాలు రిపబ్లిక్ టీవీ వెల్లడించింది. గత కొంతకాలంగా సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు రానున్నా లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌పార్టీ 16 లోక్‌సభ స్థానాలు సాధిస్తుందని పేర్కొంటున్న విషయం తెలిసిందే. ఈమేరకు పార్టీ శ్రేణులను కేటీఆర్ సమాయాత్తం చేస్తున్నారు. రానున్నా లోక్‌సభ ఎన్నికల్లో 16 స్థానాల గెలుపే లక్ష్యంగా ఆయన ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రతి లోక్‌సభ సెగ్మెంట్‌కు ప్రధాన కార్యదర్శిని ఇంచార్జిగా నియమించారు. లోక్‌సభ ఇంచార్జులుగా వ్యవహరించే పార్టీ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో శాసనసభ్యులు, అసెంబ్లీ ఇంచార్జులు పార్టీ పటిష్టత కోసం పనిచేయనున్నారు.

2014లోను సత్తా చాటిన టీఆర్ఎస్ : 2014 లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చాటింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను 11 ఎంపీ సీట్లను గెలుచుకుంది. కాంగ్రెస్ రెండు స్థానాలను, బీజేపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, ఎంఐఎం ఒక్కో సీటును గెలుచుకున్నాయి. ఎన్నికల అనంతరం కాంగ్రెస్, టీడీపీ, వైస్సార్సీపీ తరుపున గెల్చిన గుత్తా సుఖేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు గులాబీ గూటికి చేరడంతో ఆపార్టీ బలం 14కు చేరుకుంది. పార్టీలో చేరిన ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ స్థానాలతోపాటు, టీఆర్ఎస్ గెల్చిన సిట్టింగ్ స్థానాలన్నీ తిరిగి నిలబెట్టుకుని సికింద్రాబాద్, నాగర్‌కర్నూల్ సెగ్మెంట్లను కైవసం చేసుకోగలిగితే, రానున్నా ఎన్నికల్లో టీఆర్ఎస్ 16 సీట్ల కైవసం చేసుకునే అవకాశాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నాగర్‌కర్నూల్, సికింద్రాబాద్ స్థానాలపై టీఆర్ఎస్ నాయకత్వం పూర్తి భరోసాగా ఉంది. అయితే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌తో పరిస్థితుల్లో వచ్చే మార్పులకు అనుగుణంగా సికింద్రాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ గెల్చుకునేందుకు ప్రత్యేక వ్యూహం రచిస్తోంది.

కాంగ్రెస్ ఒక్క స్థానం గెలిచే ఛాన్స్ లేదు

గతేడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 19 స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్, లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలో కూడా గెలిచే అవకాశం లేదని సీ ఓటర్ సర్వే అంచనా వేసింది. బీజేపీతో పాటు ఇతర పార్టీలు కూడా తెలంగాణలో తమ ఖాతాను తెరవవని పేర్కొంది. ఇక ఓట్ల శాతం విషయానికి వస్తే టీఆర్ఎస్ 42.4 శాతం, కాంగ్రెస్ 29 శాతం, బీజేపీ 12.7 శాతం, ఎంఐఎం 7.7 శాతం, ఇతరులు 8.2 శాతం ఓట్లు సాధిస్తాయని పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో సర్వే వివరాలు వెల్లడించిన సీ–ఓటర్ సంస్థ, టీఆర్ఎస్ 9 స్థానాల్లో, కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలుపొందుతాయని తెలిపింది. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించిన అనంతరం పరిస్థితుల్లో భారీ మార్పు వచ్చినట్టుగా సర్వే ఫలితాల ద్వారా స్పష్టమవుతోంది.

లోక్‌సభ ఎన్నికల్లోను

టీఆర్ఎస్‌దే హవా



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రానున్నా లోక్ సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌దే హవా అని అన్ని సర్వేలు సూచిస్తున్నాయని భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఫెడరల్ ఫ్రంట్ గురించి అపహాస్యం చేసిన వాళ్ళే ఇపుడు తమ వైఖరిని సమీక్షించుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ,బీజేపీ యేతర ఫ్రంట్ కు మద్దతు పెరగడం ఖాయమన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బూర నర్సయ్య విలేకర్లతో మాట్లాడుతూ రానున్నా లోక్ సభ ఎన్నికల తర్వాత జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ కీలక పాత్ర పోషించబోతున్నారని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్ ,టీడీపి లు ఏపీ లో వేర్వేరుగా పోటీ చేయాల నిర్ణయించుకుంటున్నాయని చెప్పారు. ఏపీ లో టీఆర్ఎస్‌ను బూచీ గా చూపిస్తూ టీడీపీ నేతలు ఆరోపణలు చేయడం మానితే మంచిదన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ విముక్త భారత్ అవుతుందో లేదో తెలియదు కానీ తెలంగాణ పూర్తిగా కాంగ్రెస్ విముక్తం కాబోతోందన్నారు. ప్రజాస్వామ్యం లో ఓటు అనేది గొప్ప వరమన్న బూర నర్సయ్య, భారత దేశ ప్రజాస్వామ్యం లో అతి ముఖ్యమైనది ఓటుగా పేర్కొన్నారు. కొన్ని ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యం లేదని పేర్కొన్నారు. దేశం లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ప్రవేశ పెట్టిన తర్వాత ప్రపంచానికి మరింత ఆదర్శంగా మారామన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లపై కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాము అధికారం లోకి వచ్చిన చోట ఈవీఎంలను తప్పుపట్టని కాంగ్రెస్ నేతలు, ఓడి పోయిన చోట మాత్రం తప్పు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పెద్ద నేతలు గల్లీ స్థాయి నేతల కన్నా అధ్వాన్నంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

బ్యాలట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి

ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి బీసీ నేత లేఖ



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) ద్వారా జరిగే ఎన్నికలలో అవక తవకలు, అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పాత పద్దతిలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరుపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖ రాశారు. ప్రస్తుతం మీ దృష్టికి తీసుకవచ్చునది ఏమనగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ల ద్వారా జరిగే ఎన్నికలలో అవక తవకలు, అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నందున దీనిపై ఆలోచించవలిసిన సమయం ఆసన్నమైంది. ఈ విధానంపై అనేక అనుమానాలు వస్తున్నాయి. ఇటివల ఇంగ్లాండ్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించిన విషయాలే కాకుండా, తెలంగాణ ఎన్నికలలో, డిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అలాగే దేశ ప్రజలు రాజకీయ పార్టీలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల కమీషన్ , కొన్ని రాజకీయ పార్టీలు ఈవీఎంల పట్ల మొగ్గు చూపుతున్నారు. ప్రత్యేకంగా అధికారంలో ఉన్న పార్టీలు ఈవీఎం ల ద్వారా జరుపాలంటున్నారు. ఇది భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశాల్లో ప్రజాస్వామ్యం పట్ల ప్రజల విశ్వాసాన్ని పెంచేవిధంగాఉండాలి. ప్రతి పౌరుడు ఎవరికి ఓటు వేయాలనుకున్నాడో వారికే ఓటు వేశామని భావన, విశ్వాసం వారికి కలిగే విధంగా ఎన్నికల విధానం ఉండాలి. అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుంది. వివిధ రాజకీయ పక్షాల పోరాట ఫలితంగా డిసెంబర్ నెలలో జరిగిన వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో ఇ.వి.య. లతోపాటు వివి ప్యాట్ లను ప్రవేశపెట్టారు. ఓటరు ఏ పార్టీ అభ్యర్థికి ఓటు వేశారో వివి ప్యాట్ ల ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. కానీ ఫలితాల వెల్లడి సందర్భంగా ఇ.వి.యం. లో పోలైన ఓట్లకి వివి ప్యాట్ లో వచ్చిన స్లిప్ లకు చాలా వ్యత్యాసం ఉంది. ... తేడా వస్తే వివి ప్యాట్ ద్వారా లెక్కింపు జరపవచ్చని ప్రకటించినప్పటికీ అది ఎక్కడ అమలైన సందర్భం లేదు. కొన్నిచోట్ల వివి ప్యాట్ స్లిప్పులు లేనట్లుగా కూడా వార్తలు వచ్చాయి. అదేవిధంగా వివి ప్యాట్ స్లిప్పులు సరిగా కనబడలేదు, కొందరికి అవి ఏర్పాటు చేసినట్లుగా తెలియదని చెప్పినట్లుగా వార్తలు వచ్చాయి. దీనిపై సమగ్రమైన అధ్యయనం చేయాల్సిన అవసరముది.

అంగన్‌వాడీ అక్రమాలకు చెక్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. దీనికోసం పోషణ అభియాన్ పథకం ద్వారా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు ట్యాబ్‌లు, టీచర్లకు దశల వారీగా స్మార్ట్ ఫోన్లల్లోని బయోమెట్రిక్ యాప్ ద్వారా లబ్ధిదారుల ఫొటోలు, వివరాలు నమోదు చేసి వేలి ముద్రలు తీసుకొని పౌష్టికాహారం అందించాలని నిర్ణయించింది. ఫలితంగా గర్భిణులు, బాలింతలకు పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం, చిన్నారులకు బాలామృతం, మురుకులు అర్హులకు మాత్రమే అందనున్నాయి. రిజిస్టర్లలో పేర్లు నమోదు చేయడం, కుళ్లిన గుడ్లు, నాసిరకం భోజనాన్ని వడ్డించడం, సరుకులు పక్కదారి పట్టించడం వంటి అక్రమాలకు ఈ విధానంతో కాలం చెల్లనుంది. పౌష్టికాహారం పంపిణీ పరంగా ఉన్న అవకతవకలను తొలగించి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చెక్ పెట్టనుంది. కొన్ని చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలను తూతూ మంత్రంగా నిర్వహిస్తుంటే... మరికొన్ని చోట్ల అసలు కేంద్రాలు తెరుచుకోవడంలేదు.

ఓటు హక్కు వినియోగం ద్వారా

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఓటు వేసి మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని మాజీ భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు . సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. దేశంలోనే అతిపెద్ద ఈవీఎం ఇక్కడ ఏర్పాటు చేసి ఓటరు దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. వృద్దులు, వికలాంగులు కూడా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతున్నారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌పై దాడి కేసులో ఎన్ఐఏపై

కోర్టు ధిక్కరణ కేసు



అమరావతి,సూర్యబ్యూరో: కోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తూ న్యాయవాది లేకుండానే ముప్పై గంటలపాటు విచారించారంటూ వైసీపీ అధినేత జగన్‌పై హత్యాయత్నం కేసులో నిందితుడు శ్రీనివాసరావు తరుపు న్యాయవాది కోర్టులో పిటీషన్ వేశారు. కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కింద ఆయన వేసిన పిటీషన్‌ను శుక్రవారం కోర్టు విచారణకు స్వీకరించింది. న్యాయవాది లేకుండా నిందితుడిని విచారించడం కోర్టు ఉల్లంఘన కిందకే వస్తుందని న్యాయవాది తెలిపారు. అయితే నిందితుడి తరుపు న్యాయవాదులు తమ పేర్ల కింద ఫోన్ నంబర్లు ఇవ్వకపోవడంతో తాము సంప్రదించ లేకపోయామని ఎన్ఐఏ వివరణ ఇచ్చింది.




బీజేపీ ఎమ్మెల్యే మాణిక్యాలరావు,మునిసిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ మధ్య వాగ్వాదం

తాడేపల్లిగూడెం,సూర్యబ్యూరో: మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం మున్సిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా ముగిసింది.
చంద్రబాబుకు వ్యతిరేకంగా ఇటీవల మాణిక్యాలరావు చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నాయి. ఈ క్రమంలో జరిగిన సమావేశంలో ఇరు పార్టీల మధ్య వాగ్వాదం నెలకొంది. సభలో మాణిక్యాలరావు మాట్లాడుతుండగా కౌన్సిల్ సభ్యులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది.
పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ముఖ్యమంత్రిపై అసత్యాలు చెప్పడంతోపాటు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం వల్లే మాణిక్యాలరావును కౌన్సిలర్లు అడ్డుకున్నారని ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. శాసనసభ్యుడిగా మాణిక్యాలరావు చేసిన ప్రతి పనికి కౌన్సిల్ సహకరించిందని, కానీ ఆయన అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

పథకాలే పథకాలు... ఎన్నికలే ఎన్నికలు

• వచ్చే ఎన్నికల్లో గట్టెకేందుకు ప్రజలను ప్రసన్నం చేసేందుకు పోటీ పడుతున్న పార్టీలు • జనం మెప్పుకోసం పోటీలు పడి పథకాలు • జనం మెప్పు ఏపార్టీ పొందేను? • ఒకదానికొకటి దీటుగా పథకాలు ప్రకటిస్తున్న ప్రధాన పార్టీలు • పింఛన్లు మొదలుకొని ఇళ్ల నిర్మాణం • టీడీపీ ప్రజా ఆకర్షణ పథకాలు • వైసీపీ నవరత్నాలకు దీటుగా టీడీపీ పథకాలు • యువతకు ఆకట్టుకోవడం కోసం ఉద్యోగ భృతి • వృద్ధుల,వితంతువులకు 1000 నుంచి 2వేలు పెంఛన్ల పెంపు • వికలాంగులకు 1500 నుంచి 3000 వేలు పెంపు • పింఛన్ల కోసం 6320 కోట్లు వ్యయం • మహిళా సాధికారత చంద్రన్న చేయూత పసుపు-కుంకమ • మహిళ స్వయం సహాయ సంఘ సభ్యులకు, రూ. 8600కోట్లు • డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కింద ఒక్కో మహిళలకు 10 వేలు • రైతు బందుపేరుతో పథకం • ప్రజా ఆకర్షణ కోసం జనసేనాని మ్యానిపెస్టో విడుదల • పోలవరం నిర్మాణం పూర్తి భాధ్యతఅంటున్న బీజేపీ • అధికారంలోకి వస్తే ప్రత్యేక హొదా ప్రకటన : కాంగ్రెస్



హైదరాబాద్,అమరావతి,సూర్యబ్యూరో: దేశ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నవ్యాంధ్రలో ఎన్నికలు మూడు నెలలో గడువు సమీపిస్తున్న తరుణంలో అన్ని ప్రధాన పార్టీలు పథకాలు ప్రవేశ పెట్టడం కోసం పోటీ పడుతున్నాయి. జనం మెప్పుకోసం ఏపార్టీ నోట విన్న ప్రజా ఆకర్షణ పథకాలు కనిసిస్తున్నాయి. ఒకదాని కొక్కటి దీటుగా పథకాలను ప్రధాన పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఏపీలో టీడీపీ పార్టీలతో పాటు వైసీపీ జనసేన పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇటివల నవరత్నలు ప్రకటించడంతో పాటు ప్రతి చోట ప్రతి హామీ నేరవేస్తామని చెపుకుంటు వచ్చింది. వైసీపీ అధినేత జగన్ తన పాదయాత్రలో ప్రజలకు అవసరమైన హామీలు ఇస్తు వైసీపీ కూడా నవరత్నాలు పేరుతో ఇండ్లు,పింఛన్లు,రైతుకు పంట రుణం,అనేక హామీలు ప్రకటించారు. అధికార టీడీపీ ప్రభుత్వం ప్రజా ఆకర్షణ పథకాలను ప్రకటించడంకోసం కేబినేట్ , అధికారుతలో సమావేశం అయి రైతులకు పంట రుణం కోసం అనేక పథకాలను ప్రజా ఆకర్షణ పథకాలు ప్రకటించింది. దీనికి దీటుగా పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కూడా ప్రజా ఆకర్షణతో తన మ్యానిపెస్టో ప్రకటించింది. పోలవరం నిర్మాణం పూర్తి బాధ్యత తమదే అంటూ బీజేపీ ఆంధ్రప్రదేశ్‌కు వరం చెపుకుంటుంది. వీరితో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తాం అంటు కాంగ్రెస్ ప్రచారం చేసుకుటున్నాయి. ఈనేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పథకాలే ,పథకాలు ఆయా పార్టీలు ప్రకటిస్తున్నాయి. వైసీపీ కి దీటుగా టీడీపీ ప్రజా ఆకర్షణ పథకాలను ప్రకటించారు. టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే తమకు ఓట్లు ఓట్లు వేసి గెలిపిస్తాయాని భావిస్తుంది. ముఖ్యంగా అధికార టీడీపీ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హోంగార్డులు, హోంగార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాలే కాకుండా పసుపు కుంకమ పథకంకింద 10వేలు ఆర్థిక సహాయం అందిస్తుంది. అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, హోంగార్డులు, ఒప్పంద ఉద్యోగుల ఓట్లతో గట్టేకవచ్చునని భావిస్తుంది. ఎన్‌టిఆర్ బరోసా కింద వయోవృద్దులకు, వితంతులకు1000నుంచి 2వేలు పెంచింది. చేనేత, గీత కార్యికులకు, ఆదిమ జాతి గ్రూపు, ఏఆర్‌టీ, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, దివ్యాంగులకు 15 వందలు నుంచి 3వేలు పెంచారు. మహిళా సాధికారతలో భాగంగా చంద్రన్న చేయూత (పసుపు-కుంకుమ)కిందరాష్ట్రంలో86 లక్షల మంది మహిళా స్వయం సహాయ సంఘం సభ్యులకురూ8600కోట్ల వ్యయంతో ఒక్కో మహిళలకు రూ 10 వేలు అందిస్తున్నారు. అలాగే 8లక్షల మంది గ్రామీణ, పట్టణ, ఎన్‌హెచ్‌జి సభ్యులకు ప్రయాజనం కల్పిస్తూ వడ్డీ లేని రుణాల నిమిత్తం రూ2514 కోట్లు ఖర్చు చేశారు. అలాగే రాష్ట్రంలో55,607 అంగన వాడీ కేంద్రాలను నిర్వహిస్తూ257 ప్రాజెక్టులలో సమగ్ర శిశు అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తున్నారు. అనుబంధ పౌష్టికామార కార్యక్రమం అమలు కోసం2014-15 నుంచి 2017-18 వరకు రూ2575,29 కోట్లు ఖర్చు చేశారు. రూ313.73కోట్ల వ్యయంతో 7944 అంగన్‌వాడీ కేంద్రాలకు 71 సీడీపీఓ, కార్యాలయాలకు భవనాలను నిర్మించారు. 156 ప్రభుత్వ పథకాలపై అధికాలకు అమలు జరుగుతున్నాయ లేదా అధికారులకు సీఎం ఆదేశించారు. అదేవిధంగా నవరత్రాల పేరుతో ప్రజా ఆకర్షణ పథకాలు.పింఛన్లు, ఇండ్లు,రైతుపంటకు రుణం,అనేక పథకాలను ప్రజా సంకల్ప యాత్రలో ను ప్లీనరిలోను జగన్‌ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చిన నవరత్రాల పథకాలను హామీ చేస్తామని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. ఇతర పార్టీలకు దీటుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా తన మ్యానిపెస్టో ప్రకటించారు. మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్,చట్ట సభలో మహిళా రిజర్వేషన్లను జనసేన పూర్తిగా సమర్థిస్తుందని ప్రకటించింది. జనసేన మహిలకు 33 శాతం రాజకీయరిజర్వేషన్ కట్టుబడి ఉందని ప్రకటింది.గృహిణులకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు,రేషన్‌కు బదులు మహిల ఖాతాలో రూ 2500-3500 మధ్యనగదు జమ,బీజీలకు అవకాశాన్ని బట్టి 5 శాతం వరకు రాజకీయ రిజర్వేషన్లు,చట్టసభలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు,కాపులకు9వ షెడ్యూల్ ద్వారా రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు సామరస్య పరిష్కారం,ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కార్పొరేషన్, ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల విద్యార్థుల కోసం హాస్టలు, ముస్లిం అభివృద్ధికోసం సచార్ కమిటీ విధానాలు అమలు, ప్రభుత్వ ఉద్యోగులకు విదానం రద్దు, వయోధికులకు ప్రభుత్వ ఆశ్రమాలు,ఈవిధంగా ప్రజా ఆకర్షణ పథాకాలు అధికారంలోకి వస్తే అమలు చేస్తామని జనసేనాని అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. అదేవిధంగా బీజేపీకూడా యువతను ఆకర్షించేందుకు లక్షల ఉద్యోగుల భర్తీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టు తామే నిర్మిస్తున్నామని,విభజనహామీలులోఅనేక నిధులు కేటాయించామని ప్రచారం చెసుకుంటున్నాయి. అదేవిధంగా కాంగ్రెస్ కూడా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా ఇచ్చి తీరుతామని హామీ ఇస్తు ఒంటరిగా ఎన్నికలో దిగుతామని ప్రకటించింది. ఈనేపథ్యంలో ఎన్నికల దగ్గర వస్తున సమయంలో ఎవరికి వారే తమ మ్యానుపెస్టో ప్రకటించింది.

ఈవీఎంల ట్యాంపరింగ్‌పై సమావేశంలో చర్చించాం



విశాఖపట్నం,సూర్యబ్యూరో: ఈవీఎంల ట్యాపరింగ్ పై చర్చించామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వామపక్షాలతో కలిసి జనసేన రౌండ్‌టేబుల్ సమావేశం ముగిసింది. శుక్రవారం సమావేశం అనంతరం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ ఈవీఎంల ట్యాంపరింగ్‌పై సమావేశంలో చర్చించామని తెలిపారు. మైనింగ్ పాలసీ, ఫ్యాక్ట్ ఫైండింగ్ నివేదికలోని అంశాలు ఎన్నికల్లో ఎలా కలిసి వెళ్లాలనే అంశాలపై చర్చించామని పవన్ చెప్పారు.పర్యావరణ పరిరక్షణపై సమావేశంలో చర్చించామని సీపీఐ నేత సురవరం సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మైనింగ్ కారణంగా పర్యావరణ సమస్య అధికమైందని, ప్రజాసమస్యలపై పోరాడే విషయం గురించి చర్చించామన్నారు. పర్యావరణం, పౌర హక్కులు, సామాజిక న్యాయం విషయంలో ప్రజలతో కలిసి పోరాటం చేయాలని నిర్ణయించామని సీపీఎం నేత రాఘువులు తెలిపారు.

బోగస్ ఓట్లపై ఈసీ చర్యలు తీసుకోలేదు : మర్రి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ వాదిస్తోంది. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బోగస్ ఓట్లపై తాము చేసిన పిర్యాదులపై ఈసీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అక్రమ తొలగింపులు, బోగస్ ఓట్లు నమోదు చేసిన అధికారులను గుర్తించలేదని, వారిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ విషయం అందరికీ తెలియజేయడానికే నిన్న కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టిందని ఆయన అన్నారు. గవర్నర్ నరసింహన్ కూడా పట్టించుకోవడం లేదని శశిధర్ రెడ్డి విమర్శించారు.

గణతంత్ర వేడుకలకు సర్పంచ్‌లను ఆహ్వానించరాదు : ఈసీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేశారు. మూడో విడుత పంచాయతీ ఎన్నికల తర్వాత సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని, ఆ తర్వాతనే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొనాలని సూచించింది. గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి మాత్రమే జాతీయ జెండాను ఎగురవేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.

ఉపాసనకు ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన పెట్టిన ట్వీట్‌కు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇటీవల దావోస్‌లో నిర్వహించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సమావేశానికి ఉపాసన హాజరయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న కంపెనీలకు సమాచారం అందించి తనవంతు సాయం చేసేందుకు ఫోరంలోని తెలంగాణ డెస్క్‌కు కోఆర్డినేటర్‌గా ఉపాసన వ్యవహరించారు. ఈ విషయాన్ని ఉపాసన ట్విటర్ వేదికగా వెల్లడించారు. నా కొత్త ఉద్యోగం ఎలా ఉంది కేటీఆర్ సర్ అంటూ ఆయనకు ట్వీట్ చేశారు. దీనిపై తాజాగా టీఆర్‌ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందిస్తూ ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు.


లాభాల బాటలో టీఎస్ ఆర్టీసీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లాభాల బాటలో ముందుకు సాగుతున్నట్లు సంస్థ ఉన్నతాధికారలు వెల్లడించారు. వరంగల్ రీజనల్ మేనేజర్ నేతృత్వంలో రూ.7.40కోట్లు, వరంగల్ అర్బన్ డివిజనల్ మేనేజర్ జి.రాములు నేతృత్వంలో రూ.4.67కోట్లు, వరంగల్ రూరల్ డివిజనల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి నేతృత్వంలో రూ.2.73కోట్లు, వరంగల్ డిపో 1మేనేజర్ జి.సురేష్ నేతృత్వంలో రూ.6.06కోట్లు, జగిత్యాల డిపో మేనేజర్ పి.హన్మాంతారావు నేతృత్వంలో 3.59కోట్లు, తొర్రూర్ డిపో మేనేజర్ జి.సారయ్య నేతృత్వంలో 3.53కోట్లు, హైదరాబాద్ డిపో నెం.1మేనేజర్ ఎస్.భీమ్ రెడ్డి నేతృత్వంలో రూ.2.87కోట్లు రాబడి వచ్చినట్లు చెప్పారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు

తుది అటవీ అనుమతి మంజూరు

• అనుమతులిచ్చిన కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ • ప్రాజెక్టు పురోగతిలో పడిన మరో కీలక ముందడుగు • సహస్ర చండీ యాగంలో నిమగ్నమై ఉన్న ముఖ్య మంత్రి కేసీఆర్ హర్షం • కేంద్ర మంత్రి హర్షవర్ధన్ కు ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్ • ఇందుకు కృషి చేసిన సాగు నీటి శాఖ, అటవీ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి అభినందనలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః దక్షిణ తెలంగాణను సస్యశ్యామలం చేసే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రెండో దశ అటవీ అనుమతులు మంజూరయ్యాయి. ఈ మేరకు పాలమూరుకు ప్రాజెక్టుకు అటవీ అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖ తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి లేఖ రాసింది. ఈ లేఖను కేంద్ర అటవీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్ శర్మ తెలంగాణ అధికారులకు పంపారు. అయితే పాలమూరు ప్రాజెక్టుకు రెండో దశ అటవీ అనుమతులు మంజూరైన విషయాన్ని యాగంలో నిమగ్నమైన సీఎం కేసీఆర్‌కు అధికారులు తెలిపారు. పాలమూరు ప్రాజెక్టుకు అటవీ అనుమతులు మంజూరుపై సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేస్తూ.. కేంద్రమంత్రి హర్షవర్ధన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనుమతల కోసం కృషి చేసిన తెలంగాణ సాగునీటి, అటవీశాఖ అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.

కరవు జిల్లా శస్యశ్యామలం : ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో 12.3 లక్షల ఎకరాలకు సాగు నీరు, వెయ్యి కి పైగా గ్రామాలకు తాగు నీరు అంధించే పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖతుది అటవీ అనుమతులను మజూరు చేయడంతో ప్రాజెక్టు పనులు ఇక వేగం కానున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ డివిజన్ లో ఉన్న 205.4811 హెక్టార్ల అటవీ భూమి ని సాగు నీటి శాఖ కు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి 2017 మే నెలలో లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనని ఫారెస్ట్ అడ్వైజరీ కమిటీ పరిశీలించి 2018 ఏప్రిల్ నెలలో మొదటి దశ అటవీ అనుమతిని మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం విధించిన అన్నీ విధి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేసిన కారణంగా కేంద్ర పర్యావరణ అటవీ శాఖ ఈ రోజు ప్రాజెక్టు కు తుది అటవీ అనుమతిని మంజూరు చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో నిర్మాణం అవుతున్న మొదటి స్టేజి పంప్ హౌస్, నార్లపూర్ వద్ద అంజనగిరి జలాశయం నిర్మాణం, నార్లపూర్ అంజనగిరి - ఏదుల వీరాంజనేయ జలాశయం మధ్య టన్నెల్ తవ్వకానికి ఈ అటవీ భూముల బదిలీ అవసరమైంది. ఈ అనుమతి తో 204.48 హెక్టార్ల అటవీ భూమి పాలమూరు ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఆధీనం లోకి రానున్నది. ప్రాజెక్టు పనుల పురోగతికి ఈ అనుమతి దోహదం చేయనున్నది. పర్యావరణ అనుమతికి సంబంధించి ఇప్పటికే స్టేజ్ - అనుమతి పొందిన సంగతి తెలిసిందే. తుది పర్యావరణ అనుమతి కోసం పర్యావరణ ప్రభావనివేదికను సాగు నీటి శాఖ తయారు చేస్తున్నది. త్వరలోనే ఈ నివేదికను కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నది. అటవీ పర్యావరణ అనుమతులు లేకుండా ప్రాజెక్టు పనులను కొనసాగిస్తున్నారని కాబట్టి ఈ పనులని వెంటనే ఆపాలని కోరుతూ ఎన్‌జీటి లో కేసులు దాకలు చేసిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వంకేవలం తాగునీటి సరఫరా కోసం మాత్రమే పనులను చేపట్టిందని, పర్యావరణ, అటవీ అనుమతులు పొందిన తర్వాతనే సాగు నీటి పనులను చేపడుతుందని ఎన్‌జిటికి తెలిపింది. ఈ కేసుల నేపథ్యం లో ఈ రోజు మంజూరు అయిన అటవీ అనుమతి కీలకమైన ముందడుగు గా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఈ టర్మ్ లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుప్రాధాన్యత ప్రాజెక్టుగా పరిగణించి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 7 వ తేదీన సాగు నీటి శాఖ అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం లో ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే.... ఈ నేపథ్యం లో సహస్ర చండీ యాగం తుది రోజున ఈ సమాచారం తెలిసిన ముఖ్య మంత్రి కేసీఆర్ హర్షం వెలిబుచ్చారు. కేంద్ర అటవీ శాఖ మంత్రి హర్ష వర్ధన్ కి ధన్యవాదాలు తెలిజేశారు. ఈ కృషి లో పాలు పంచుకున్న నీటి పారుదల అధికారులను కూడా అభినంధించినారు.

ప్రాజెక్టు వివరాలు :
తొలుత ప్రాజెక్టు ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినప్పుడు జూరాల ప్రాజెక్టు నుండి నీటి ని ఎత్తిపోసి మూడు జలాశయాల్లో నిల్వ చేయాలని నిర్దేశించినారు. 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అంధించడమే లక్ష్యంగా ప్రాజెక్టు రూప కల్పన జరిగింది. అయితే జూరాల జలాశయం పై ఇప్పటికే అధిక భారం ఉండటం వలన, ఈ చిన్న జలాశయం నుంచి రోజుకు 1.5 టిఎంసీ ల నీటిని ఎత్తిపోయడం సాంకేతికంగా సాధ్యం కాదని తెలంగాణ ప్రభుత్వం భావించింది. దానికి తోడు ప్రతిపాదించిన కోయిలకొండ (76 టిఎంసీ లు), గండీడు (35 టిఎంసీలు), కేపీ లక్ష్మీ దేవిపల్లి (10 టిఎంసీ లు) మూడు జలాశయాల్లో మొత్తం 47 గ్రామాలు, 85 వేల మంది జనాభా, 16,340 ఆవాసాలు ముంపు భారీన పడనున్నాయి. ఈ భారీ ముంపును తగ్గించాలని కూడా ప్రభుత్వం భావించింది. ఈ రెండు కారణాల రీత్యా ప్రభుత్వం ప్రాజెక్టును రీ డిజైన్ చేసింది. రీ డిజైన్ చేసిన తర్వాత ప్రాజెక్టు ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రధానమైన మార్పు నీటి సోర్స్ జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి మారడం. కొత్త జలాశయాలను ప్రతిపాదించడం, పంపింగ్ సామర్థ్యాన్నిరోజుకు 1.5 టిఎంసిల నుంచి 2 టిఎంసిలకు పెంచడం, ఆయకట్టు 10 లక్షల ఎకరాల నుంచి 12.30 లక్షల ఎకరాలకు పెంచడం, గతంలో కంటే ముంపు గణనీయంగా తగ్గించడం జరిగింది.

బీసీ గురుకులాల్లో కొలువుల భర్తీకి ఆమోదం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని బీసీ గురుకుల సొసైటీ పరిధిలో కొత్తగా 4600 ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. రానున్న 2019-20 విద్యాసంవత్సరం నుంచి కొత్తగా అందుబాటులోకి రానున్న 119 బీసీ గురుకుల పాఠశాలల పరిధిలో ఈ పోస్టులున్నాయి. నూతన జోనల్ విధానం మేరకు తెలంగాణ గురుకుల నియామక మండలి ఈ పోస్టులను భర్తీ చేయనుంది. తొలివిడత కింద ఈ ఏడాదిలో కనీసం 1800 పీజీటీ, టీజీటీ పోస్టులు భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతేడాది విడుదల చేసిన ప్రకటనల మేరకు టీజీటీ, పీజీటీ పోస్టులు భర్తీ చేసిన వెంటనే కొత్తవాటికి ప్రకటన వెలువరించనుంది. ఇక గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాంతాలను ఖరారు చేయకపోవడంతో అద్దె భవనాలు గుర్తించేందుకు అడ్డుగా మారింది. అనుకూలమైన భవనాలు దొరక్కుంటే తరగతుల సంఖ్యను తగ్గించాలన్న ఆలోచనలో ఉంది. పాఠశాలల ఏర్పాటుకు భవనాల కొరత తీవ్రంగా ఉంది. ఆరు నెలలపాటు వెతికితే కానీ అనుకూలమైన భవనాలు అందుబాటులో ఉండటంలేదు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన పాఠశాలలు అద్దెభవనాల్లో, అరకొర సదుపాయాలతో కొనసాగుతున్నాయి. కొత్త పాఠశాలల్ని ఏర్పాటు చేసే ప్రాంతాల ప్రకటన ఆలస్యం కావడంతో, భవనాలు గుర్తించేందుకు ఇబ్బందులు తప్పేలా లేవని సంక్షేమ వర్గాలు పేర్కొంటున్నాయి. కొత్త పాఠశాలల్లో తొలి ఏడాది మూడు తరగతులు ప్రారంభించాలా? ఐదో తరగతికే పరిమితం కావాలా? అనే విషయమై సందిగ్ధం నెలకొంది. నియోజకవర్గాల్లో అద్దెభవనాలు అందుబాటులో ఉంటే 5, 6, 7 తరగతులు ఒకేసారి ప్రారంభించాలని, లేకుంటే అక్కడి నిర్మిత స్థలం మేరకు తరగతులకు అనుమతివ్వాలన్న ఆలోచన ఉంది.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రవీంద్ర భారతిలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో గవర్నర్ నరసింహన్, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్ కుమార్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి నాగిరెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ దాన కిశోర్, సీపీ అంజనీ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హెల్ప్‌లైన్ నెంబర్ 1950ను గవర్నర్ ప్రారంభించారు. నా ఓటు వాల్‌పోస్టర్, బ్రోచర్‌ను గవర్నర్ ఆవిష్కరించారు.

ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని గవర్నర్ నరసింహన్ విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విదేశాల ప్రతినిధులు భారత్‌లో ఎన్నికల విధానంపై అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. మీ భవిష్యత్.. మీ చేతుల్లోనే ఉందన్న గవర్నర్.. ఓటు హక్కు వినియోగించుకుంటేనే వైఫల్యాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించొచ్చు అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు కావాలని గవర్నర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలపై నో కామెంట్స్ : సీఈవో

ఈవీఎంల సెక్యూరిటీని నిరూపించటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రజత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈవీఎంలపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. 1982 నుంచే ఈవీఎంలను వాడుతున్నామన్నారు. ఈవీఎంలపై వస్తున్న ఆరోణల గురించి కేంద్రం ఇప్పటికే క్లారిటీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాము పార్లమెంట్ ఎన్నికల కోసం సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఓటర్ల కోసం 1950 హెల్ప్‌లైన్‌ను లాంచ్ చేశామని తెలిపారు. ఓటర్లకు ఎటువంటి అనుమానాలున్న 1950కి కాల్ చేయవచ్చన్నారు. ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాపై కూడా ఆంక్షలుంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయం గురించి ఇప్పటికే సోషల్ మీడియా హెడ్స్‌తో మాట్లాడినట్లు తెలిపారు.

పోలింగ్ నమోదు పెంచడమే లక్ష్యం...

ఓటరు నమోదు పెంచడమే జాతీయ ఓటర్ల దినోత్సవ లక్ష్యమని రజత్ కుమార్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో 73.4 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి హింస, రీపోలింగ్ జరగలేదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు చూసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే మరోసారి నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు అని సూచించారు.

ప్రపంచంలోనే టాప్ టెన్‌లో భారత్ః నాగిరెడ్డి

ప్రపంచంలో ఏ రంగంలోనైనా భారత్ టాప్ టెన్‌లో ఉందని నాగిరెడ్డి తెలిపారు. దేశంలో మూడంచెల ప్రజాస్వామ్యం ఉందన్నారు. ఇతర దేశాల్లో ఎన్నికలంటే రక్తపాతం ఉంటుంది. అదే భారత్‌లో మాత్రం ఎన్నికలు ప్రశాంతంగా సాగుతాయని పేర్కొన్నారు. పంచాయతీ తొలి విడుత ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. రెండో విడుతలో కూడా అంతే స్థాయిలో పోలింగ్ నమోదు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నాగిరెడ్డి చెప్పారు.

సంపాదకీయం

editpage@suryaa.com

బీచ్‌లో మద్యం తాగితే రూ. 2 వేలు జరిమానా

పణజీ : బీచ్‌లో మద్యం తాగినా, బహిరంగంగా వంట చేసినా రెండు వేల రూపాయలు జరిమానా విధించాలని గోవా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గోవాలో కాలుష్యాన్ని నివారించేందుకు వీలుగా బీచ్‌లో మద్యం తాగినా, వంట చేసినా రెండు వేల రూపాయలు జరిమానా విధించాలని గోవా మంత్రివర్గ సమావేశం తీర్మానించిందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అజ్ గోంకర్ వెల్లడించారు. జరిమానా చెల్లించకపోతే మూడు నెలల జైలు శిక్ష విధిస్తామని మంత్రి పేర్కొన్నారు. గోవా బీచ్‌లలో బహిరంగంగా మద్యం తాగడాన్ని నిరోధిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని గోవా ముఖ్య మంత్రి మనోహర్ పారికర్ చెప్పారు. బీచ్‌లు, ఫుట్‌పాత్‌లపై మద్యం తాగడం, బాటిళ్లు పగులగొట్టడం, దుస్తులు లేకుండా బీచ్‌లో పరుగులు తీయడం వంటి పనులు నిషేధించాలని కొందరు శాసనసభ్యులు సూచించారు.

ప్రణబ్ దా భారతరత్నం

భారత అత్యున్నత పురస్కారాలు ఈసారి సంచలనం సృష్టించాయి. ఒకేసారి ముగ్గురికి వీటిని ప్రకటించడం ఒకెత్తు కాగా. ముగ్గురూ విభిన్న సిద్ధాంతాల కోసం పాటుపడిన వారవడం మరో విశేషం. ఒకరు కాంగ్రెస్ కురువృద్ధుడు, మరొకరు కమ్యూనిస్టు కవి, ఇంకొకరు ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి రాష్ట్రపతి కార్యాలయం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగిన ఆయన ఆ తర్వాత రాష్ట్రపతి అయ్యారు. ఆర్థిక శాఖ మంత్రిగా దేశానికి సేవలందించిన ప్రణబ్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు బీజేపీ ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్నివ్వడం ఆశ్చర్యం కలిగించింది. గత ఏడాది నాగ్‌పూర్‌లో ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కార్యక్రమంలో మాట్లాడినప్పుడే అందరూ విభ్రమతో ప్రణబ్‌వైపు చూశారు. విమర్శించిన వారూ లేకపోలేదు. ఆయనతో పాటు నానాజీ దేశ్‌ముఖ్, భూపేన్ హజారికాకు భారతరత్న పురస్కారాలను ప్రకటించారు. వీరికి మరణానంతరం ఈ పురస్కారాలు దక్కాయి. నానాజీ దేశ్‌ముఖ్ జనసంఘ్ నాయకులు. మాజీ రాజ్యసభ సభ్యులు. నానాజీ తన 93వ ఏట 2010 ఫిబ్రవరిలో కన్నుమూశారు. భూపేన్ హజారికా అస్సామీ వాగ్గేయకారులు. మానవతావాదిగా హజారికా రచించిన పాటలు అన్ని భారతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. సంగీత దర్శకులు, గాయకులు, కవి. సంగీత దర్శకత్వంలో జాతీయ అవార్డుతో పాటు పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే లాంటి అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను హజారికా అందుకున్నారు. 2012లో ఆయన మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డు వచ్చింది. హజారికా 2004లో లోకసభకు పోటీ చేశారు. నిన్నటి వరకు కాంగ్రెస్ కురువృద్ధుడు ఉన్న ప్రణబ్ ముఖర్జీకి, కమ్యూనిస్ట్ కవి హజారికాకు, ఆరెస్సెస్ నేత నానాజీకి ఒకేసారి అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ముంగిట తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత భారతరత్న ప్రకటించింది. ఎంత కాదనుకున్నా ఇటీవలి కాలంలో పురస్కారాలు రాజకీయ రంగును పులుముకుంటున్నాయి. ఆ సంగతి పక్కన పెడితే గౌరవాన్ని అందుకున్న వారి విశేష ప్రతిభా పాటవాలను తీసివేయలేం. భారత దేశ అత్యున్నత పీఠాన్ని అలంకరించిన ప్రణబ్ అత్యున్నత పురస్కారానికి నిస్సంకోచంగా అర్హుడు.

1954 జనవరి 2న భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ ఈ పురస్కారాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పటి వరకూ 45మందిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఏడాది అత్యధికంగా ముగ్గురికి ఒకేసారి ఈ పురస్కారాన్ని అందివచ్చు. 2011 ముందు వరకూ సైన్స్, కళలు, సాహిత్యం, ప్రజా సేవల విభాగంలోని వారికే ఈ పురస్కారాన్ని అందించేవారు. ఏ రంగానికి చెందిన వారికైనా ప్రకటించడం 2011 డిసెంబరులో ప్రారంభమైంది. తొలి ఏడాది డాక్టర్ సి. రాజగోపాలాచారి, సర్వేపల్లి రాధాకృష్ణన్, సివి రామన్ అందుకున్నారు. 1955లో ఎమ్. విశ్వేశ్వరయ్య, జవహర్‌లాల్ నెహ్రూ వీటిని అందుకున్నారు.

ఇక్కడో అంశాన్ని ప్రస్తావించడం అసందర్భం కాబోదు. కొందరు అర్హులకు సైతం ఇంతవరకూ పద్మశ్రీ పురస్కారాలు కూడా అందలేదు. కారణాలు బహిరంగ రహస్యం. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీ రామారావుకు భారత రత్న ఇవ్వాలని కొన్నేళ్ళుగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది. పార్టీ సమావేశాల్లో తీర్మానమూ చేసింది. అయినప్పటికీ దిక్కుదివాణం లేదు. ఇప్పుడు ప్రణబ్ ముఖర్జీకి భారత రత్న పురస్కారం ఇవ్వడం వెనుక గ్టి వ్యూహమే ఉంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధినేత, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్రంలోని బీజేపీకి కొరకరాని కొయ్యగా మారింది. ముఖర్జీ పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన వారు. ఆ మధ్య ముఖర్జీ కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనీ, రాహుల్‌కు రాజకీయ శిక్షణ గరపుతున్నారనీ వార్తలొచ్చాయి. ఆ తరవాత, ఆరెస్సెస్ సమావేశానికి హాజరై ముఖర్జీ సమ తుల్యతను సాధించారు. బెంగాలీయులను తనవైపు తిప్పుకోవడానికి ప్రణబ్‌కు అత్యున్నత పురస్కారం ఇచ్చి ఉంటారని రాజకీయులు భావించడం వెనుక కారణం ఇదే అయి ఉండవచ్చు.

ప్రణబ్‌తో విడిచిపెట్టకుండా ఆరెస్సెస్ వెన్నుదన్ను అయిన నానాజీ దేశ్‌ముఖ్‌కూ ఈ పురస్కారాన్ని ప్రకటించారు. వాగ్గేయకారుడైన మానవతావాది, అసోంకు చెందిన భూపేన్ హజారికాకు భారత రత్నను ప్రకటించడం ఈశాన్య రాష్ట్రాలపై కచ్చితంగా ప్రభావాన్ని చూపిస్తుంది. కొద్దోగొప్పో తనవైపు మొగ్గుతారని బీజేపీ భావించి ఉండడంలో తప్పులేదు. విమర్శల సంగతెలా ఉన్నా ముగ్గురూ అత్యున్నత పురస్కారానికి అర్హులే. తెలంగాణ ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే ప్రణబ్ ముఖర్జీకి భారత రత్న పురస్కారం అందుకోవడానికి సంపూర్ణమైన అర్హత ఉంది.

సూర్య లేఖ

కేసీఆర్ యాగం

కేసీఆర్ గారు ఏం మాట్లాడినా విలక్షణంగా వుంటుంది. ఏం చేసినా సలక్షణంగా వుంటుంది.

ఈరోజు జ్వాలా వునికతో మా దంపతులకు కూడా కేసీఆర్ తన ఫార్మ్ హౌస్ ఆవరణలో నిర్వహిస్తున్న గొప్ప యాగాన్ని చూసే మంచి అవకాశం లభించింది. యాగాలు, యజ్ఞాలు గురించి నాకు పరిజ్ఞానం తక్కువ. కానీ అక్కడ జరు గుతున్న విధానం చూసిన తర్వాత కేసీఆర్ క్రతువు నిర్వహణ పట్ల ఎంతటి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారో అర్ధం అయింది. యాగశాలలు చూస్తుంటే మరో లోకంలో వున్నట్టు అనిపించింది. అన్నింటికంటే ఈ యాగనిర్వహణలో ఆయన చూవుతున్న అంకిత భావం. గతంలో నేను గొప్పవాళ్ళు చాలామంది చాలా గొప్పగా నిర్వహించిన గొప్ప క్రతువులు చూసాను. అన్నిటిని ఒక గాటకట్టి అనలేను కానీ, కొన్నింటిలో యాగకర్తలు ఆధ్యాత్మిక సంబంధమైన అంశాల కంటే ప్రాపంచిక విషయాలకు ప్రాధాన్యత ఇచ్చినట్టు తోచింది.

యాగనియమాలకు తగినట్టుగా ఈరోజు కేసీఆర్ దంపతులు అరుణవర్ణ శోభితమైన వస్త్ర ధారణతో, శ్రద్ధాసక్తులతో యాగశాలలో అనేక గంటల పాటు క్రతువును నిర్వహించిన తీరు చూసి ఆశ్చర్యం వేసింది. మంచి సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన ఆసనాలలో కాసేపయినా కుదురుగా కూర్చోలేని నా బలహీనతతో పోల్చుకుని చూసుకున్నప్పుడు ఆయన నిలకడగా నిబద్ధతతో కూర్చున్న తీరు చూసి సిగ్గు వేసింది.

ముందేచెప్పినట్టు క్రతువును గురించి విశ్లేషించి రాసే స్థోమత నాకు లేదు. కానీ ఏ యాగమైనా, యజ్ఞమైనా సామాజిక ప్రయోజనాలకోసం, నలుగురి శ్రేయస్సు కోసం చేస్తారని నేను చదువుకున్న వుస్తకాలలో వుంది. కాబట్టి ఆ విషయం జోలికి పొదలచుకోలేదు.

పోతే, ఒక ముఖ్యమంత్రి, ఒక ఆరుబయలు ప్రదేశంలో అనేక గంటల పాటు గడపాల్సిన సందర్భంలో సాధారణంగా కనిపించే సెక్యూరిటీ ఏర్పాట్లు చాలా కనీస స్థాయిలో వుండడం చూసి నేను ఆశ్చర్య పోయాను. ఎటువంటి మెటల్ డిటెక్టర్లు లేకుండా రిత్విక్కులు, సంబంధిత ఆచార్యులు స్వేచ్ఛగా అక్కడ మసలుతున్నారు. అనవసరమైన ఆర్భాటాలు, గొంతెత్తి గర్జించడాలు లేకుండానే పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది హాజరయిన అతిధులతో మర్యాదగా వ్యవహరించిన తీరు అక్కడి ఆధ్యాత్మిక వాతావరణానికి మరింత శోభను సమకూర్చింది. సెక్యూరిటీ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారి కూడా యాగ నియమాలకు తగిన వస్త్రధారణతో కానవచ్చారు. నేను లేచి వస్తుంటే నా జేబులోనుంచి కళ్ళజోడు జారిపడింది. వెనక నుంచి ఎవరో తీసి ఇచ్చారు. ఎరువు రంగు ధోవతి, ఉత్తరీయంతో వున్న ఆ పెద్దమనిషికి ధన్యవాదాలు తెలిపాను. తీరా పరికించి చూస్తే ఆయన సీఎం పేషీలో చాలా ఉన్నత స్థానంలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి.

– భండారు శ్రీనివాసరావు

కాశ్మీర్‌పై కొత్త దృక్కోణం అవసరం



–అనిత సలూజ, న్యూఢిల్లీ

- యువతను ప్రధాన స్రవంతిలోకి రప్పించాలి
- లోయలో మిలిటెన్సీ వికృతరూపం
- రాజకీయ పార్టీలు ఏకం కావాలి
- తీవ్రవాదులతో చర్చలలో ప్రభుత్వ వైఫల్యం
- యువతకు ఉద్యోగాలపై భరోసా కల్పించాలి
- నిఘా విభాగం పాత్రను తగ్గించాలి



షా ఫజల్.. ఓ కాశ్మీరీ. 2010 ఐఎఎస్ బ్యాచ్ టాపర్. దేశానికి గర్వకారణమైన ఆయన ఇటీవలే ఆయన ఐఎఎస్‌కు రాజీనామా ఇచ్చారు. భూలోక స్వర్గంగా పేరొందిన జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో ఆయన రాజీనామా కలకలాన్ని సృష్టించింది. సరిహద్దు రాష్ట్రంలో కార్యకలాపాలపై ఒక్కసారిగా యావద్దేశం దృష్టి సారించేలా చేసింది. ఆయన తన రాజీనామాను సామాజిక మాధ్యమంలో ప్రకటిం చారు. కాశ్మీర్‌లో నిరాఘాటంగా సాగుతున్న హత్యలు, కేంద్ర ప్రభుత్వాన్ని నిజాయితీగా చేరుకోలేని పరిస్థితులు, ముస్లిముల అణచివేత పద్ధతుల నడుమ జమ్మూ-కాశ్మీర్‌కు ప్రత్యేక గుర్తింపుపై దాడులు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. వీటికి నిరసనగానే తాను రాజీనామా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి అంశాలే భూలోక స్వర్గాన్ని నరకప్రాయం చేశాయనేది ఆయన అభిప్రాయం.

జమ్మూ-కాశ్మీర్ ప్రస్తుతం సంక్షోభంలో ఉంది. విద్యావంతులైన యువతరం తుపాకులు చేబూనుతోంది. కాశ్మీర్ లోయలో భారత వ్యతిరేక కార్యకలాపాలు ఎక్కువవుతున్నాయి. మిలిటెన్సీ స్థాయి కూడా పెరిగింది. మిలిటెన్సీ అనే పదానికి అర్థం వికృతరూపాన్ని సంతరించుకుంటోంది. గతంలో మిలిటెంట్లు పాకిస్థాన్ నుంచి మాత్రమే తయారయ్యేవారు. ఇప్పుడు స్థానికంగానే కనిపిస్తున్నారు. విద్యావంతులు సైతం మిలిటెంట్లతో చేతులు కలుపుతున్నారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో విచిత్ర పరిస్థితి నెలకొని ఉంది. ఒక సిద్ధాంతం కోసమో, విప్లవం కోసమో ఇక్కడి ప్రజలు రాళ్ళు విసరడం లేదా తుపాకి చేతబూనడం చేయడం లేదు. ఇక్కడ వ్యాకులత అంత లోతుగా చొచ్చుకుని పోయింది. దీనిని తక్షణం పరిష్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ పరిణామం రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరిక. పార్టీలన్నీ ఒక చోట కూర్చుని, ప్రస్తుత విపత్కర పరిస్థితి నుంచి బయటపడడానికి పరిష్కారాన్ని ఆలోచించాలి. రాజకీయ పార్టీలు పరస్పరం బురదజల్లుకోవాల్సిన తరుణం మాత్రం ఇది కాదు. ఈ పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు రాజకీయ పార్టీలు కొత్త వ్యూహాలను రూపొందించాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కాశ్మీర్‌పై ఓ దృక్కోణం ఉంది. పిడిపి, బీజేపీ ఉత్తర, దక్షిణ ధ్రువాలు అయినప్పటికీ చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటుకు ముందుకొచ్చారు. జమ్మూ-కాశ్మీర్‌కు ఆర్థిక సహాయాన్ని అందించడంలో ఉదారంగానూ వ్యవహరించారు. రాష్ట్రానికి ఇది మంచిదే అయినప్పటికీ, ఇది మాత్రమే చాలదు. కాశ్మీర్‌లో సమస్య అభివృద్ధికి సంబంధించింది కాదు. నిధులు మాత్రమే అక్కడ శాంతిని నెలకొల్పలేవు. కాశ్మీరును పూర్వస్థితికి తేలేవు. ఆర్థికాభివృద్ధి అక్కడ తక్షణావసరం. స్థానిక ప్రజల హృదయాలను, మనసులను గెలవడం అత్యంత ప్రధానం. 2017స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఎర్రకోట బురుజుల నుంచి ప్రధాన మంత్రి జమ్మూ-కాశ్మీర్‌పై నూతన విధానాన్ని ప్రకటించారు. కాశ్మీర్‌పై రాజకీయాల ప్రభావం, మాటల ప్రభావం విపరీతంగా ఉన్నాయి. అక్కడి వేర్పాటువాదంపై నెగ్గడానికి నాకంటూ ఒక విశ్వాసముంది. దానిని కొంతమంది ఇప్పటికే అనుసరిస్తున్నారు. బుల్లెట్లతోనో, విమర్శలతోనో అక్కడి సమస్యను పరిష్కరించలేము. కాశ్మీరీల పట్ల ప్రేమను కనబరచడం ద్వారా మాత్రమే అది సాధ్యం కాగలదు. 125 కోట్ల మంది భారతీయులకు వారసత్వంగా వచ్చింది ఇదే. అందర్నీ ప్రేమించడం ద్వారా మాత్రమే తప్ప బుల్లెట్లు, విద్వేషాలతో పరిష్కారం సాధ్యం కాదు. అందర్నీ ప్రేమించడం ద్వారా మాత్రమే మార్పు సాధ్యం. ఇదే సూత్రంతో దేశం ప్రస్తుతం ముందడుగు వేస్తోంది.

2018 స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రధాని మోడీ అటల్ బిహారీ వాజపేయి పలుకులను గుర్తు చేశారు. ఇన్సానియత్, జమహురియత్, కశ్మీరియత్, అని వాజపేయి అంటగగూ మనకు మార్గం చూపారని పేర్కొన్నారు. అదే సరైనదని చెప్పారు. ఆ మార్గంలో మనం ముందడుగు వేయాలని మోడీ తెలియజేశారు. బుల్లెట్లు, విద్వేషాలతో కూడిన మార్గం మనకు అవసరలేదు. కాశ్మీరీలకు ప్రేమాభిమానాలు పంచే మార్గమే అనుసరణీయమన్నారు. దేశభక్తితో వారంత మన వెంట నిలిచారని మోడీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీవ్రవాదులను చర్చలకు కూర్చోబెట్టడంలో విఫలమైంది. అక్కడితో ఆగకుండా కండబలాన్ని ప్రదర్శించిన కారణంగా యువకులను రెచ్చగొట్టింది. కాశ్మీర్ అంశంలో కొన్ని తప్పుడు లెక్కలు వేశారు. మోడీ దృక్కోణాన్ని పురోభివృద్ధి చెందించడంలో అవి అడ్డంకులుగా నిలిచాయి. ఉదాహరణకు 2018 రంజాన్ మాసంలో ఏకపక్షంగా కాల్పుల విరమణ పాటించడం ఒక తప్పుడు నిర్ణయం. వాజపేయి హయాంలో రంజాన్ మాసంలో ఏకపక్ష కాల్పుల విరమణకు వెళ్ళలేదు. ఇది మిలిటెంట్లు ఏకం కావడానికి సహకరించింది. ఆ సమయంలో భారత దళాలు మిలిటెంట్లపై పైచేయి సాధిస్తున్నాయి. కండబలంతో మిలిటెన్సీని తుడిచిపెట్టేయవచ్చని భ్రమ అప్పట్లో నెలకొంది. మృదువుగా చేపట్టే చర్యలన్నింటినీ పక్కన పెట్టేశారు. కాశ్మీర్ అంశంలో భాగస్తులందరితోనూ చర్చలను కూడా నిలిపేశారు. నిఘా విభాగం మాజీ డైరెక్టర్ దినేశ్వర్ వర్మను ప్రత్యేక ప్రతినిధిగా కేంద్ర హోం శాఖ నియమించింది. ఇది కూడా తప్పుడు నిర్ణయమే. ఒక రాజకీయ నాయకుడిని ఎంపికచేసుకుని ఉంటే ప్రజలతో సత్సంబంధాలు నెలకొనడానికి అవకాశముండేది. కాశ్మీర్ ప్రత్యేక గుర్తింపును కాపాడడంతో పాటు కాశ్మీర్ అసలు సమస్య అని లోయలోని ప్రజలు భావిస్తుంటారు. రాజకీయవర్గం ప్రజల చెంతకు వెళ్ళి వాళ్ళ మనసులను గెలవాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ రాష్ట్రపతి పాలన అమలులో ఉంది. ఈ సమయంలోనే నాయకులు ప్రజల చెంతకు వెళ్ళి, వారి మనోభీష్టానికి అనుగుణంగా వ్యవహరించి, ఎన్నికల సమయానికి తగిన వేదికను సిద్ధం చేసుకోవాలి. ఆర్టికల్ 35ఎను సవాలు చేసే యత్నాలు జమ్మూ-కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని దెబ్బతీసేలా ఉందనే భావనను ప్రజలలో పాదుగొలుపుతోంది. ప్రజలు-ప్రభుత్వం నడుమ సమాచార మార్పిడి జరగడం లేదనేది ప్రాథమికంగా నిర్ధారణైంది. ఇదే వీరి నడుమ వ్యత్యాసాన్ని పెంచుతోంది. అడ్డుగోడలు బలపడేలా చేస్తోంది. ఈ కారణంగా దురభిప్రాయాలూ, దూరూహలూ లోయలో పెరుగుతున్నాయి.

అందుకే కాశ్మీర్‌కు కొత్త సూత్రం కావాలి. అక్కడి ప్రజల సమస్యలను, ఆందోళనలను తీర్చడానికీ, ప్రత్యేక గుర్తింపును కాపాడడానికీ కొత్త వివరణలు అన్వేషించాలి. తదనంతరం వారి ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగాల సృష్టి అంశాలు వస్తాయి. కాశ్మీర్‌కు ఐటీ హబ్స్, మల్టీప్లెక్సులు, మాల్స్ అవసరం. యువతరం ఇప్పుడు లోయలో కొత్త ఉద్యోగాల కోసం చూస్తోంది. తమ నిరాశానిస్పృహలను పారదోలడానికి ఇవి అత్యవసరం. ఎన్నికలు దగ్గరలోనే ఉండడంతో కాశ్మీర్‌పై కొత్త దృక్కోణాన్ని సారించాల్సిన సమయం ఆసన్నమైంది. కాశ్మీర్‌లో కోల్పోయిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి. కొన్ని నెలలు సస్పెన్షన్‌లో ఉంచిన అసెంబ్లీని కూడా రద్దు చేశారు. ఎన్నికలు ప్రకటించడమే ఇక తరువాయి. త్వరలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశిద్దాం. కొత్త ప్రభుత్వం ప్రజల మధ్య సఖ్యతను చేకూర్చి, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించే దిశగా సిద్ధమవ్వాలి. ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతోంది కాబట్టి, రాజకీయ పార్టీలు ఒకడుగు వెనకేయాలి. రాష్ట్రంలో వ్యవహారాలను సునిశితంగా పరిశీలించాలి. కొత్త పరిష్కారంతో ముందుకురావాలి. మార్పునకు అనుగుణంగా వ్యవహరించాలి. ప్రజల మన్నన చూరగొన్న ప్రభుత్వానికే ఇది సాధ్యం. వారి గాయాలను మాన్పడం దానికే వీలవుతుంది. ఇలా చేస్తే కాశ్మీరీల మనసులను, హృదయాలను గెలుచుకోవడం సుసాధ్యం కాగలదు.

అతి పెద్ద సవాలేమిటంటే ప్రజలకు ఎన్నికల పట్ల ఆసక్తి కలిగించడం. ఎన్నికల ప్రక్రియపై నెలకొన్న సందేహాల గురించి అపోహలు పెంచుకోవాల్సిన పనిలేదు. చత్తీస్‌గఢ్ వంటి నక్సల్ ప్రభావిత రాష్ట్రాలలో ఎన్నికలను బహిష్కరించాల్సింది మావోయిస్టులు పిలుపునిచ్చినప్పటికీ ఓటర్లు బారులు తీరి మరీ ఓటు వేశారు. కాశ్మీర్ లోయలో ఎన్నికలపై ఎప్పుడూ అనుమానాలు నెలకొంటూనే ఉంటాయి. సమస్యల పరిష్కారానికి ఎన్నికలు ఆయుధం కాదని అక్కడి యువత ప్రగాఢ నమ్మిక. అవి కేవలం పౌర సదుపాయాల కల్పనకే పనికొస్తాయనీ, సమస్యను ఆసాంతం పరిష్కరించడానికి కాదని వారు అంటారు. ఇలాంటి దురూహలనే రాజకీయ నేతలు పటాపంచలు చేయడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ చేతులు కలిపి, యువతను ప్రభావితం చేసి, సవ్య దిశగా నడిపించాలి. ఎన్నికల ప్రక్రియలో వారికి నమ్మకాన్ని కలిగించడం ప్రధానం. రాజకీయ సమన్యాయం కలిగించడానికీ, అసంతృప్తిని తొలగించడానికీ, అభిప్రాయభేదాలను తెగటార్చడానికీ వారు ప్రయత్నించాలి. కాశ్మీర్ ప్రస్తుతం కొత్త యుగపు అంచున ఉంది. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు ఉపయోగించుకుని, ప్రజలను చేరుకోవాలి. యువతరాన్ని ఉత్తేజపరచాలి. కొత్త కాశ్మీరం ఆవిష్కరణకు కొత్త దృక్కోణంతో పనిచేయాలి. కొత్త రాజకీయ దృక్పథం ఎందుకు అవసరమో ప్రజలకు అర్థమయ్యేలా సంకేతాలు పంపాలి. ఇది ప్రజల హృదయాలను గెలవడానికి పనికొస్తుంది. నిఘా విభాగం ప్రభుత్వ విధానాలపై అనుసరించి వైఖరిని మంచిని కాంక్షించి విడిచిపెట్టాలి. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పాదుకొల్పడానికి ఇదే సరైన మార్గం. శాంతి ప్రక్రియలో కొత్త దృక్కోణాన్నీ, అభివృద్ధి, రాజ్యాంగ పాలనలో సమయస్ఫూర్తినీ కలిగించేలా ప్రజలను చేరుకోవాలి. యువతరాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఇదే ఏకైక మార్గం.

బీసీలను పట్టించుకునే పార్టీ ఏది?



- ఆర్. కృష్ణయ్య, అధ్యక్షుడు
జాతీయ బి సి సంక్షేమ సంఘం

నిన్నాటి సించిక తరువాయి

- అన్ని రంగాల్లోనూ అగ్రకులాలకే ప్రాధాన్యం
- రాజ్యాంగ రచన సమయంలోనే అన్యాయం
- పట్టణాల్లో తగ్గినా గ్రామాల్లో కొనసాగుతున్న వివక్ష

ఇలా న్యాయవ్యవస్థలో 92 శాతం, రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల వారు. 80 శాతం పదవులు పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్రకులాల వారికే రిజర్వేషన్లు ఇవ్వడానికి పార్టీలు పోటీపడుతున్నాయి. 54 శాతం జనాభా గల బి.సిలకు అన్యాయం జరుగుతుంటే పట్టించుకునే పార్టీలు లేవు. ఇటివల ఒక సర్వేలో ప్రైవేటు రంగంలోని ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలలో 95 శాతం ఉద్యోగాలలో అగ్రకులాలు ఉన్నట్లు తెలిసింది. ఇతరులు కలిసి 5 శాతం మాత్రమే ఉన్నారు. ఇందులో బి.సిలు 3 శాతం మాత్రమే ఉన్నారు. 15 శాతం జనాభా గల అగ్రకులాల వారికి ప్రైవేటు రంగంలో 95 శాతం, ప్రభుత్వ రంగంలో 68 శాతం ఉద్యోగాలుంటే వీరికి రిజర్వేషన్లు పెట్టడంపట్ల ఉన్న ఆసక్తి ఈ ప్రైవేటు రంగంలో బీసీలకు కోటా కల్పించాలనే ఆలోచన రాకపోవడం ఈ దేశానికి పట్టిన దుర్గతి.

ఇదేనా ప్రజాస్వామ్య స్ఫూర్తి? : రాజకీయ రంగంలో బి.సిల రిజర్వేషన్లు ప్రతినిత్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీలు, కౌన్సిల్సులో 71సంవత్సరాల బి.సిల ప్రాతినిధ్య సర్వేలో 14శాతం దాటలే దంటే బి.సిలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలు స్తుంది. బి.సిలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలుపుతున్నాయి. 29రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు. 545 లోక్ సభ సభ్యులలో బి.సిలు కేవలం 96 మంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎక్కడ కనిపిస్తుంది? తెలంగాణలో 119లు ఉంటే బి.సిలు కేవలం 19మంది మాత్రమే ఉన్నారు. ఆంధ్రలో 175 మందిలో బి.సిలు 33మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలు ఉండగా 20జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. రాష్ట్రంలో 112 బి.సి కులాలు ఉండగా 104కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే ఇదెలా ప్రజస్వామ్యమవుతుంది. 52 శాతం జనాభా గల బి.సిలకు ప్రాతినిధ్యం ఏది? బి.సిలు ఓట్లు వేయడానికేనా. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా వుంది. ఇలాంటి పరిస్థితులలో డబ్బులు లేని బి.సిలు ఎన్నికలలో గెలవలేరు. ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 15శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90శాతం రిజర్వయి ఉంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం వాటా పంచితే మన దేశంలో ప్రజలందరూ ఆకలి, పేదరికం నుంచి విముక్తులవుతారు కదా. వీటిని కుడా అన్ని సామాజిక గ్రూపు లుగా ఎందుకు విభజించరాదు.? ఈ ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు రావడం లేదు. అధికారం, పదవులే కాదు, ఆస్తులు, వ్యాపారులు, పరిశ్రమలు, కాంట్రాక్టులు, ఫ్యాక్టరీలు, కంపెనీలు, సెజ్‌లు, పత్రికలు, టి.వి చానల్స్, ప్రైవేటు విద్యుత్ కంపెనీలు, సూపర్ మార్కెట్లు, మాల్స్, బిల్డర్స్, రియల్ ఎస్టేట్లు, జలయజ్ఞం కాంట్రాక్టర్లు, కార్పొరేటు కాలేజిలు, కార్పొరేటు హాస్పిటల్స్, ఐ.టి పరి శ్రమ, రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, భూములు, సినీనటులు-దర్శకులు, సినిమా టాకీసులు, బస్సులు, లారీల ట్రాన్సుపోర్టు వ్యాపారం వారిదే. గనులు, ఎక్సైజ్, మైన్ (గనులు), వైన్ (బీరు, విస్కీ), ఇసుక వ్యాపారం అగ్రకులాల వారిదే. రాజకీయ పార్టీలు వారే రాజకీయ నాయకులూ వారే డబ్బులు సంపాదించే ప్రతి వ్యాపారం, కాంట్రాక్టులు అగ్రకుల సోదరులవే.

వందల వేలకోట్ల ఆస్తుల గల సెజ్‌లను పరిశీలిస్తే 70 సెజ్‌లలో మొత్తం అగ్రకులాలవే. ఇక పరిశ్రమలను చూస్తే మొదటి ర్యాంకింగ్ 500 పరిశ్రమలలో మొత్తం 500 పరిశ్రమలు అగ్రకులాల అధీనంలో ఉన్నాయి. ఇంకో ప్రాధాన్యతరంగమైన ఇరిగేషన్ కాంట్రాక్టర్లను చూస్తే మొదటి 35 కాంట్రాక్టర్లలో మొత్తం అగ్రకులాల ఆధీనంలో ఉన్నాయి. ఇక బిల్డర్లు, రియల్ ఎస్టేట్‌ను చూస్తే టాప్ 20లో మొత్తం 20 అగ్రకులాల చేతుల్లో ఉన్నవి. సినిమారంగం మొత్తం అగ్రకుల చేతుల్లో ఉంది. కార్పొరేటు కాలేజిలు. ఇంజినీరింగ్ కాలేజిలు అగ్రకులాల చేతుల్లో ఉన్నాయి. కార్పొరేటు హాస్పిటల్స్ 99 శాతం అగ్రకుల సోదరుల చేతుల్లో ఉన్నవి. ఫిల్మ్ స్టూడియోలు 5 ఉంటే అన్ని అగ్రకులాల చేతుల్లో ఉన్నాయి. సినిమా ప్రొడ్యూసర్స్ 10 మంది ఉంటే అందరూ అగ్రకులాల వారే. ఇవి కొన్ని ఉదాహరణకు మాత్రమే ! ఇక వీరికి రిజర్వేషన్లు ఇస్తే ఎలా?

ఇక పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో చూస్తే బి.సిల ప్రాతినిధ్యం ఒక్క శాతం కూడా లేదు. సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసే ఈ రంగాలలో బి.సిలకు 71 సంవత్సరాలు దాటినా న్యాయం జరగడం లేదు. రాజ్యాంగ రచన సమయంలో బి.సిలకు అన్యాయం జరిగింది. ఇప్పటికి ఇంకా అన్యాయం జరుగుతూనే ఉంది. సామాజికంగానూ బి.సిలకు సమాజంలో గౌరవం లేదు. పట్టణ ప్రాంతంలో కులం గురించి పట్టింపు తగ్గినప్పటికీ గ్రామ స్థాయిలో అదే తీవ్రతతో ఉంది. విద్యావంతులు, అధికారుల స్థాయిలో సామాజిక వివక్షత కొనసాగుతుంది. కులం పేరుమీద చిన్నచూపు చూస్తారు. గౌరవంగా ఉండదు.

బి.సిలకు గత 71 సంవత్సరాలుగా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అన్యాయం జరుగుతుంది. విద్యారంగంలో 1972 సం.లో రిజర్వేషన్లు పెట్టేవరకు బి.సిలు చదువుకు నోచుకోలేదు. ఉద్యోగాలలో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో రిజర్వేషన్లు పెట్టె వరకు బి.సిల అడ్రస్ లేదు. బి.సిల గురించి పట్టించుకున్న నాధుడు లేదు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లు అమలు ప్రారంభించి 25 సం. గడిచినప్పటికీ జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం పెరగడం లేదు. దేశ జనాభాలో 56శాతం ఉన్న బి.సిలకు ఇంత తక్కువ ప్రాతినిధ్యం ఉండడం చూస్తుంటే ఈ వర్గాలకు ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తోంది. ఈ కులాలకు న్యాయం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో పాలకులు ఆలోచించడంలేదు. ఓట్ల మీదున్న ధ్యాస సమజాభివృద్ధిపైనా, దేశాభివృద్ధిపైనా లేకపోవడం ఈ దేశానికి పట్టిన దుర్గతి.

ప్రస్తుత సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థ బలహీన వర్గాలకు వ్యతిరేకంగా రూపొందింది. ఈ వ్యవస్థ స్వరూపాన్ని మార్చి, సామాజిక రాజకీయ న్యాయానికి తావులేని ప్రస్తుత అధికార చట్రాన్ని, వ్యవస్థను సంస్కరించాలంటే ప్రభుత్వ యంత్రాంగంలో చట్ట సభల ఎన్నికలలో బి.సిలకు రిజర్వేషన్లు పెట్టి అధికారం అట్టడుగు వర్గాలకు అధికారాన్ని పంచిన నాడే నిరంతరం ఆర్థిక బానిసత్వ బంధనాల్లో సామాజిక వివక్షతతో కొట్టు మిట్టాడుతున్న దీనులకు సామాజిక న్యాయం జరుగుతుంది. ఆర్థిక సమానత్వం సాంఘిక న్యాయం కలుగుతుంది. బి.సిలకు సమాజంలో అధికార చట్రంలోను, విధాన నిర్ణయంలోను తగినంత భాగస్వామ్యం కల్పించిననాడే నిజమైన సామాజిక, సహజ సిద్ధ న్యాయానికి అవకాశాలు పెరుగుతాయి. తాము కూడా ఇతర వర్గాలతో సమాన అధికారం పొందుతున్నామని, హక్కులు అనుభవిస్తున్నామని, బాధ్యతలు నిర్వహిస్తున్నామనే భావన బి.సిలలో కలగాలి. ఇది బి.సిలలో అసంతృప్తి పెరగకుండా నిరోధిస్తుంది. తోటి మనిషిని మానవుడిగా గుర్తించని ఈ పాలనలో భాగస్వామ్యం ఇవ్వక తప్పదు. ఇది చరిత్ర పరిణామంలో జరగవలిసిందే ! న్యాయం కోసం, సమానత్వం కోసం, మానవ వికాసం కోసం, అన్ని రంగాలలో వాటా కోసం శాంతియుత పరిణామం జరగనినాడు విప్లవం ద్వారా, రక్తపాతం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలు జరుగుతున్న ప్రపంచ చరిత్రను చూస్తున్నాం.

బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల అవశ్యకత : బి.సిలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టవలిసిన ఆవశ్యకత ఉంది. అసెంబ్లీ పార్లమెంట్‌లో ఆంగ్లో ఇండియన్లకు శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా నామినేటెడ్ పద్ధతిన ఇస్తున్నారు. దేశంలో పుట్టిన 2600 బి.సి కులాలలో 2532 బి.సి కులాల వారు పార్లమెంట్‌లో అడుగు పెట్టలేదు. చాల కులాలకు ఎన్నికలలో పోటీచేసే ఆర్థిక స్థోమత లేదు. జనాభా తక్కువగా ఉన్న కులాలను పట్టించుకోవడంలేదు. ఇలాంటి పరిస్థితులలో ఈ కులాలకు చట్ట సభలలో ప్రవేశం సాధ్యం కావడంలేదు. అత్యంత వెనుకబడిన స్థిర నివాసం లేని సంచార జాతులు ఉన్నవి. ఈ దేశంలో పుట్టి ఈ దేశ సంపద సృష్టించిన కుల వృత్తుల వారికి కూడా ఆంగ్లో ఇండియన్ లాగా నామినేటెడ్ పద్ధతిపై చట్ట సభలకు పంపవలిసిన చారిత్రక ఆవశ్యకత ఏర్పడింది.

జనాభా దామాషా వాటా దక్కితేనే న్యాయం : బి.సిలకు పాలనలో జనాభా ప్రకారం న్యాయమైన వాటా వచ్చిననాడే ఈ వర్గాలు సాంఘీక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతారు. ఆకలి, పేదరికం బాధలు తెలిసినవారు, అనుభవించినవారు అధికారంలోకి వస్తే ఈ బాధలు తీరతాయి తప్ప అంతవరకు సమాజంలో మౌలికమైన మార్పు రాదు. ఆకలి, బాధ, దరిద్రం, కష్టాలు, పేదరికం అనుభవించిన కులాలవారు అధికార చట్రంలో, చట్ట సభలలో ప్రవేశిస్తే పేదరికం, వివక్షత రూపుమాపే చట్టాలు తయారుచేస్తారు. ప్రజల సాంఘీక, ఆర్థిక మౌలిక జీవన విధానంపై సమగ్రమైన అవగాహన లేనివారు అధికారులైతే పార్లమెంట్, అసెంబ్లీ సభ్యులైతే ఈ దేశ విధానాన్ని మార్చే చట్టాలు, ఉత్తర్వులు ఎలా తయారుచేస్తారు. బియ్యం వేరు, వడ్లు వేరని భావించేవారు బియ్యానికి, వడ్లకు తేడా తెలియనివారు, శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా అవుతుంటే ఈ దేశాన్ని అభివృద్ధి పరిచే చట్టాలు ఎన్నడు తయారవుతాయి.? పైగా ఈ దేశం అభివృద్ధి చెందాలంటే- ఈ దేశం ప్రపంచ దేశాలలో ముందుగా అగ్ర దేశంగా గుర్తింపు పొందాలంటే ఈ దేశంలో ఉన్న 52శాతం బి.సి ప్రజలను సాంఘీక, ఆర్థిక, రాజకీయగా అభివృద్ధి పరచకుండా ఈ దేశం అభివృద్ధి చెందజాలదు. మెజారిటీ ప్రజలైన బి.సిలు ఆకలి, అమాయకత్వం, దరిద్రం, అజ్ఞానం, పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందుతుంది. సంపద ఉత్పత్తి కులాలైన బి.సిలకు న్యాయబద్ధమైన రాజ్యాధికారంలో వాటిని ఇచ్చినప్పుడే దేశంలో దోపిడీ, పీడన, వివక్ష, అక్రమాలకు, తావులేని సమాజ నిర్మాణం జరుగుతుంది. ఈ దేశం అభివృద్ధి చెందాలనీ, అగ్రదేశంగా చూడాలనే ప్రతి భారతీయుడు రాగద్వేషాలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధిని కోరుకోవడం అనివార్యం. దురదృష్టవశాత్తు బీద కులాల వారిని అభివృద్ధి చెందిన కులాలవారు పైకి రానీయకుండా ఈర్ష్య, అసూయా, ద్వేషంతో అనచిపెడుతున్నారు. సంకుచిత కులం కోణం నుంచి బి.సిలను చూసి అభివృద్ధిని అడ్డుకోవడం న్యాయం కాదు.



మూడో త్రైమాసికంలో చతికిలపడిన మారుతి

ముంబై : ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి క్యూ3 ఫలితాల్లో చతికిలపడింది. నికరలాభాల్లో విశ్లేషకుల అంచనాలను అందుకోలేక నిరాశాజనక ఫలితాలను వెల్లడించింది. నికర లాభాల్లో 17.2 శాతం క్షీణతను నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2018-19) మూడో త్రైమాసిక ఫలితాలను ఆటో రంగ దిగ్గజం మారుతీ సుజుకీ శుక్రవారం ప్రకటించింది. గత ఏడాది ఇదే క్వార్టర్లో ఆర్జించిన 17,99 కోట్ల రూపాయలతో పోలిస్తే ఈ క్యూ3లో రూ. 1489 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. దాదావు రూ.1799కోట్ల లాభాలను ఆర్జించనుదని విశ్లేషకులు అంచనా వేశారు. ఆదాయం మాత్రం చాలా నామామాత్రంగా 2 శాతమే పెరిగి రూ.19,668 కోట్లను నమోదు చేసింది. నిర్వహణ లాభం(ఇబిటా) 36 శాతం పడిపోయి రూ. 1930 కోట్లకు పరిమితమైంది. మార్జిన్లు 15.7 శాతం నుంచి 9.8 శాతానికి బలహీనపడ్డాయి. కమోడిటీల ధరలు పెరగడం, ఫారెక్స్ నష్టాలు, మార్కెటింగ్ వ్యయాలు వంటి అంశాలు తమ లాభాలను దెబ్బతీసినట్లు కంపెనీ మార్కెట్ సమాచారంలో వెల్లడించింది. ఈ ఫలితాల నేపథ్యంలో మారుతీ షేరు దాదావు 8 శాతం కుప్పకూలి 52 వారాల కనిష్టాన్ని నమోదు చేసింది.



25-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**36,025.54**
మార్పు (పా)	-169.56
మార్పు (శా)	-0.47

& నిఫ్టీ	
ఆరంభం	10,859.75
గరిష్ఠం	10,928.50
కనిష్ఠం	10,759.75
ముగింపు	**10,780.55**
మార్పు (పా)	-69.25
మార్పు (శా)	-0.64

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,278.82	-78.05	-0.69
S&P BSE SENSEX Next 50	31,630.08	-318.93	-1.00
S&P BSE 100	11,020.48	-81.10	-0.73
S&P BSE Bharat 22 Index	3,350.84	-14.33	-0.43

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DEEPAKFERT	113.25	+6.90	+6.49
INFRATEL	279.90	+16.50	+6.26
EDELWEISS	159.00	+7.05	+4.64
IRB	148.35	+5.15	+3.60
LALPATHLAB	1,057.25	+34.70	+3.39

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DISHTV	22.60	-11.00	-32.74
ZEEL	319.35	-114.75	-26.43
LINDEINDIA	569.60	-142.40	-20.00
KPIT	112.85	-16.00	-12.42
GRAPHITE	552.20	-72.45	-11.60

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
YESBANK	219.65	329.9	14527540
ZEEL	319.35	200.47	5721925
MARUTI	6516.35	135.54	202516
ICICIBANK	357.10	81.03	2252490
DHFL	209.20	70.75	3314376

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.1051	యూరో	80.4986
యన్	64.74	పౌండ్	93.2396

అనూహ్యంగా నష్టాల్లోకి సూచీలు

- ఆరంభంలో భారీ లాభాల దిశగా మార్కెట్
- ఆపై కొంపముంచిన అమ్మకాలు
- నష్టపోయిన ఆటో, మీడియా రంగ షేర్లు
- కొనసాగిన ఎస్ బ్యాంక్ షేరు హవా



ముంబై: దేశీ స్టాక్‌మార్కెట్లలో వరుసగా రెండోరోజు కూడా ఒడిదుడుకుల పర్వం కొనసాగుతోంది. సెన్సెక్స్ ప్రారంభంలో డబుల్ సెంచరీలాభాలతో ఉత్సాహంగా ఉన్నా అకస్మాత్తుగా నష్టాల్లోకి మళ్లింది. మిడ్ సెషన్ తరువాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో లాభాలన్నీ ఆవిరైపోయాయి దీంతో సెన్సెక్స్ 18 పాయింట్లు క్షీణించి 36,176 వద్ద, నిఫ్టీ 25 పాయింట్లు నష్టపోయి 10,824 వద్ద ట్రేడవుతోంది. ముఖ్యంగా మీడియా సెక్టార్ 13 శాతం పతనం కావడంతో మార్కెట్లుకూడా అదే బాట పట్టాయి. రియల్టీ షేర్లుకూడా నష్టాల్లో ఉన్నాయి ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాకింగ్ రంగాలు స్వల్పంగా లాభపడుతున్నాయి. మీడియా కౌంటర్లలో డిష్ టీవీ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ 5ఏళ్ల కనిష్టానికిపడిపోయింది. జాగరణ్, యుఫో, ఈరోస్, పవీఆర్, టీవీటుడే టాప్ లూజర్స్‌గా ఉన్నాయి. నిన్న సీఎండీ నియామకాన్ని ప్రకటించడంతో యస్ బ్యాంక్ 6 శాతం వుంజుకుంది. ఇంకా ఇన్‌ఫ్రాటెల్, ఎయిర్‌టెల్, యూపీఎల్, హెచ్‌సీఎల్ టెక్, టాటా మోటార్స్, బీపీసీఎల్, కొటక్ బ్యాంక్, ఐవోసీ, సన్ ఫార్మా లాభపడుతున్నాయి. అల్ట్రాటెక్, హీరో మోటో, గ్రాసిమ్, ఐసీఐసీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్ అత్యధికంగా నష్టపోతున్నాయి.

కొనసాగిన ఎస్‌బ్యాంక్ షేరు హవా: యెస్ బ్యాంక్ షేర్ శుక్రవారం నాడు కూడా ర్యాలీని కొనసాగించింది. ట్రేడింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే మరో 10శాతం పెరిగింది. అత్యధికంగా రూ.234 వద్దకు చేరింది. దీంతో మదుపరులు ఈ షేరు కౌంటర్‌లో లాభాల స్వీకరించడంతో షేరు ధర మళ్లీ నెమ్మదిగా తగ్గి మధ్యాహ్నం 2.35 సమయానికి 4.3శాతంతో రూ.224 వద్దకు చేరింది. నిన్న యెస్ బ్యాంక్ వారసుడిగా గిల్ నియామకం నేపథ్యంలో బ్యాంక్ షేరు దూసుకెళ్లింది. నిన్న ఒక్క రోజే ఇంట్రాడేలో 19 శాతం దూసుకెళ్లిన షేరు రూ.234.90 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 8.39 శాతం లాభంతో రూ.213.85 దగ్గర స్థిరపడింది. బ్యాంక్ మార్కెట్ విలువ రూ.3,839.42 కోట్లు పెరిగి రూ.49,460.42 కోట్లకు చేరింది.

అమ్మకాలు కొంపముంచాయి: మీడియా, ఆటోమొబైల్ రంగ షేర్లలో అమ్మకాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా ఆరంభంలో జోరు మీదున్న సూచీలు క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. కంపెనీల త్రైమాసిక ఫలితాలు, కొనుగోళ్ల అండతో ఈ ఉదయం మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎస్ బ్యాంక్, రిలయన్స్ లాంటి షేర్లు రాణించడంతో తొలి సెషన్‌లో సూచీలు జోరుగా సాగాయి. అయితే ఆ తర్వాత మారుతి సుజుకీ, జీ ఎంటర్‌టైన్‌మెంట్, డిష్ టీవీ వంటి భారీ షేర్ల కౌంటర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ముందు సూచీల జోరు నిలువలేదు. దీంతో ఒత్తిడికి గురైన సూచీలు మెల్లగా లాభాలను కోల్పోయి నష్టాల్లోకి జారుకున్నాయి. ఎన్ఎస్ఈలో భారతీ ఇన్‌ఫ్రాటెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యస్ బ్యాంక్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు భారీగా పతనమయ్యాయి. నేటి ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు ధర 31 శాతం నష్టపోయింది. మారుతి సుజుకీ షేర్లు కూడా 8శాతం పతనమయ్యాయి. హీరోమోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు కుదేలయ్యాయి. అల్ట్రాటెక్ షేర్లు కూడా 6శాతానికి పైగా పతనమయ్యాయి.

మద్యంపైనా సుంకాలు తగ్గించండి

- ఇటీవలే వాహనాల ఉత్పత్తులపై దిగుమతి సుంకాల తగ్గింపు
- మద్యంపై మాత్రం మారని సుంకాలు
- భారత్‌పై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి
- బైకులపై తగ్గించారు విస్కీపై అలాగే ఉంచారెందుకు?
- దిగుమతి సుంకాల విధింపుపై భారత్‌పై ట్రంప్ విమర్శలు



వాషింగ్టన్: భారత్‌తో అత్యంత సముచితమైన ఒప్పందం కుదిర్చానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. కేవలం రెండు నిమిషాలు మాట్లాడి హార్లే డేవిడ్‌సన్ మోటార్ సైకిల్‌పై సుంకాలను తగ్గించగలిగానని వెల్లడించారు. కాగా అమెరికా విస్కీపై భారత్‌లో భారీ సుంకాలు విధించడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేయడంతో అమెరికాకు చెందిన హార్లే డేవిడ్‌సన్ ద్విచక్ర వాహనాలపై ఉన్న సుంకాలను భారత్ 50 శాతం తగ్గించింది. సుంకాలు ఎక్కువగా ఉండటంతో ట్రంప్ హెచ్చరించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకొనే ద్విచక్ర వాహనాలపై పన్ను పెంచుతామని బెదిరించారు. పరస్పర వాణిజ్య చట్టంపై వైట్‌హౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడారు. ఇతర దేశాల్లో విధిస్తున్న పన్నులపై ఉదాహరణలు ఇచ్చారు.

మోటార్ సైకిళ్ల ఉదాహరణ చూడండి. భారత్‌లో వీటిపై 100 శాతం సుంకం ఉండేది. కేవలం రెండు నిమిషాలు మాట్లాడి 50 శాతానికి తగ్గించాను. అయినప్పటికీ ఇది 50 శాతం వర్సెస్ 2.4 (మోటార్ సైకిళ్లపై దిగుమతి పన్ను) శాతంగా ఉంది. మిగిలినవన్నీ పక్కన పెడితే ఇది సముచితమైన ఒప్పందమే అని ట్రంప్ అన్నారు. దిగుమతి చేసుకుంటున్న మద్యంపైనా భారత్ భారీగా సుంకాలు విధిస్తోందని ట్రంప్ విమర్శించారు. భారత్‌లో అధికంగా పన్నులు ఉన్నాయి. అక్కడ వేర్వేరు సుంకాలు విధిస్తారు. విస్కీనే చూడండి.. 150 శాతం సుంకం వేశారు. మనకేమీ రావడం లేదు అని ట్రంప్ అన్నారు.

నీరవ్ మోడీ బంగళా కూల్చివేత ప్రారంభం

- పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసిన నీరవ్ మోడీ
- వేల కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలకు
- ఆయన ఆస్తులను జప్తు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నీరవ్ మోదీకి మహారాష్ట్రలోని అలీబాగ్లో ఉన్న బంగళా కూల్చివేత పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాయ్‌గఢ్ జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు కూల్చివేత పనులను ప్రారంభించారు. ఈ బంగళాను చట్టవిరుద్ధంగా నిర్మించడంతో కూల్చివేతకు బోంబే హైకోర్టు నుంచి అనుమతి పొందారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నీరవ్ మోదీ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ జప్తు చేసిన ఆస్తుల్లో ఈ బంగళా కూడా ఉంది. ఈ బంగళా కూల్చివేతపై ఈడీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అయినప్పటికీ హైకోర్టు అంగీకరించలేదు. ఈ బంగళాను కూల్చేందుకు రాయ్‌గఢ్ జిల్లా కలెక్టర్‌కు అనుమతి ఇచ్చింది. అలీబాగ్‌లోని కిహిమ్ బీచ్‌లో ఈ బంగళా ఉంది. హైకోర్టు అనుమతి ఇవ్వడంతో పోలీసు భద్రత నడుమ జిల్లా కలెక్టర్ కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. వజ్రాల వ్యాపారులు నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ దాదావు రూ.13,700 కోట్ల మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసగించినట్లు కేసు నమోదైన సంగతి తెలిసిందే.

రైలు ప్రయాణికులకు శుభవార్త

'డైనమిక్ ఫ్రైసింగ్' తొలగింపు చర్యలు

- ప్రకటించిన కేంద్ర మంత్రి
- గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేసే 'సువిధ' ధరలు
- తొలగించేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం
- వెల్లడించిన రైల్వే మంత్రి పీయుష్ గోయల్



న్యూఢిల్లీ: సువిధ రైళ్లు, డైనమిక్ ఫ్రైసింగ్.... ఈ పేర్లు వింటేనే రైలు టికెట్ కోసం ప్రయత్నించేవారి గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. ఒక్కో టికెట్ బుక్ అవుతున్న కొద్దీ, వీటిలో ప్రయాణ చార్జీ విమానాల టికెట్ ధరలా పెరిగిపోతుంది. నిమిష నిమిషానికి ఆకాశాన్ని తాకుతుంది. ఈ తరహా ధరల విధానంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ, మరో రెండు మూడు నెలల్లో ఎన్నికలను ఎదుర్కోనున్న ఎన్డీయే సర్కారు ఓ మెట్టు దిగివచ్చింది. డైనమిక్ ఫ్రైసింగ్ విధానాన్ని తొలగించనున్నట్టు కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఈ మేరకు సూత్రప్రాయంగా కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. సువిధ రైళ్ల స్థానంలోనే సాధారణ ప్రత్యేక రైళ్లు నడిపించాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు.

కాగా, గడచిన సంక్రాంతి సీజన్ లో తెలుగు రాష్ట్రాల్లో సువిధ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ప్రకటించగా, సాధారణ టికెట్ తో పోలిస్తే నాలుగు రెట్ల వరకూ అదనపు చార్జీలను ప్రయాణికులు చెల్లించాల్సి వచ్చింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు స్పందించి, పీయూష్ గోయల్ తో చర్చించిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటికే ప్రకటించి, రిజర్వేషన్ జరుగుతున్న సువిధ రైళ్లు మినహా కొత్త రైళ్లను ప్రకటించరాదని కేంద్రం నిర్ణయించింది.

ఫలించిన వృద్ధురాలి ప్రయత్నం

ప్రధాని జోక్యంతో 30 ఏళ్ల పింఛన్ మొత్తం రూ.కోటి మంజూరు

- ప్రధాని మోడీ చొరవతో చర్యలు చేపట్టిన సైనిక విభాగం
- ఇజ్రాయిల్ వాసి కల్నల్ జార్జి బెంజమిన్ భారత సైనిక దళంలో సేవలు
- రిటైరయ్యాక సొంత దేశం వెళ్లడంతో నిలిచిపోయిన పెన్షన్

న్యూఢిల్లీ: భారత సైనిక దళంలో తన భర్త అందించిన సేవలను గుర్తుచేస్తూ తనకు న్యాయబద్ధంగా రావాల్సిన పింఛన్ మొత్తాన్ని ఇప్పించాలని దివంగత మాజీ సైనికుడి భార్య ఒకరు 30 ఏళ్లుగా చేస్తున్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. సమస్య నేరుగా ప్రధాని మోదీ దృష్టికి వెళ్లడంతో, ఆయన చొరవతో ఇన్నేళ్ల పింఛన్ మొత్తం దాదావు రూ.కోటి మంజూరుకు అవసరమైన చర్యలను సైనిక అధికారులు చేపట్టారు. వివరాల్లోకి వెళితే...ఇజ్రాయిల్ దేశానికి చెందిన కల్నల్ జార్జ్ బెంజమిన్ భారత్ ఆర్మీ ఇంజనీరింగ్ దళంలో సేవలందించారు. 1966లో పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన తన సొంత దేశం ఇజ్రాయిల్ వెళ్లిపోయి అక్కడే స్థిరపడిపోయారు. జార్జి 1990లో మృావితి చెందడంతో ఆయనకు ఇస్తున్న పెన్షన్‌ను భారత్ ప్రభుత్వం నిలిపివేసింది. పెన్షనర్ కుటుంబం విదేశాల్లో ఉంటోందన్న సాకుతో ఆపేశారు. దీనిపై జార్జ్ భార్య హెబే సంబంధిత అధికారులకు ఎన్ని ఉత్తరాలు రాసినా ప్రయోజనం లేకపోయింది. ఇజ్రాయిల్‌లోని భారత దౌత్యకార్యాలయాన్ని సంప్రదించినా ఫలితం లేకపోయింది. చివరి ప్రయత్నంగా హెబే భారత్ ప్రధాని మోదీ, రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్‌రావత్‌లకు లేఖలు రాశారు. ఈ విషయం ప్రధాని దృష్టికి వెళ్లడంతో ప్రధాని కార్యాయం చొరవ తీసుకుంది. తక్షణం పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని రక్షణ శాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది.


ఇంటలిజెన్స్ ఇండియా భాగస్వామిగా ఏక్వస్

హైదరాబాద్: కర్ణాటకలోని బెల్గాం కేంద్రంగా పనిచేస్తున్న ఏరోస్పేస్ పరికరాల ఉత్పత్తడి సంస్థ ఏక్వస్, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటెలిజెన్స్ ఇండియా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తాము ఏక్వస్‌కు టెక్నాలజీ భాగస్వామిగా వ్యవహరించనున్నామని, ఏరోస్పేస్, కన్స్యూమర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగాల్లో సంస్థ వృద్ధికి తోడ్పాటునందిస్తామని ఇంటెలిజెన్స్ ఇండియా ఎండీ సంజీవ్ దేశ్‌పాండే వెల్లడించారు. ఇంటెలిజెన్స్‌తో స్నేహబంధాన్ని కలుపుకోవడం తమ వ్యాపార వృద్ధికి ఎంతో సహకరిస్తుందని భావిస్తున్నట్టు తెలిపారు.

పేనియర్‌బై భారత్ క్యుఆర్

హైదరాబాద్ : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) తాజాగా టోకెనైజేషన్‌ను ఆమోదించిన నేపథ్యంలో స్థానికులకు డిజిటల్ ఆర్థిక/ఆర్థికేతర సేవలను అందించే మొదటి మైలులో రీటైలర్‌లు, పౌరులను ప్రోత్సహించే భారత ప్రముఖ డిజిటల్ ఫిన్‌టెక్ సంస్థ పేనియర్‌బై భారత్ క్యుర్‌ను తమ విస్తృత చెల్లింపు పరిష్కారాల జాబితాలో తీసుకువచ్చింది. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద పౌరులకు సేవలను ముందుకు తెచ్చేందుకు జెఎఎమ్ త్రైమాసికంలో ప్రయాణించే ఎన్‌పిసిఐ, ఎస్ బ్యాంక్ భాగస్వామ్యంతో ఎఇపిఎస్ సామర్థ్యాన్ని కంపెనీ విజయవంతంగా విడుదల చేసిన తరువాత పేనియర్‌బై రెండవ అతిపెద్ద ప్రయోగం ఇది. దీని ద్వారా పేనియర్‌బై కార్డురహిత లావాదేవీలను పెంపొందించేందుకు, వ్యాపారులు సాంకేతిక పద్ధతుల ద్వారా చెల్లింపులు స్వీకరించేందుకు వీలు కల్పిస్తుంది. వినియోగదారులు కేవలం తమ స్మార్ట్ ఫోన్ ద్వారా తమ బ్యాంకింగ్ యాప్‌లు లేదా భీమ్ యుపిఐ ద్వారా సెకన్ల వ్యవధిలో చెల్లింపులు జరుపుకోవచ్చు.

ఆమ్రపాలి నుంచి 'మణికర్ణిక' ఆభరణాలు



ముంబయి : 'ట్రాయ్', 'ది బెస్ట్ ఎక్సోటిక్ మారిగోల్డ్', 'రామ్ లీల', 'సావరియా', 'బాహుబలి 1,2' వంటి సూపర్ హిట్ చిత్రాల ద్వారా అద్భుతమైన జ్యుయెలరీ కలెక్షన్స్‌ను అందించి ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గడించిందిన జైపూర్ ఆమ్రపాలి సంస్థ ఇప్పుడు మరొక ప్రతిష్ఠాత్మక చిత్రం 'మణికర్ణిక'కు కూడా అంతే అద్భుతమైన వంశపారంపర్య ఆభరణాల కలెక్షన్స్‌ను సమకూర్చింది. ఈ కలెక్షన్స్ దేశంలోని అన్ని ఆమ్రపాలి స్టోర్స్‌లోను, సంస్థ వెబ్‌సైట్ 'ట్రైబ్ ఆమ్రపాలి డాట్‌కామ్' ద్వారాను అందుబాటులో ఉన్నాయి. ఈ చిత్రం కోసం ఉపయోగించిన ఆభరణాలు అన్నింటిని 'మణికర్ణిక కలెక్షన్' పేరుతో సంస్థ మార్కెట్‌లో ప్రవేశపెడుతోంది.

ప్లేగేమ్స్24/7 నుంచి 'మై11సర్కిల్'

MY11CIRCLE

ముంబయి : ప్లేగేమ్స్24/7 తన కొత్త ఫ్యాంటసీ క్రీడల వేదిక 'మై11సర్కిల్'ను ఆవిష్కరించింది. పూర్తిగా కొత్త తరహాలో ఫ్యాంటసీ క్రికెట్ ఆడేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ సరికొత్త ఫ్యాంటసీ క్రీడల యాప్ ఫిబ్రవరి 1 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభిమానులు ఒక మ్యాచ్‌లో రెండు జట్ల క్రీడాకారులను ఎంపిక చేసి, సొంతంగా ఒక ఫ్యాంటసీ జట్టును సృష్టించుకోవచ్చు. వారు ఎంపిక చేసిన 11 మంది క్రికెటర్ల ప్రదర్శన ఆధారంగా జట్టు యజమాని అద్భుతమైన నగదు బహుమతులు గెలుచుకోవచ్చు.

సోలార్ పివి సిస్టమ్: సత్యసాయి మిత్రా



బెంగళూరు : శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కోసం శ్రీసత్యసాయి మిత్రా ఫేజ్ 2 కింత 2.27 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ పివి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఓర్బ్ ఎనర్జీని ఎంపిక చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియవచ్చింది. శ్రీసత్య సాయిబాబా ధ్యేయానికి అనుగుణంగా ట్రస్ట్ ఇప్పటికే సొంతంగా తమ ఆసుపత్రులు, పరిశోధన కేంద్రం, ఆర్చీవ్‌లలో 2.2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటుచేసిన పర్యావరణ హిత శక్తి ప్రయోజనాలు పొందుతోంది. ఇప్పుడు శ్రీసత్యసాయి మిత్రా ఫేజ్ 2ను ఆరంభించడంతో కార్బన్ తాకిడిలో సంచిత తగ్గింపు ఏడాదికి సుమారు 7000 టన్నులు ఉంటుందని ట్రస్ట్ సిపిఆర్ఒ తెలియజేశారు. ట్రస్ట్ కోసం ఓర్బ్ సంస్థ ఈ కొత్త వ్యవస్థ ద్వారా ఏడాదికి 33 లక్షల యూనిట్ల శుద్ధ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది.

అర్జెంట్‌లీలో ఇన్‌మోషన్ వెంచర్స్ పెట్టుబడి

లండన్ : జాగ్వారా ల్యాండ్ రోవర్‌కు చెందిన వెంచర్ క్యాపిటల్ ఫండ్ 'ఇన్‌మోషన్ వెంచర్స్' 21 మిలియన్ డాలర్ల పెట్టుబడిలో భాగంగా అత్యాధునిక సాంకేతిక వేదిక దన్నుగా అనుసంధాన రోడ్‌సైడ్ సహాయ సేవ సంస్థ 'అర్జెంట్‌లీ'లో మదుపు చేయనున్నట్లు ప్రకటించింది. అర్జెంట్‌లీ సంస్థ 2013లో ఏర్పాటైంది. అమెరికా, యూరప్, ఆసియాలలో కేవలం రెండు సంవత్సరాల కార్యక్రమాలలో అర్జెంట్‌లీ సంస్థ తన వేదికపై 45 వేల అనుసంధాన రికవరీ వాహనాలను కలిగివుంది. పలు భారీ ఆటో ఉత్పత్తి సంస్థలు, బీమా సంస్థలతో ఆ సంస్థ ఒప్పందాలు కుదుర్చుకున్నది. రోడ్‌సైడ్ సహాయం అందించడంలో అగ్ర స్థానం వహించాలన్న ఆకాంక్షతో ఉన్న అర్జెంట్‌లీ సంస్థలో ఇన్‌మోషన్ వెంచర్స్ సంస్థ బిఎండబ్ల్యు ఐ వెంచర్స్, పోర్ష్ వెంచర్స్‌తో పాటు పెట్టుబడి పెడుతుంది.


ఎస్ బ్యాంక్‌కు ఇద్దరు అదనపు డైరెక్టర్లుగా మహేశ్వర్ సాహు, అనిల్ జగ్గియా

ముంబయి : దేశంలో నాలుగవ పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ ఎస్ బ్యాంక్ తమ అదనపు డైరెక్టర్లుగా మహేశ్వర్ సాహు, అనిల్ జగ్గియాలను నియమించింది. బోర్డ్ నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ సిఫార్సు ఆధారంగా డైరెక్టర్ల బోర్డ్ ఆమోద ముద్ర పడిన తరువాత జరిగిన ఆ నియామకాలు వెంటనే అమలులోకి వచ్చాయి. సాహు, జగ్గియా ఐదు సంవత్సరాల పాటు ఆ పదవులలో ఉంటారు. బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆశిష్ అగర్వాల్ నియామకం కోసం ఎస్ బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్‌కు సిఫార్సు చేసింది.

రాయల్ స్టేజ్ బార్రెల్ ఎంపికలో 'షేమ్'

న్యూఢిల్లీ: ప్రముఖ రాయల్ స్టేజ్ బార్రెల్ అనుషా బోస్ రూపొందించిన షార్ట్ ఫిలిం షేమ్‌ను ఎంపికచేసింది. ఈ చిత్రం ఒక హోటల్‌లో పనిచేసే యువతి జీవితగాధ ఆధారంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ప్రమోద్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మహీంద్రా మాట్లాడుతూ ప్రస్తుతం షార్ట్ ఫిలిమ్స్ అత్యంత ఆదరణ పొందుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాయల్ స్టాగ్ బార్రెల్ షార్ట్ ఫిలిమ్స్‌ను ఎంపికచేస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తోంది. దీనివలన షార్ట్‌ఫిలిం రూపకర్తలకు ఉత్సాహం కలుగుతుందని అన్నారు. తఈ చిత్రంలో అనూబోస్, స్వరా భాస్కర్ తమ ప్రతిభను చాటారని అన్నారు.

సీబీఐ పాపం ప్రభుత్వానిదే : ఖర్గే



న్యూఢిల్లీ: సీబీఐ కొత్త డైరెక్టర్ ఎంపిక విషయంలో సెలక్షన్ కమిటీ ఏకాభిప్రాయ సాధనలో విఫలం కావడంపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, లోక్‌సభలో పార్టీ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడిక్కడ మిడియాతో ఆయన మాట్లాడుతూ, సాధ్యమైనంత తర్వగా సెలక్షన్ కమిటీ సమావేశం జరపాలని ప్రధానికి తాము చెప్పామని అన్నారు. సమావేశం వాయిదా పడితే సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా నియమితుడైన అర్హత లేని (పదవికి) వ్యక్తి ఆ పదవిలోనే కొనసాగే వీలుంటుందన్నారు. గురవారంనాటి సమావేశం అసంపూర్తిగా ముగిసిందని, సరైన కసరత్తు చేయకపోవడమే దీనికి కారణమని ఆయన ఆరోపించారు. 'అర్హత లేని వ్యక్తిని నియమించడం మొదటి తప్పు. ఎలాంటి వివరాలు ఇవ్వకుండానే సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం జాప్యానికి ప్రభుత్వ తప్పిదమే కారణం. ఫిబ్రవరి 11న ఆయన పదవీ కాలం ముగియడానికి ముందే సమావేశం జరపాలి' అని ఖర్గే అన్నారు. ప్రధాని అధికార నివాసంలో గురువారం సాయంత్రం ఖర్గే, సీజేఐ రంజన్ గొగోయ్ హాజరయ్యారు. పదవికి పోటీపడుతున్న వారికి సంబంధించి మరిన్ని వివరాలను కమిటీ ఈ సందర్భంగా కోరినట్టు తెలుస్తోంది.

సూర్య
విజయవాడ
శనివారం
26 జనవరి 2019

అగ్ర వర్ణ పేదలకు రిజర్వేషన్ : కేంద్రానికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : అగ్ర వర్ణాల్లో పేదలకు పదిశాతం రిజర్వేషన్ కల్పించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. ఈబీసీ రిజర్వేషన్ల చట్టంపై స్టేకు నిరాకరించిన సుప్రీం కోర్టు మూడు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈబీసీ రిజర్వేషన్లను సవాల్ చేస్తూ వ్యాపారవేత్త తెహసిన్ పూనావాలా ఈ పిటిషన్ దాఖలు చేశారు. రిజర్వేషన్‌ల కోసం వెనుకబాటుతనాన్ని కేవలం ఆర్థిక ప్రాతిపదికనే పరిగణనలోకి తీసుకోలేమని చెబుతూ ఈ బిల్లును కొట్టివేయాల్సిందిగా పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. జనరల్ కేటగరీలో అగ్ర వర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించడం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించిన 50 శాతం రిజర్వేషన్‌లను మించిపోయిందని పిటిషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అగ్ర వర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో పార్లమెంట్ ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంతకం చేయడంతో ఇది చట్ట రూపం దాల్చిన సంగతి తెలిసిందే.




మరోసారి పీఎంకి సీఎం లేఖ



అమరావతి, సూర్య బ్యూరో : ప్రధాన మంత్రి మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి లేఖ రాశారు. విభజన చట్టం లోని హామీ లు అమలు చేయాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా, రావాల్సిన నిధులు, రెవెన్యూ లోటు వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధులు విడుదల చేయాలని లేఖలో కోరారు. రైల్వేజోన్, దుగరాజుపట్నం పోర్టు, కడప ఉక్కు అంశాలను లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

వైసీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించే కుట్ర
వైసీపీ నేత బొత్స సత్యనారాయణ



అమరావతి,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఇందులో భాగంగా బెంగళూరుకు చెందిన సెంటర్ ఫర్ సోషియో పొలిటికల్ అనాలసిస్ అనే సంస్థతో సర్వే చేయిస్తున్నారని విమర్శించారు. ఈ మొత్తం తతంగాన్ని ఓ టీడీపీ నేత నడిపిస్తున్నారని ఆరోపించారు. దీన్ని అడ్డుకున్నందుకే తమ పార్టీ నేత మజ్జి శ్రీనివాస్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి పనులు చేస్తున్నారు కాబట్టే ఏపీ పోలీసులపై నమ్మకం లేదని జగన్ చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులు భక్షకులుగా తయారయ్యారని విమర్శించారు. ఇది కేవలం విజయనగరం జిల్లాలోనే కాకుండా ఏపీ అంతటా జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై ఏపీ ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ గోపాలకృష్ణ ద్వివేదిని కలుసుకోవడానికి వెళుతున్నట్లు ప్రకటించారు. ఈ ఓట్ల తొలగింపు విషయమై ఈసీకి ఫిర్యాదు చేస్తామనీ, చర్యలు తీసుకోవాల్సిందిగా కోరతామని తెలిపారు.

బీసీలకు చంద్రబాబు చేసిందేమీ లేదు

వచ్చేనెలలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించబోతున్నాం వైసీపీ విజయవాడ పార్లమెంటు అధ్యక్షుడు దుర్గారావు



విజయవాడ,సూర్యబ్యూరో: ఎన్నికలు సమీపించడంతోనే చంద్రబాబు జయహో బీసీ సభ అంటున్నారని, కానీ ఆయన బీసీలకు చేసిందేమీ లేదని వైసీపీ విజయవాడ పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు కసగోని దుర్గారావు విమర్శించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీసీల విషయంలో చంద్రబాబు మరో కపట నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ వచ్చే నెలలో బీసీ గర్జన సభ నిర్వహించి బీసీ డెక్లరేషన్‌ను ప్రకటించబోతోందని వెల్లడించారు. బీసీ కులాలను చట్టసభల్లో కూర్చోపెట్టేది వైఎస్ జగన్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తమ పార్టీ బీసీ అధ్యయన కమిటీ తుది ముసాయిదా నివేదికను ఈ నెల 28న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు అందజేస్తుందని తెలిపారు.

విజయవంతంగా ముగిసిన మంత్రి లోకేష్ దావోస్ పర్యటన

- ఆంధ్రప్రదేశ్ బృందానికి మంత్రి లోకేష్ సమర్థ నాయకత్వం
- ప్రపంచ ఆర్థిక వేదికపై ఎపి అభివృద్ధిని వివరించిన మంత్రి
- ప్రముఖ కంపెనీల సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు
- బిల్‌గేట్స్‌తో కలిసి సమావేశంలో పాల్గొన్న లోకేష్



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశాలను దిగ్విజయంగా ముగించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి బందం తిరుగు పయనమైంది. దావోస్‌లో మూడు రోజులపాటు బందానికి నాయకత్వం వహించిన ఐటీ, కమ్యూనికేషన్లు, పంచాయతీరాజ్‌శాఖా మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేయడంలో కీలక ప్రా పోషించారు. ప్రఖ్యాత కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో జరిపిన చర్చలు సంతప్తిగా సాగాయి. గురువారం కాంగ్రెస్ సెంటర్‌లో యునైటెడ్గ నేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన 'స్థిరమైన అభివద్ధి లక్ష్యాలు' అనే అంశంపై జరిగిన సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తోపాటు మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన అభివద్ధి లక్ష్యాలు సాధనకోసం తీసుకుంటున్న చర్యలను లోకేష్ వివరించారు. వివిధ శాఖల అనుసంధానంతో అనూహ్యమైన అభివద్ధి సాధించామని తెలిపారు. తదనంతరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై జరిగిన చర్చా గోష్టిలో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఈ సమావేశాలు ముగిసిన వెంటనే హెచ్‌పీఈ కంపెనీ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ విశాల్‌లాల్‌తో మంత్రి నారా లోకేష్ భేటీఅయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో మానవవనరులు పుష్కలంగా ఉన్నాయని, నైపుణ్యంగల యువత తమకు అదనపు బలమని వివరించారు. ఐటీరంగ అభివద్ధి ఉద్దేశించిన పాలసీలు, ఇస్తున్న రాయితీలు నచ్చి అనేక కంపెనీలు ఏపీలో అడుగుపెట్టాయని, అదాని రాకతో ఆంధ్రప్రదేశ్ డేటా సెంటర్ హబ్‌గా మారబోతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని విశాల్‌లాల్‌ని మంత్రి కోరారు. పెట్టుబడులు పెట్టే అంశం పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి బందం స్వదేశానికి పయనమైంది.

మోడీని మంత్రివర్గమంతా వ్యతిరేకిస్తోంది, కానీ నోరెత్తే దమ్ము లేదు : రాహుల్ గాంధీ




భువనేశ్వర్ : ప్రధాని నరేంద్ర మోడీ తన చేతిలోనే సర్వాధికారాలను పెట్టుకున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. శుక్రవారం జరిగిన ఒడిశా చర్చా కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ, మోడీని ఆయన మంత్రివర్గమంతా వ్యతిరేకిస్తోందని, కాని వారిలో ఒక్కరికి కూడా ఆయనకు వ్యతిరేకంగా గళమెత్తే దమ్ము లేదని అన్నారు. ప్రజల గళాన్ని కాంగ్రెస్ ఎల్లప్పుడూ వింటుందని, కాని మోడీ మాత్రం తనకే సర్వస్వం తెలుసునని అనుకుంటారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వంలో సమాచారం ఇతరులకు అందే అవకాశం లేదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు, బీజేపీకి అదే తేడా అని చెప్పారు. బీజేపీతో పాటు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ ప్రభుత్వంపై కూడా రాహుల్ విరుచుకుపడ్డారు. బీజేపీ, బీజేడీ ప్రభుత్వాలు ఒకే విధానాన్ని అమలు చేస్తున్నాయని, అదే గుజరాత్ మోడల్ అని చెప్పారు. ఈ విధానంలో పారిశ్రామికవేత్తలు ముఖ్యమంత్రిని మార్కెటింగ్ చేస్తారని చెప్పారు.

ఢిల్లీలో భారీ ఉగ్ర దాడికి కుట్ర



న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేశారు. పేలుడు పదార్థాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం కలిగించేందుకు జైషే మహమ్మద్ ఉగ్రవాదులు ప్రణాళిక రచించారు. ఈ విషయాన్ని గుర్తించిన మిలిటరీ ఇంటలిజెన్స్ వర్గాలు పోలీసులకు సమాచారం అందించాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శుక్రవారం ఉదయాన్నే అబ్దుల్ లతీఫ్ ఘనీ, హిలాల్ అహ్మద్ భట్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని వీరి ఇంటి నుంచి పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. లతీఫ్, భట్‌ల స్వస్థలం జమ్మూ కాశ్మీర్‌లోని బందిపోరా అని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం వేళ ఢిల్లీలో బీభత్సం సృష్టించేందుకు కుట్ర పన్నారని పేర్కొన్నారు. వీరిద్దరూ ఢిల్లీలోని లక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్నారని అన్నారు. వీరి సహచరులను పట్టుకోవడానికి అధికారులు రంగంలోకి దిగారన్నారు. ఢిల్లీలో దాడి కుట్రలో వీరిద్దరే ఉన్నారా? మిగతా నగరాల్లోనూ ఈ ఉగ్రసంస్థ దాడులకు కుట్ర పన్నిందా? అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. త్వరలోనే మరిన్ని విషయాలు చెబుతామన్నారు.


'ఏపీ హక్కుల కోసం భేటీకి 7 పార్టీలను ఆహ్వానించాం'



రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయంపై చర్చించి పోరాడేందుకు ఈ నెల 29న విజయవాడలో సమావేశం అవుతామని పార్లమెంటు మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ భేటీకి టీడీపీ, వైసీపీ, జనసేన సహ ఏడు రాజకీయ పార్టీలను ఆహ్వానించామని వెల్లడించారు. ఈ భేటీలో ఏపీకి జరిగిన అన్యాయం, తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే విజయవాడ భేటీకి హాజరయ్యేందుకు వైసీపీ అంగీకరించలేదని ఉండవల్లి తెలిపారు. ఏపీకి జరిగిన అన్యాయంపై మాట్లాడలేని దారుణమైన పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయని విమర్శించారు. ఏపీకి ప్రత్యేకహోదా, విభజన హామీల అమలు విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తామని ఉండవల్లి ప్రకటించారు.

రాబోయే ఎన్నికల్లో టిడిపి రూ.6,000 కోట్లు ఖర్చు

- జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- టీడీపీది ధనబలం అయితే జగన్‌ది జనబలం
- నంద్యాలలో రూ. 200 కోట్లు ఖర్చు పెట్టారు
- వైసీపీ నేత ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి,సూర్యబ్యూరో: వైసీపీ నేత ఆనం రామనారాయణ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాబోయే ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ రూ.6,000 కోట్లు ఖర్చు పెట్టబోతోందని ఆరోపించారు. అంటే ఒక్కో నియోజకవర్గానికి దాదాపు రూ.30-35 కోట్లను టీడీపీ నేతలు వ్యయం చేయబోతున్నారని వ్యాఖ్యానించారు. కానీ టీడీపీ అధినేత చంద్రబాబు మాత్రం జగన్ ధనబలంతో గెలిచేందుకు యత్నిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ గెలవబోయేది ధనబలంతో కాదనీ, జనబలంతో మాత్రమేనని వ్యాఖ్యానించారు. జనబలం జగన్ కు ఉంది కాబట్టే సుదీర్ఘంగా చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర విజయవంతంఅయిందని తెలిపారు. జగన్ ను ఏపీ ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ రూ.200 కోట్ల నిధులను నీటిలా పారించి గెలిచిందని విమర్శించారు. ఓట్లు ఎలా కొనుగోలు చేయాలి? ఎలా తొలగించాలి? అనే విషయంలో చంద్రబాబు, మంత్రి లోకేశ్ టీడీపీ శ్రేణులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీవాళ్లు ఓటర్ల జాబితాలోనే ఉండకూడదు అని దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయనగరంలో జరిగిన ఓటర్ల తొలగింపు కార్యక్రమం అంతకుముందు కర్నూలు, గుంటూరు, నెల్లూరు, అనంతపురంలో జరిగిందన్నారు. లోకేశ్ నేతృత్వంలోని తెలుగుయువత నేతలు దీనిని నిర్వహిస్తున్నారన్నారు. ట్యాబ్ లు తీసుకుని ప్రజల ఇళ్లకు వెళుతున్న ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు ఓటర్ జాబితాను దగ్గర పెట్టుకుని మీరు ఏ పార్టీకి చెందినవారు? మీకు ఏ పథకాలు అందాయి? ఇంకా ఏ పథకాలు అమలు చేయాలి? అంటూ అడుగుతున్నారు. చివర్లో చంద్రబాబు అందంగా ఉన్నారా? లేక జగన్ మోహన్ రెడ్డి అందంగా ఉన్నారా? అని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు జగనే అందంగా ఉన్నాడని చెబితే వారి ఓట్లను తొలగిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా శ్రీనివాసమూర్తి



గుంటూరు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మ ణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిత్తూరు జిల్లా కుప్పం పట్టణానికి చెందిన మైసూరు శ్రీనివాస మూర్తిని నియమించినట్లు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్‌శర్మ తెలిపారు. జిల్లాలోని సత్తెనపల్లి పట్టణం లో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావే శంలో రాష్ట్ర అధ్యక్షులు జ్వాలపురం శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని ధృవీకరించడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం శాసనసభ్యునిగా, మాజీ ఆటవీశాఖ మంత్రిగా వ్యవహరించి ప్రస్తుత వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలకనేతల్లో ఒకరైన ప్రధాన కార్యదర్శి పెద్ది రామచంద్రారెడ్డికి శ్రీనివాసమూర్తి అనుచరుడుగా వ్యవహరిస్తున్నారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రిటైర్డ్ ఎంపిడిఓగా వివిధ పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో బ్రాహ్మణులను చైతన్య పరచి సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను సాధించే దిశగా శ్రీనివాసమూర్తి బాధ్యతలు నిర్వహించాలని సమాఖ్య నాయకులు సూచించారు.

'ఎన్‌టీ రామారావును శాశ్వతంగా సమాధి చేశాడు'

రాజమహేంద్రవరం,సూర్యబ్యూరో: మామగారి కాళ్లమీద పడి తెలుగు దేశం పార్టీలో చేరిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్‌టీ రామారావును పార్టీలోనుంచి, జీవితంలోనుంచి శాశ్వతంగా సమాధి చేశాడని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాజకీయాల్లో ఉండడానికి అర్హత లేదన్నారు. 2019లో చంద్రబాబు రాజకీయాలనుంచి సమూలంగా బయటకు వెళ్లిపోతాడని జోష్యం చెప్పారు.

చంద్రబాబు టక్కు, టమార విద్యలు నరేంద్ర మోదీ, అమిత్‌షాల ముందు పనిచేయలేదు కాబట్టే బయటకు వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు

ఫిబ్రవరిలో సమర శంఖారావం సమావేశాలు



తిరుపతి,సూర్యబ్యూరో: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో సమరశం ఖారావం సమావేశాలుంటాయిని వైసీపీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమరశంఖారావం పేరుతో పార్టీ సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరుపతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఫిబ్రవరి 4, 5, 6 తేదీల్లో పార్టీ సమావేశాలు ఉంటాయి. 4న తిరుపతి, 5న కడప, 6న అనంతపురంలో పార్టీ సమావేశాలుంటాయి. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే వైఎస్ జగన్ లక్ష్యం. వైఎస్ జగన్ నవరత్నాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారు. ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారు? కుట్రలో తన పాత్ర బయటపడుతుందనే బాబు భయపడుతున్నారు. వంగవీటి రంగాను హత్య చేయించింది ఎవరో ప్రజలందరికి తెలుసు. టీడీపీ ఓటమి ఖాయమని అన్నీ సర్వేల్లో వెల్లడైంది. ప్రజల మనోభావాలను బట్టి కేంద్రంలో పార్టీకి మద్దతిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామన్న పార్టీకే మా మద్దతు ఉంటుంది' అని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

భారత్ మన అందరిదీ

రాణిస్తున్నారని ఆయన ప్రశంసించారు. మహిళలు, రైతులు దేశంలో సాధికారత సాధిస్తున్నారని కోవింద్ చెప్పారు. డిజిటల్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని ఆయన చెప్పారు. జాతీయ వనరులపై అందరికీ హక్కులు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. నేటి మన నిర్ణయాలే రేపటి భవిష్యత్ భారతానికి మార్గదర్శకాలని కోవింద్ పేర్కొన్నారు. ఈసారి గణతంత్ర దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని, ఈ ఏడాది అక్టోబర్ మాసంలో జాతిపిత మహాత్మా గాంధీ 150వ జయంత్యుత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల ద్వారా గాంధీజీ ఆలోచనలు, ఆయన సిద్ధాంతాలను యావత్ ప్రపంచం అర్థం చేసుకొనే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. అన్ని ఇళ్లను విద్యుదీకరించడం శుభ పరిణామమని ఆయన అన్నారు. పది శాతం రిజర్వేషన్ల ద్వారా అగ్ర వర్ణాల్లో పేదలకు లబ్ధి చేకూరుతుందని రాష్ట్రపతి తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలు : భారత్ మన అందరిదీ... అన్ని వర్గాలది, అన్ని మతాలది. ప్రతి పౌరుడిది. దేశంలోని బహుళత్వం మన బలం. వైవిధ్యం, ప్రజాస్వామ్యం, అభివృద్ధి భారత్ విధానాలు.

★ దేశంలో మహిళలు విద్య, కళలు, ఆరోగ్య, క్రీడా రంగాల్లోనే కాకుండా త్రివిధ దళాల్లోనూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. విద్యా సంస్థల్లో బాలుర కంటే బాలికలే బాగా రాణిస్తున్నారు.


★ ఈ ఏడాది దేశ పౌరులకు తమ కీలక బాధ్యతను నెరవేర్చుకోవలసిన అవకాశం వస్తున్నది. 17వ లోక్‌సభకు జరగనున్న ఎన్నికలు శతాబ్దంలో ఒకసారి వచ్చే అరుదైన ఘట్టంలా కనపడుతున్నాయి. 21వ శతాబ్దంలో జన్మించిన వారు మొదటిసారి తమ వోటు హక్కు ద్వారా కొత్త లోక్‌సభను ఎన్నుకోవడంలో ప్రధాన పాత్ర పోషించనున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన వోటు హక్కు వినియోగించుకోవాలి.

★ ప్రజాస్వామ్యంలోని మన ఆలోచనలు, ఆదర్శాలే ఎన్నికల రూపంలో ప్రతిబింబిస్తాయి. వోటర్లు తమ తీర్పుతో తమ భవిష్యత్తుకు మార్గం వేసుకుంటారు. ఎన్నికలు అంటే కేవలం రాజకీయ కసరత్తులు కాదు. ప్రజల ఎన్నో ఆశలు, లక్ష్యాలు నెరవేరడం కోసం జరిగే ప్రక్రియ.

★ భారత్ ఎన్నో రంగాల్లో గొప్ప ప్రయాణం కొనసాగించింది. మనం పూడ్చవలసిన చాలా సమస్యలు ఇంకా ఉన్నాయి. చాలా మంది కన్నీళ్లను తుడవవలసి ఉంది.

★ అత్యాధునిక సంధాయకత ఇంతకు ముందు ఎన్నడూ లేనంతగా మనలను ఏకం చేస్తోంది. భారత్ చాలా ఐక్యంగా ఉంది.

రిపబ్లిక్ పరేడ్ చీఫ్ గెస్ట్‌గా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు



న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. శనివారం ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. రమఫోసా తన సతీమణితో కలసి శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. రిపబ్లిక్ పరేడ్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రామఫోసాతో పాటు ఆ దేశానికి చెందిన 50 మంది ప్రతినిధులు భారత పర్యటనలో ఉన్నారు. 20 ఏళ్ల క్రితం రెండు దేశాల మధ్య కుదిరిన రెడ్ ఫోర్ట్ డిక్లరేషన్‌ను ఉభయ దేశాల నేతలు సమీక్షించనున్నారు. గాంధీ, మండేలా సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నట్లు రామఫోసా తెలిపారు.

డ్వాక్రా మహిళలకు మొబైల్ ఫోన్

కాలంలో ఇచ్చాన న్నారు. వెలుగు ఉద్యోగులకు అదనంగా 10 శాతం జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా 20 శాతం జీతాలను పెంచామన్నారు. వచ్చే నెల నుంచి 30 శాతం పెంపుతో జీతంను వారికి అందిస్తామన్నారు. వెలుగు ఉద్యోగులకు రూ.10 లక్షల ప్రమాద బీమా, 10 రోజుల మెడికల్ లీవ్‌ను వర్తింపజేస్తామన్నారు. వెలుగు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సుప్రీం కోర్టు తీర్పులు ఉన్నందున వారి సమస్య పరిష్కారానికి మంత్రి వర్గ ఉపసంఘానికి బాధ్యతలు అప్పగించానన్నారు. డ్వాక్రా మహిళలను చూస్తుంటే కొండంత ధైర్యం వస్తుందని, అమరావతిలో ఇంతమంది ఆడపడుచులను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, మీ అండతో కొండనైన బద్దలు గొట్టే శక్తి నాకు వస్తుందన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి ప్రపంచంలో ఒక్క డ్వాక్రా మహిళలకే ఉందన్నారు. సమాజంలో ఆడబిడ్డలకు తగిన గౌరవం రావాలని డ్వాకా సంఘాలకు అంకురార్పణ నాడు చేశామన్నారు. నా అక్కలు, చెల్లెళ్ళ సైన్యం నాకు అండగా ఉండగా నన్నెవరూ ఏమీ చేయలేరన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణాలో డ్వాక్రా మహిళలను ఆదుకోలేదన్నారు. దేశంలో పుడుతున్న వారికంటే చనిపోతున్న వారి సంఖ్య పెరుగుతోందని అందుకే ప్రతి ఒక్కరు ఒకరు లేక ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చి మన భారతీయ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. పంచాయతీ ఎన్నికలలో ఎంత మంది పిల్లలున్నా పోటే చేసే అవకాశం కల్పిస్తామన్నారు. భవిష్యత్తులో డ్వాక్రా మహిళలకు మరింత సహకారం అందిస్తామన్నారు. నేనిచ్చిన రూ.20 వేలతో ఆర్థికంగా మహిళలు వృద్ధి చెందాలన్నారు. ఆర్థిక వ్యవస్థకు మారుపేరుగా డ్వాక్రా సంఘాలలో మార్పు రావాలన్నారు. పెన్షన్లు రెట్టింపు చేసి ఆయా వర్గాలకు భరోసాను ఇచ్చామన్నారు. కళ్యాణ మిత్ర, బీమా మిత్రా, డిజిటల్ మిత్రలు, గృహ మిత్రలు, వృక్ష మిత్ర, సాధికార మిత్రలు ప్రజలకు పథకాలు చేరువ కావడంలో బాగా శ్రద్ధగా పనిచేశారన్నారు. ఇంట్లో ఉన్న ప్రతి మహిళా ఇవాళ అమరావతికి రాగలిగారంటే వారి కృషి, పట్టుదలే కాకుండా అది వారి విజయానికి సంకేతమన్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన మహిళలు ఈ సదస్సుకు రావడం మంచి పరిణామమన్నారు. త్వరలోనే మీకు స్మార్ట్ మొబైల్ ఫోన్‌లు ఇస్తానని, స్మార్ట్ మొబైల్ ఫోన్ ద్వారా ఇంటి నుంచే తగిన యాప్‌లతో సులభంగా ఎన్నో పనులు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో కోటి 40 లక్షల మందికి మొబైల్ ఫోన్లు అందించనున్నామని, ముందుగా డ్వాక్రా మహిళలకు మొబైల్ ఫోన్లు ఇచ్చిన తరువాతే మిగతా వారికి దశల వారీగా అందిస్తానన్నారు. డ్వాక్రా మహిళల భవిష్యత్తు ప్రణాళికలపై విజన్ డాక్యూమెంట్‌లు రూపొందించి అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే పదేళ్ళలో దేశంలో ఏపి నెంబర్‌వన్‌గా ఉంటుందన్నారు. మానవత్వమే కులం, మతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ పనిచేస్తున్నానన్నారు. రాబోయే 75 రోజులు డ్వాక్రా మహిళలు నా గురించి కాకుండా రాష్ట్ర భవిష్యత్, మన పిల్లల అభివృద్ధి గురించి ఆలోచించాలన్నారు. మహిళలుగా మీరు నన్ను బలోపేతం చేస్తే శక్తివంతమైన రాష్ట్రంగా మారుస్తానన్నారు. ఒకే రోజు 94 లక్షల మందిలో చైతన్యం తీసుకురావడం రాష్ట్రంలో ఒక చర్రి అని అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు అందిస్తే ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజంలో గౌరవంగా జీవించగలుగుతారన్నారు. ఇంటి పెద్ద కొడుకుగా 54 లక్షల 40 వేల మందికి 10 రెట్లు పెన్షన్లను పెంచి నెలకు రూ.2 వేలు అందిస్తూ, సంవత్సరానికి రూ.14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. సహజంగా చనిపోయిన వారికి రూ.2 లక్షలు చంద్రన్న బీమా క్రింద యాక్సిడెంట్‌లో చనిపోతే రూ.5 లక్షలు అందిస్తూ కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రపంచ వ్యాప్తంగా 0.3 శాతం చేస్తుంటే ఇండియాలో 0.6 శాతం గా ఉండగా ఏపిలో 8 శాతం అంటే 5 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలు తింటే ప్రజల ఆరోగ్యానికి మేలు జరగడమే కాకుండా వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరిగి కార్బన్ డయాక్సైడ్ శాతం తగ్గుతుందన్నారు.

మొదటి పేజీ తరువాయి

బీజేపీ గల్లంతే

పోల్' వెల్లడించింది. ఇదే సమయంలో వెల్లడైన 'రిపబ్లిక్ – సీ వోటర్ సర్వే కూడా దాదాపు ఇదే విధమైన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగి, కాంగ్రెస్‌తో ఎస్పీ, బీఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు కలిస్తే, యూపీఏకు 269 సీట్లు, ఎన్డీఏకు 219 సీట్లు వస్తాయని, ఇతరులు 55 సీట్ల వరకూ గెలుచుకుంటారని అంచనా వేసింది. యూపీఏకు 44 శాతం, ఎన్డీఏకు 35 శాతం, ఇతరులకు 21 శాతం వోట్లు వస్తాయని వెల్లడించింది. కాంగ్రెస్‌తో ముగ్గురు నేతలూ కలిస్తే, ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు అతి దగ్గరకు యూపీఏ వస్తుందని విశ్లేషించింది. ప్రధాని పదవికి నరేంద్ర మోడీ దూరం కావాల్సి రావచ్చని అంచనా వేసింది.

యూనిఫామ్డ్ ఉద్యోగాల వయోపరిమితి పెంపు

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్డ్ ఉద్యోగాల వయో పరిమితి పెంపు వరం ఇచ్చింది. యూనిఫామ్డ్ ఉద్యోగాల వయోపరిమితిని రెండేళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోగా జారీచేసే ఉద్యోగాల భర్తీ ప్రకటనలకు వయో పరిమితి పెంపు నిర్ణయం వర్తిస్తుందని సాధారణ పరిపాలన శాఖ (సర్వీసెస్) కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థలు నేరుగా చేపట్టే నియామకాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని కూడా పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రూపు-1, గ్రూపు-2 ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెంచింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీచేసింది. గ్రూపు-2 దరఖాస్తులను వచ్చేనెల 10వ తేదీ, గ్రూపు-1 ఉద్యోగాల దరఖాస్తులను వచ్చేనెల 7వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపింది. ఈ తేదీలకు ఒకరోజు ముందు రుసుము చెల్లించాలని అభ్యర్థులకు కార్యదర్శి సూచించారు. గ్రూపు-1 పోస్టు కోడ్ 3, 4 డిప్యూటీ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఉద్యోగాలకు ప్రస్తుతం గరిష్ఠ వయోపరిమితి 28 సంవత్సరాలు ఉంది. తాజా ఉత్తర్వుల ప్రకారం 30 సంవత్సరాలకు పొడిగించారు. గ్రూపు-1 పోస్టు కోడ్ 5, 6 డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి 26 సంవత్సరాలు ఉండగా దీనిని 28 సంవత్సరాలకు పొడిగించారు. గ్రూపు-2 పోస్టు కోడ్ 7 సబ్ ఇన్‌స్పెక్టర్ (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్) ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి 26 సంవత్సరాల ఉండగా మరో రెండేళ్లకు పొడిగించారు.సకాలంలో నిర్ణయాన్ని తీసుకోనందున:వయో పరిమితి పెంపు విషయంలో ప్రభుత్వం సకాలంలో నిర్ణయాలు తీసుకోనందున అభ్యర్థులు యూనిఫామ్డ్ ఉద్యోగమైన ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ ప్రకటన పరంగా ప్రయోజనం పొందలేకపోతున్నారు. ఈ ఉద్యో గాల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసిన తరువాత వయో పరిమితిని అదనంగా రెండే ళ్లకు పెంచారు. ఏపీపీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ ముగిసిన అనంతరం వయోపరిమితిని పెంచలేమని, ముగిసేలోగా ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వస్తేనే పరిగణనలోకి తీసుకుంటామని చెబుతోం ది. దీనివల్ల గరిష్ఠ వయోపరిమితి 28 సంవత్సరాలుగా ఉన్న ఫారెస్ట్ రేంజి ఆఫీసర్ల ఉద్యోగాలకు గురువారం ఇచ్చిన వెసులుబాటువల్ల వచ్చే అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు కోల్పోయారు. వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచండి:యూనిఫామ్ ఉద్యోగాలకు మాదిరిగానే గ్రూపు-1, గ్రూపు- 2, ఇతర ఉద్యోగాల వయో పరిమితిని కూడా పొడిగించాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఓటు ప్రాథమిక హక్కు

• దేశం కోసం ప్రతి ఒక్కరు తప్పరిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి • స్వేచ్ఛా, నిజాయతీతో కూడిన ఓటు హక్కు ఎంతో ముఖ్యం • విజ్ఞతతో కూడి ఓటు హక్కును వినియోగించుకోవాలి • దేశంలో ఎన్నికల సంఘం పని తీరు ప్రశంసనీయం
• గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 90 శాతం పైబడి ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలాగా సమర్ధవంతమైన చర్యలను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ మాట్లాడుతూ "యధారాజా తధాప్రజ" నానుడికి బదులు నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ "యధాప్రజ తధారాజా"ను ప్రతిబింబిస్తుందన్నారు. నానాటికి వ్యవస్థపై నమ్మకం తగ్గుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి సెలవును ప్రకటిస్తే ఆ రోజును ఆటవిడుపుగా భావించడం జరుగుతోందన్నారు. ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు అని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, దేశం కోసం ప్రతి ఒక్కరు తప్పరిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. స్వేచ్ఛా, నిజాయితీతో కూడిన ఓటు హక్కు ఎంతో ముఖ్యమన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత యువతపై ఉందన్నారు. దేశ ప్రగతి యువతపై ఉందని, భావి భారతదేశం మీ చేతుల్లో ఉందన్నారు. ఓటరు యొక్క ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఫిర్యాదుల బాక్సను అందుబాటులో ఉంచాలన్నారు. ఓటరు చిరునామా మారినపడు దానికి అనుసంధానంగానే కొత్త చిరునామాలో ఓటరు నమోదు చేయాల్సి ఉందన్నారు. అందుకోసం ఆధార్ తరహాలోనే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఎన్నికల సంఘానికి సూచించారు. దేశంలో ఎన్నికల సంఘం పనితీరు ప్రశంసనీయమన్నారు. ఎన్నికల కమీషన్ ప్రతి ఏడాది ఎన్నో వ్యయప్రయాసలకు లోబడి ఓటర్ల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన త్యాగధనుల త్యాగాలకు సాకారం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని గవర్నర్ తెలియజేశారు. కొత్తగా ఓటర్ల నమోదులో ప్రత్యేక చొరవ చూపి ముఖ్యంగా యువతను ఓటర్లుగా నమోదు చేయించడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా కృష్ణాజిల్లా కలెక్టర్ బి.లకీకాంతం, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, గుంటూరు జిల్లా కలెక్టర్ కోనశశిధర్, ఇతర అధికారులను గవర్నర్ అభినందించారు. రైట్ టూ ఓట్ ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఓటింగ్ సమయంలో ఓటర్ల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీత పేర్కొన్నారు. 1951 సమయంలో దేశంలో 45 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకునేవారన్నారు. 2014లో 66 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో





అభివృద్ధి చెందిన దేశాలైన యూకేలో 66 శాతం, యుఎస్‌లో 53 శాతం, జపాన్‌లో 52 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. స్వీడన్, బెల్జియం దేశాలలో 85 శాతం పైబడి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని, అదే స్థాయిలో మన ఓటర్లు కూడా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఆ దిశలో యువత భాగస్వామ్యం ముఖ్యమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు నాయకులను ఎన్నుకుంటారని విజ్ఞతతో కూడి ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ బూత్ వద్దకు వచ్చిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలాగా చర్యలను తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి గోపాల్‌కృష్ణ ద్వివేది పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా ఓటు హక్కు లేకుండా ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. జనవరి 11న తుది ఓటర్ల జాబితా ప్రకటించే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 కోట్ల 64 లక్షల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని వారిలో 16 లక్షల మంది తొలిసారిగా ఓటర్లుగా నమోదవ్వడం గమనార్హం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 వేల పోలింగ్ స్టేషన్‌లను, 3 లక్షల మంది సిబ్బం దిని ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉంచామని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఎన్ రమేష్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎప్పటి నుంచే ఉందన్నారు. గ్రీస్ కాలం కంటే ముందు నుంచే ఇండి యాలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బి.లకీకాంతం, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తీకేయ మిశ్రా, గుంటూరు జిల్లా కలెక్టర్ కోనశశిధర్, పలువురు ఉన్నతాధికారులు, నూతనంగా ఓటర్లుగా నమోదైన విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.వేదిక నుండి దిగివచ్చిన గవర్నర్:1952 వ సంవత్సరం నుండి నిర్వహించిన 11 ఎన్నికలలో ఓటు హక్కు వినియో గించుకున్న 80 సంవత్స రాల వయస్సు గల వెంకటనరసమ్మను గౌరవించి సన్మానించేందుకు గవర్నర్ ఈయస్ఎల్ నరసింహన్, ఇతర ఉన్నతాధికారులు వేదికపై నుండి దిగి వచ్చి సన్మానించడం జరిగింది. తద్వారా ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను తెలిపక`నే తెలియజేసినట్లు గవర్నర్ నరసింహన్ వ్యవహరించి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ నరసింహన్

విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈ.యస్.ఎల్ నరసింహన్ జనవరి 26, 2019 శనివారం ఉదయం 7.45 గంటలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జరుగు విన్యాసములలో గౌరవ వందనం స్వీకరిస్తారు. గణతంత్ర దినోత్సవంలో ప్రజలందరూ తప్పక పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ ఆహ్వానించుచున్నది. అతిథులు తమ సీట్లలో ఉదయం 7 గంటలకే ఆశీనులుకావాలన్నారు.

అగ్రిగోల్డ్ కేసులో మరికొన్ని ఆస్తుల గుర్తింపు

విజయవాడ, సూర్య బ్యూరో : అగ్రిగోల్డ్ కేసులో మరికొన్ని ఆస్తులను సీఐడీ గుర్తించింది. అగ్రిగోల్డ్ సంస్థ ప్రతినిధుల బినామీ పేర్లతో ఉన్న రూ.26.53 కోట్లు విలువచేసే ఆస్తులను గుర్తించినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. గుంటూరు, నెల్లూరు, విశాఖ, ప్రకాశం, అనంతపురంలో ఈ ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆస్తులను జప్తు చేయాలంటూ సీఐడీ అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే అగ్రిగోల్డ్‌కు సంబంధించి వేల కోట్లు ఆస్తులను సీఐడీ గుర్తించింది. ఆ సంస్థ డైరెక్టర్లందరినీ దాదాపు అరెస్ట్ చేసింది. హైకోర్టు ద్వారా బాధితులకు న్యాయం చేసేందుకు దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభుత్వంతో కలిసి చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగానే లోతుగా దర్యాప్తు చేయడంతో హాయ్‌ల్యాండ్గ అగ్రిగోల్డ్‌దేనని గుర్తించిన సీఐడీ అధికారులు.. తాజాగా మరో రూ.26.53 కోట్లు ఆస్తులను గుర్తించారు. ప్రభుత్వ అనుమతి వచ్చాక ఈ ఆస్తులపై చర్యలు చేపట్టనున్నట్లు సీఐడీ అధికారులు తెలిపారు.

హామీలు ఏవీ అమలు కాలేదు: కొణతాల



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాలేదని మాజీ మంత్రి కొణతాల రామకష్ణ విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తాను ఏ రాజకీయ పార్టీలో లేనని, చేరమని ఆఫర్లు వస్తున్నాయని కొణతాల అన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన నిధులు వెనక్కి తీసుకోవడం దారుణమని అన్నారు. ఏపీ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని ఆయన మండిపడ్డారు. ఏపీకి న్యాయం చేయాలంటూ 27న విశాఖ రైల్ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షను తెలియజేయడానికే రైల్ యాత్ర చేపట్టామన్నారు. ఢిల్లీ యాత్ర ముగిసిన తర్వాత కార్యకర్తలతో చర్చించి ఏ పార్టీలో చేరే అంశంపై నిర్ణయం తీసుకోనున్నట్లు కొణతాల రామకష్ణ తెలిపారు

పీఎస్ఎల్వీ సీ44 ప్రయోగం విజయవంతం


ఇస్రో డైరెక్టర్ శివన్



శ్రీహరికోట, సూర్య ప్రతినిధి : నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ44 ప్రయోగం విజయవంతమైంది. విద్యార్థులు రూపకల్పన చేసిన కలాం శాట్‌ను, మైక్రోశా ట్‌ను పీఎస్ఎల్వీ సీ 44 నిర్ణీత కక్ష్యలో ప్రవేశపె ట్టింది. పీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 46వ ప్రయో గం కావడం విశేషం. సాధారణంగా పీఎస్ఎల్వీ వాహక నౌకకు నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లను ఏర్పాటు చేస్తారు. కానీ దీనిలో మ్త్రాం శాస్త్రవేత్తలు రెండు స్ట్రాపాన్ బూస్టర్లను మ్త్రామే శాస్త్రవేత్తలు ఏర్పాటు చేశారు. ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో డైరెక్టర్ శివన్ ఆనందం వ్యక్తంచేశారు. శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలువుకొన్నారు. ఈ సందర్భంగా శివన్ మాట్లాడుతూ దేశంలోని విద్యార్థులందరికీ ఇస్రో తలువులు నిరంతరం తెరిచే ఉంటాయని, వారు రూపొందించే ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగిస్తుందని తెలిపారు. భారత్‌ను వైజ్ఞానిక ఆవిష్కరణల దేశంగా మార్చేందుకు కషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈవీఎంలు లోపభూయిష్టంగా ఉన్నాయి

ఎన్నికల ప్రణాళికపై ఫిబ్రవరిలో చర్చిస్తాం
• వామపక్షలనేతలతో జనసేన భేటీ
• జనసేన అధినేత పవన్ కల్యాణ్



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ఎన్నికల ప్రణాళికపై ఫిబ్రవరిలో చర్చిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నంలోని రిషికొండలో జనసేన, వామపక్ష పార్టీల నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలతో పాటు ఎన్నికల పొత్తులు, ఎన్నికల ప్రణాళిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో జనసేన అధినేత పవన్ మాట్లాడుతూ ఈవీఎంలు లోపభూయిష్ఠంగా ఉన్నాయన్నారు. ప్రజాసమస్యలపై వామపక్షాలు, జనసేన గత రెండేళ్లుగా కలిసి పనిచేస్తున్నాయని, భావజాలమే తమను కలిపిందన్నారు. ఈ రోజు వామపక్షాల నేతలతో జరిగిన సమావేశంలో ఆరేడు అంశాలపై కీలకంగా చర్చించినట్టు చెప్పారు. పర్యావరణ కాలుష్యం, భూసేకరణ విధానం, మైనింగ్ పాలసీ, గతంలో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఎఫ్‌సీ నివేదిక అంశాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించినట్టు చెప్పారు.

ఆ బాధ్యత ఈసీదే...

దేశంలో ఈవీఎంలపై వస్తోన్న ఆరోపణల్ని నివ త్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘానిదేనని సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రధాన సమస్యలపై రాబోయే కాలంలో ఎలా వెళ్లాలనే అంశంపై ఈ రోజు సమావేశంలో చర్చించినట్టు చెప్పారు. ప్రజల్ని చైతన్యమంతం చేసి నిర్వహించాల్సిన పోరాటాలపై అవగాహనకు వచ్చే ప్రయత్నం చేశామన్నారు. పర్యావరణ కాలుష్యంతో జరుగుతున్న పరిణామాలపై తమ మూడు పార్టీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. కాలుష్యం బారినపడి దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హేతుబద్ధతలేని మైనింగ్ తవ్వకాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. తాము మైనింగ్‌కు వ్యతిరేకం కాదన్నారు. అయితే, చట్టబద్ధమైన పద్ధతుల్లో మైనింగ్ జరగాల్సి ఉందన్నారు. ప్రజలకు తగిన పరిహారం ఇవ్వాలని, అక్రమ మైనింగ్ చేపట్టరాదన్నారు. 2013భూ సేకరణ చట్టాన్ని తూ.చ. తప్పకుండా అమలుచేయాలని, బలవంతపు భూసేకరణ తగదన్నారు.

జనసేన, వామపక్షాల కలయికతో రాష్ట్రానికి కొత్త డైరెక్షన్...

పవన్ కల్యాణ్ చొరవతో ఈ రోజు మూడు పార్టీలు సమావేశమయ్యాయని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజల్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలపై తాము ఏకాభిప్రాయానికి వచ్చినట్టు చెప్పారు. రాష్ట్ర రాజకీయ భవిష్యత్తులో మూడు పార్టీల ప్త్రాపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్రం పచ్చిగా మోసం చేసిందని మండిపడ్డారు. మిగతా వాగ్దానాల అమలులోనూ కేంద్రం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే తమ మూడు పార్టీలు కలిసొచ్చే శక్తులతో పోరాడుతున్నాయని చెప్పారు. దీనిపై రాబోయే కాలంలో రాజకీయ పోరాటానికి సన్నద్ధం కావాల్సి ఉందన్నారు. ఒకరు ఓడిపోతే ఇంకొకరు అని కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో నిజమైన ప్రత్యామ్నాయంగా జనసేన ముందుకొచ్చిందన్నారు. జనసేన, కమ్యూనిస్టులు కలిస్తే రాష్ట్రాన్ని ఓ కొత్త డైరక్షన్‌లో తీసుకెళ్లే అవకాశం ఉంటుందని రాఘవులు అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నేతలు పి. మధు, వై.వెంకటేశ్వరరావు, సీహెచ్. నర్సింగరావు, సీపీఐ నేతలు రామకష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జనసేననేతలు మనోహర్, బాలరాజు, మాదాసు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల ఆకాంక్ష కార్పొరేషన్ ఏర్పాటు : జెఎసి




విజయవాడ, సూర్య బ్యూరో : విశ్వబ్రాహ్మణులకు రాజకీయం గానూ అన్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు చంద్రబాబు నాయుడు స్వయంగా హామీ ఇచ్చినా ఆచరణలో మాత్రం విఫలమయ్యారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేశన శంకరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) యువజన విభాగం ఆధ్వర్యంలో హక్కుల సాధన కోసం రెండు రోజుల పాటు చేపట్టిన "విశ్వ బ్రాహ్మణ ధర్మపోరాట దీక్ష'ను శుక్రవారం కేశన శంకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణుల ఆకాంక్ష కార్పొరేషన్ ఏర్పాటని, వారి న్యాయమైన సమస్య లను డిమాండ్లను సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జెఎసి ఛైర్మన్, జాతీయ బిసి, ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యల కోసం 13 జిల్లాల నుంచి మహిళల సైతం పెద్ద సంఖ్యలో పాల్గొనడం హర్షణీయమన్నారు. ఈ దీక్షలో నాయకులు బి.లక్ష్మీకాంతాచారి, లకణవరపు ఈశ్వర్, వుండవల్లి నాగేశ్వరరావు, సిద్దు బొల్లాపల్లి, గోకవరపు శ్రీను, సుశీల, శ్రీదేవి, సుజాత, శ్రీవాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి పీఎంకి సీఎం లేఖ


అమరావతి, సూర్య బ్యూరో : ప్రధానమంత్రి మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి లేఖ రాశారు. విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా, రావాల్సిన నిధులు, రెవెన్యూ లోటు వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే నిధులు విడుదల చేయాలని లేఖలో కోరారు. రైల్వేజోన్, దుగరాజుపట్నం పోర్టు, కడప ఉక్కు అంశాలను లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు.

ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకో : జనసేన



విజయవాడ, సూర్య బ్యూరో : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఓ మిత్రమా ఓటు అనే వజ్రాయుధాన్ని ఉప యోగించుకో' అనే కార్యక్ర మాన్ని జనసేన పార్టీ జాయింట్ కో-ఆర్డినేటర్ పోతిన వెంకట మహేష్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబే ద్కర్‌కు నివాళులర్పించి మహేష్ మాట్లాడుతూ ప్రజలు రానున్న ఎన్నికలలో ఓటును వజ్రాయుధంగా ఉపయోగించుకోవాలన్నారు. మంచి నాయకత్వం లేకుండా మంచి సమాజం ఏర్పడదని, ప్రజాస్వామ్యం పదిలంగా ఉండాలన్నా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు, సరైన నేతలకు పగ్గాలు ఇవ్వాలన్నా అది ఓటు ద్వారానే సాధ్యం అన్న సత్యాన్ని ఓటర్ దినోత్సవం నాడు అందరూ మననం చేసుకోవాలన్నారు. ఓటుకు నేతల తలరాత కాదు దేశ తలరాతను మార్చే సత్తా ఉదన్నారు. ఓటంటే అమ్ముడుపోయే వస్తువు కాదని ఐదు సంవత్సరాల అభివద్ధి సంక్షేమన్నారు. యువత ఓటర్లుగా నమోదు చేయించడం, ఓట్లు సరైన దిశగా వేయించడంలో చైతన్యంతో కీలకప్త్రా పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కామరాజ్ హరీష్ కుమార్, పోట్నూరి రజనీకాంత్, పగడాల సుబ్బారావు, నాగోతి సురేష్, సోమి గోవింద్, అమీర్ భాషలు పాల్గొన్నారు.

ఓటర్ల ప్రతిజ్ఞ చేసిన సచివాలయ ఉద్యోగులు



అమరావతి, సూర్య బ్యూరో: 9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సదర్భంగా సచివాలయ ఉద్యోగులతో సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. సచివా లయం మొదటి బ్లాకులో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో న్యాయ శాఖ కార్యదర్శి వెంకటరమణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం కౌన్సిల్ సమావేశంలో వివాదం



తాడేపల్లిగూడెం, సూర్య ప్రతినిధి : మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం మున్సిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో కౌన్సిల్ సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా ఇటీవల మాణిక్యాలరావు చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడంతో బీజేపీ శ్రేణులు ఆగ్రహంగా ఉన్నాయి. ఈ క్రమంలో జరిగిన సమావేశంలో ఇరు పార్టీల మధ్య వాగ్వాదం నెలకొంది. సభలో మాణిక్యాలరావు మాట్లాడుతుండగా కౌన్సిల్ సభ్యులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ముఖ్యమంత్రిపై అసత్యాలు చెప్పడంతోపాటు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం వల్లే మాణిక్యాలరావును కౌన్సిలర్లు అడ్డుకున్నారని ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ చెప్పారు. శాసనసభ్యుడిగా మాణిక్యాలరావు చేసిన ప్రతి పనికి కౌన్సిల్ సహకరించిందని, కానీ ఆయన అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తూర్పుకాపు కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

గొర్లె శ్రీనివాస నాయుడు



శ్రీకాకుళం,సూర్య బ్యూరో : జయహో బిసి లో భాగంగా గురువారం ఉండవల్లి లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారి కార్యాలయంలో వెనుకబడిన తరగతుల నాయకులు మరియు కుల సంఘాల మీటింగ్ లో ఉత్తరాంధ్ర తూర్పుకావుల సమ స్యలు మరియు తూర్పుకావు విన్నపములు కూడిన వినతి పత్రం ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గార్కి మరియు ఉత్తరాంధ్ర తూర్పుకావు సంక్షేమ సంఘం అధ్యక్షులుగొర్లె శ్రీనివాస నాయుడు సమ్పరించారు ఈ కార్యక్రమంలో పాంద్రంకి శంకర్ మాజి కౌన్సిలర్ శ్రీకాకుళం, గళ్ళ రాజు , బివిఎస్ ప్రకాష్ రావు మొదలగు వారు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర తూర్పుకావు సంఘం ప్రతినిధుల ముఖ్యమంత్రి ఈదిగువ పేర్కోన్న తూర్పుకావుల విన్నపములు ఇచ్చినారు. ప్రస్థుతం బిసి డికేటగిరీ లో ఉన్న తూర్పు కావుకులాన్ని బిసి ఎ లోకిమార్చాలని.తూర్పుకావు కార్పోరేషను ఏర్పాటుచేయాలని. ఓ.బి.సి చేరనిజిల్లాలో తూర్పు కావులనుఓ.బి.సి జాబితా లోచేర్చి13జిల్లాల్లో ఓబీసీ కులధ్రువీకరణ పాత్రలుమంజూరు చేయాలి.13 జిల్లాల లొతూర్పుకావు సామజికభవనాలు మరియు కళ్యాణ మండపాల నిర్మాణంనకు ప్రభుత్వ స్థలం, నిధులు సమకూర్చాలని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రేజెర్వేషన్లుమరియు నియామకాలు. విశాఖపట్నం జిల్లాలో హర్హులైన తూర్పుకావు లకు బిసిడి కుల ధ్రువీకరణ పత్రాలుమంజూరు చేయాలని. ఈ హేతుబద్ధమైన పైకోర్కేలను అమలు చేసి తూర్పుకావు కుల కుటుంబాలను ఆదుకోవాల సినదిగా,ఉత్తరాంధ్ర తూర్పుకావుసంక్షేమ సంఘం వినయపూర్వకంగా తమకు వేడుకోనుచున్నాము అని గొర్లె శ్రీనివాస నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి గారు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పినారు.

నవ్యాంధ్రలో భారీ జ్యూయలరీ ఎక్స్‌పో

విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్రలో భారీ జ్యూయలరీ ఎక్స్‌పో శుక్ర వారం ప్రారంభమైంది. ఇక్కడ దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన 70 మందికి పైగా ఆభరణాల తయారీదారులు, రిటైలర్స్ ఈ ఎక్స్‌పోలో పాల్గొన్నాయన్నారు. యునైటెడ్గ ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ది యు.ఇ. జ్యూయలరీ ఎక్స్‌పో ఆభరణాల ప్రత్యేక ప్రదర్శనను నగర ప్రముఖులు లింగమనేని ప్రశాంతి, నార్ల భవానీ, గోళ్ల సంధ్య, కష్ణాజీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రదర్శన కేవలం వజ్రాభరణాలకే పరిమితం కాదని అనేక రకాల ఆభరణాలు కొలువుదీరాయన్నారు. ది యు.ఇ. జ్యూయలరీ ఎక్స్‌పో కేవలం భారతదేశం లోనే కాకుండా విదేశాల్లోనూ భారీ ఎగ్జిబిషన్‌లను నిర్వహిస్తుందని యునైటెడ్గ ఎగ్జిబిషన్ ప్రాజెక్టు డైరెక్టర్, ఈవెంట్ ఆర్గనైజర్ వి.కె.మనోజ్‌కుమార్ చెప్పారు. మహిళలు, పురుషులు, పిల్లలకు కావాల్సిన విశిష్టమైన అన్ని రకాల జ్యూయ లరీ కలెక్షన్స్ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నెల 27వ తేదీ కొనసాగే ఎక్స్‌పోను నగరవాసులు ఈ ప్రదర్శనను తిలకించి సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

గుంటూరు జిల్లాలో పవన్ పర్యటన

అమరావతి, సూర్య బ్యూరో : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 26, 27న జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా 26న మంగళగిరిలో జరుగనున్న గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొననున్నారు. అలాగే 27న రింగురోడ్డులో జిల్లా ఆఫీస్‌ను ప్రారంభించి, అనంతరం ఎల్ఈఎం గ్రౌండ్లలో బహిరంగ సభలో పవన్‌కళ్యాణ్ పాల్గొంటారు

నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషన్

ఏపీసిసి కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ డా॥ఎన్.తులసిరెడ్డి

విజయవాడ, సూర్య బ్యూరో :ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువని, అలాంటి ఎన్నికల ప్రక్రియలో అనుమానాలు, అపోహలకు తావుండకూడదని ఏపీసిసి కోఆర్డినేషన్ కమిటి మెంబర్ డా॥ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఈరోజు ఆంధ్రరత్న భవన్ నుంచి విడుదలచేసిన ప్రకటనలో ఈవీఎంల మీద 22 రాజకీయ పార్టీలకు, కొందరు సైబర్ నిపుణులకు, కొందరు ఓటర్లకు అనుమానాలు వున్నాయని, 1952 నుంచి 2004 వరకు అన్ని ఎన్నికలు బ్యాలెట్ పేపరుతోనే జరిగాయని, ప్రస్తుతం పంచాయితీ రాజ్, మునిసిపల్ ఎన్నికలు కూడా బ్యాలెట్ పేపరుతోనే జరుగుతున్నాయని తులసిరెడ్డి తెలిపారు. 120 దేశాలలో ఎన్నికలు బ్యాలెట్ ద్వారా, 20 దేశాలలో ఈవీఎంల ద్వారా జరుగుతున్నాయని చెబుతూ, సాంకేతికంగా అభివృద్ధి చెందిన అమెరికాలో కూడా ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగుతున్నాయన్నారు. కొన్ని దేశాలు కొన్నాళ్ళు ఈవీఎంలు వాడి మళ్ళీ బ్యాలెట్ విధానానికి వచ్చాయని, బిజెపి అగ్ర నాయకులు అద్వాణి గారు, సుబ్రహ్మణ్య స్వామి కూడా ఈవీఎంలమీద అనుమానం వ్యక్తం చేశారని, ఈ నేపథ్యంలో ఈవీఎంలతోనే రాబోవు సార్వత్రిక ఎన్నికలు జరుపుతామని కేంద్ర ఎన్నికల కమీషన్ చెప్పడం నియంతృత్వమే అవుతుందని తులసిరెడ్డి అన్నారు. అదేవిధంగా 1970లోనే బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విద్యా ఉద్యోగాలలో బీసీలకు 25% రిజర్వేషన్‌లు కల్పిం చిందని, అప్పటికి టిడిపి, వైకాపా పార్టీలు ఆవిర్భవించలేదు. చంద్రబాబు గారు రాజ కీయ ప్రవేశం చేయలేదు, జగన్ పుట్టలేదు. స్థానిక సంస్థల్లో బీసిలకు ఎన్టీఆర్ 20% రిజర్వేషన్లు కల్పించగా కాంగ్రెస్ పార్టీ 34% రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేస్తూ, ఈ నేపథ్యంలో బీసీలకు తామే ఛాంపియన్‌లు అయినట్లు టిడిపి, వైకాపాలు చెప్పుకోవడం హాస్యాస్పదమని తులసిరెడ్డి అన్నారు.



సానుకూల నాయకత్వానికి టీడీపీ

● దుష్ప్రచారంలో జగన్ ఘనాపాఠి ● మోడీ ఇంటికి పోయే టైమ్ వచ్చింది ● రాబోయే ఐదేళ్లలో చేసేది మరో చరిత్ర ● టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు






(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :వైసీపీ అధ్యక్షుడు జగన్ అహంభావం భరించలేకే అనేక మంది వైసీపీకు దూరమవుతున్నారని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం టీడీపీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం ఇంకా రూ.లక్షా 16వేల కోట్లు ఇవ్వాలని, ఈ మేరకు ప్రధానికి లేఖ రాసినట్లు సీఎం చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై అన్ని పార్టీలూ డిమాండ్గ చేస్తున్నా బీజేపీ, వైసీపీలకు మ్రాం బాధ్యత లేకుండాపోయిందని చంద్రబాబు దుయ్యబట్టారు. సానుకూల నాయకత్వానికి టీడీపీ అని ప్రతికూల నాయకత్వానికి జగన్మోహన్ రెడ్డి ఉదాహరణ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చెడు జరగాలి, అభివద్ది ఆగిపోవాలి అనేదే వైసీపీ పెడధోరణి అని దుష్ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి ఘనాపాఠి అన్నారు. డబ్బుతో దేనినైనా కొంటాననేది జగన్ అహంభావమని సీఎం ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు దొంగ సర్వేలు జగన్‌కు అలవాటేనని, ఆ సర్వేలతో ప్రజాదరణను తారుమారు చేయలేరన్నారు. 2014 ఎన్నికల ముందు కూడా ఇదేవిధంగా తప్పుడు సర్వేలు చేశారని, ఫలితాల్లో టీడీపీ ఘన విజయం సాధించిన విషయం గుర్తుచేశారు. ప్రజాభిమానాన్ని టీడీపీకి దూరం చేయడం అసాధ్యమన్నారు. కేంద్ర రాష్ట్రానికి రూ. 85వేల కోట్లు ఇవ్వాలని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ కమిటీ తేల్చితే, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ నేతత్వంలోని జేఎఫ్‌సీ రూ. 75 వేల కోట్లు ఇవ్వాలని పేర్కొందని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీకి న్యాయం చేయాలని దేశం మొత్తం కోరిందని, పార్లమెంటులో 15 పార్టీలు కేంద్రాన్ని నిలదీశాయన్నారు. ఈ విషయంలో వైసీపీ, బీజేపీకి మ్రాం బాధ్యత లేదని, రాబోయే ఎన్నికల్లో ఇరుపార్టీలకు గుణపాఠం తప్పదని ముఖ్యమంత్రి నేతలతో చెప్పారు.

మోదీ ఇంటికి పోయే టైమ్ వచ్చింది:ప్రధాని మోదీ ఇంటికి పోయే టైమ్ వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సేవ్ ఇండియా, సేవ్ డెమోక్రసీ నినాదం మార్మోగుతోందన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను దేశం భరించదని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత బీజేపీ, వైసీపీకి దూరంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ, దాని కీలుబొమ్మ పార్టీలకు ఓటమి తప్పదని స్పష్టం చేశారు. టీడీపీ నేతలు కలిసికట్టుగా ముందుకు పోవాలని సూచించారు. ఐదేళ్లలో చేసింది గొప్ప చరిత్రఅని రాబోయే ఐదేళ్లలో చేసేది మరో చర్త్రి అని చెప్పారు. ఇంతకు రెట్టింపు రాష్ట్రాభివద్ధి చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

హక్కుల్ని కాపాడే పార్టీ టీడీపీ : సీఎం చంద్రబాబు



కడప, సూర్య ప్రతినిధి : రాష్ట్ర హక్కుల్ని కాపాడే ఏకైక పార్టీ టీడీపేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. వైసీపీ నేతలు, జగన్ కేసుల మాఫీ కోసం లాలూచీ పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి 670 అవార్డులు వచ్చాయని, కేంద్రం సహకరించి ఉంటే ఇంకా అభివద్ధి చెందేవాళ్లమని చెప్పారు. పోలవరం పనుల్లో గిన్నిస్ రికార్డు నెలకొల్పామన్నారు. తెలంగాణ నాయకుడు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాడంట, వీళ్ల ఆటలు సాగనివ్వ కూడదని చంద్రబాబు హెచ్చరించారు. ప్రధాని మోదీ దేశాన్ని భ్రష్టూపట్టించారని, ఎప్పటికప్పుడు ప్రజల నుంచి సూచనలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కరెంట్ కొరత లేకుండా చేశామని, మరో 15 ఏళ్లు కష్టపడి పనిచేసే రాష్ట్రం నెంబర్‌వన్ అవుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

మోడీ ఓటమి తప్పదు

ఏపీసిసి ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్



విజయవాడ, సూర్య బ్యూరో :కేంద్రంలో 2019లో బిజెపి అధికారం కోల్పోనుందని జాతీయ సర్వేలు పేర్కొంటున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి జంగా గౌతమ్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రస్తుత రాజకీయ వాతావరణం యూపీఏకు అనుకూలంగా ఉన్నాయని నేషనల్ సర్వేసంస్థలయిన ఇండియా టుడే, సీ ఓటర్‌లు తేల్చి చెప్పాయని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసిసి అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆంధ్రప్రదేశ్‌లోని 75 శాతం ప్రజలు విశ్వసిస్తున్నారని సర్వేల ద్వారా తేలిందని అన్నారు. ప్రధాని మోదీకి పదవీ వియోగం తథ్యమని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం నిజమని, తద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలవడం ఖాయమన్నారు. ప్రియాంకా గాంధీ రాజకీయ ప్రవేశం ముందు నిర్వహించిన సర్వేలని, ఆమె రాకతో యూపీఏ గెలువు మరింత ఖాయమని పేర్కొన్నారు.

బ్యాంకులు అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయం

● రానున్న రోజుల్లోను ఇలాగే సహకరించాలి.అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో మెరుగైన ఫలితాలు ● జాతీయ అంతర్జాతీయ సంస్థలు గుర్తించి అనేక అవార్డులు,రివార్డులు నిదర్శనం ● రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సిఎస్ పునేఠ విజ్ఞప్తి



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి ఃరాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృాఎద్ధి సంక్షేమ పథకాలకు బ్యాంకులు అందిసున్న తోడ్పాటు ప్రసంశ నీయమైనదని భవిష్యత్తులో కూడా ఈవిధమైన సహకారాన్ని కొనసాగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో జరిగిన 205వ రాష్ట్రస్థాయి బ్యాంకరుల కమిటీ సమావేశానికి అయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో అనేక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ బ్యాంకుల సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో మెరుగైన ఫలితాలను సాధించగలిగామని ఈసందర్భంగా బ్యాంకుల తోడ్పాటును కొనియాడారు.వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో మంచి ఫలితాలు సాధించడంపట్ల కేంద్ర ప్రభుత్వంతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ సంస్థలు కూడా గుర్తించి అనేక అవార్డులు,రివార్డులు ఇచ్చికొని యాడడమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఇందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృాఎత్వంలో పలువురు ప్రజాపతి నిధు లు,అధికారులు,బ్యాంకులు సమర్ధవంతంగా పనిచేసి పేదల సంక్షేమమే



ధ్యేయంగా అందరూ పనిచేయడం పట్ల ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. అంతేగాక రాష్ట్రాభివృద్ధిలో రాష్ట్ర స్థాయి బ్యాంకరుల పాత్రను ఆయన కొనియా డారు.రాష్ట్రంలోని కౌలు రైతులకు 5వేల కోట్ల రూ.లు ఋణాలను అందించడం దేశంలోనే ఒక రికార్డని అన్నారు.పేదల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా మనం దరం పనిచేయాలని సిఎస్ సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభి వృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖలు,బ్యాంకులు వారి స్థాయిలో ఎప్ప టికప్పుడు సమీక్షించుకుని నిర్దేశిత లక్ష్యాల సాధనకు అన్ని విధాలా కృషి చేయాలని సిఎస్ పునేఠ విజ్ఞప్తి చేశారు.నూతన రాష్ట్రమైనందున ప్రజల ఆకాం క్షలు ఎక్కువగా ఉంటాయని అందుకనుగుణంగా ప్రభుత్వ శా ఖలు,బ్యాంకులు పనిచేసి రాష్ట్రాభివృద్ధికి మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించేందుకు మనందరం పాటుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ అన్నారు.బ్యాంకుల సహకారం లేందే అభివద్ధి సాధ్యం కాదని కావున రానున్న రోజుల్లో ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు మరింత సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.బ్యాంకులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు కూడా నిర్దేశించిన లక్ష్యాలను అధికమించడం పట్ల ఆయన వివిధ శాఖల అధి కారులను అభినందిచారు.బ్యాంకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సబ్ కమిటీ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికై ఎస్ఎల్బిసి సమావేశం దృష్టి కి తీసుకు రావాలని సిఎస్ పునేఠ సూచిం చారు.సమావేశంలో ఆంధ్రాబ్యాంకు ఎండి మరియు సిఇఓ అండ్ రాష్ట్ర స్థాయి బ్యాంకరుల కమిటీ అధ్యక్షులు జె.ఫకిరిసవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సానుకూల వ్యాపారం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)విధానంలో దేశం లో ముందుందని,అంతేగాక వివిధ వినూత్న విధానాలు అమలులో ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సూర్యోదయ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్య మంత్రి నేతృతంలోని యంత్రాంగమంతా పనిచేయడం అభినంద నీయమని చెప్పారు. 2018-19 వార్షిక ఋణ ప్రణాళిక అమలులో గత సెప్టెంబరు నాటికి లక్షా 47వేల 75కోట్ల రూ.ల ఋణాలందించి 75.73శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల ప్రభుత్వ శాఖలకు బ్యాంకరులకు అభినందలు తెలిపారు.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాదు రీజనల్ డైరెక్టర్ సుబ్రత దాస్ మాట్లాడుతూ ఈఏడాది11శాతం వృద్ధి రేటు సాధనకు కృషి జరుగు తోంద న్నారు.సిడి రేషియో అధికంగా ఉండడం మంచి పరిణామమని ప్రజల అవస రాలకు అనుగుణంగా సహాయం అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలని చెప్పారు. రాష్ట్రంలో అమరావతి(విజయవాడ) సహా మిగతా ప్రాంతా ల్లోని కరెన్సీ చెస్ట్ లలో సరిపడినంత నగదును అందుబాటులో ఉంచేందుకు రిజర్వు బ్యాంకు తగిన చర్యలు తీసుకుంటోందన్నారు.నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ కె.సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంకులు,ప్రభుత్వం మెరుగైన రీతిలో పనిచేస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యంగా పేదరిక నిర్మూలనకు విశేషమైన కృషి చేస్తున్నాయని చెప్పారు.కౌలు రైతులకు బ్యాంకులు అందించిన తోడ్పాటు ప్రశంస నీయమైనదని తెలిపారు.అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ఫ్రాస్టక్చర్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో గోదాములు నిర్మాణం,డైరీ డెవలవప్మెంట్ ను ప్రోత్సహించేందుకు స్వయం సహాయక సంఘాలను,రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.


రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు సి.కుటుంబరావు మాట్లాడుతూ రాష్ట్రం లో 116శాతం క్రెడిట్ డిపాజిట్ రేసియో ఉండడం ఎపిపై బ్యాంకులకు ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో ఉన్న డిపాజిట్లకు మించి బ్యాంకులు ఋణాలు అందిస్తున్నాయని అంతేగాక ఇతర రాష్ట్రాల్లో ఉన్న డిపాజిట్లపై కూడా ఋణాలు అందించడం అభినందనీయమని చెప్పారు.దీనిని బట్టి రాష్ట్రంలో అభి వృద్ధి సంక్షేమం ఏస్థాయిలో ఉందనేది తెలుస్తోందని ఇది రాష్ట్రంలో గత నాలు గున్నరేళ్ల అభివృాఎద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ముం దుచూపు,సమర్ధతపై బ్యాంకులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని కుటుంబ రావు పేర్కొన్నారు.సమావేశానికి తొలుత ఎస్ఎల్బిసి కన్వీనర్ మరియు ఆంధ్రాబ్యాంకు సర్కిల్ జనరల్ మేనేజర్ కెవిస్ది శివ వర్రపసాద్ స్వాగతం పలికారు.అనతరం అజెండా అంశాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ పైనాన్షియల్ ఇన్ క్లూజన్ కింద అవగాహన కలిగించేందుకు వివిధ బ్యాం కులచే వివిధ గ్రామీణ ప్రాంతాల్లో 2వేల 31 అవగాహనా కార్యా క్రమాలను,4వేల 905 ప్రత్యేక క్యాంవులను నిర్వహించడం జరిగిందని అన్నా రు.రాష్ట్రంలో 2018-19 వార్షిక ఋణ ప్రణాళిక కింద వివిధ బ్యాంకుల ద్వారా లక్షా 94వేల 220 కోట్ల రూ.లు ఋణాలు అందించాలని లక్ష్యం కాగా సెప్టెంబరు 30నాటికి లక్షా 47వేల 75కోట్ల రూ.లు సహాయం అందించి 75.73శాతం లక్ష్యాన్ని సాధించిన్నట్టు తెలిపారు.దానిలో వ్యవసాయ రంగంలో లక్షా 1వేయి564 కోట్లు అందించాల్సి ఉండగా 63వేల314కోట్ల రూ.లు అందించి 62.34శాతం లక్ష్యాన్ని సాధించామని వివరించారు.అలాగే ఎంఎస్ఎంఇ కింద 28వేల 261కోట్ల లక్ష్యానికి గాను 20వేల 521కోట్ల అందించి 62.34శాతం సాధించినట్టు తెలిపారు.మొత్తం ప్రాధాన్యతా రంగం కింద లక్షా 44వేల 220 కోట్ల రూ.లు అందించాలని లక్ష్యం కాగా 87వేల 286కోట్లు అందించి 60.52 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు పేర్కొన్నారు. ప్రాధాన్యేతర రంగం కింద 50వేల కోట్ల రూ.లు అందించాలని లక్ష్యం కాగా 59వేల 789కోట్లు ఋణాలిచ్చి 119.58శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు.ఇంకా వివిధ రంగాల్లో సెప్టెంబరు 30నాటికి లక్ష్యాలు,సాధించిన ప్రగతిని ప్రసాద్ వివరించారు.ఈసమావేశంలో సాంఘిక,బిసి సంక్షేమం,ఉన్నత విద్యాశాఖల ముఖ్య కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, బి.ఉదయ లక్ష్మి,కె.దమయంతి,వివిధ సంక్షేమ కార్పొరేషన్ల ఎండిలు,ఇతర అభివృాఎద్ధి సంక్షేమ శాఖల అధికారులు, ఎల్డియంలు,వివిధ బ్యాంకుల కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.

కియా నుంచి తొలి కారు సిద్ధం

అనంతవురం, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లోని అనంతవురం జిల్లా పెనుకొండ లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన కియా కార్ల పరిశ్రమలో తయారైన తొలికారు విడుదలకు సిద్ధమైంది. ఈనెల 29న సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విడుదల చేయను న్నారు. ఈ మేరకు కియా తొలి కారుకు పరిశ్రమ లో తుది మెరుగులు దిద్దుతున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక కొత్త మోడల్ కారును మార్కెట్‌లోకి విడుదల చేసేలా పరిశ్రమలో అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ యంత్రాలు ఏర్పాటు చేశారు. పరిశ్రమలో అనంతవురం కార్మికుల చేతుల మీదుగా బిగించిన కియా తొలి కారును సీఎం విడుదల చేసి, డ్రైవ్ చేయనున్నారు. ఇందుకోసం కియా తొలికారుకు పరిశ్రమలో ట్రాక్‌పై ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రాక్‌పై సీఎం తొలికారును నడపనున్నందున పరిశ్రమ యాజమాన్యం మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది.

జిల్లాలో సర్వే కలకలం

ఎన్నికల సంఘానికి వైసీపీ ఫిర్యాదు



విజయనగరం, సూర్య ప్రతినిధి : విజయనగరం జిల్లాలో ఓ సంస్థ ఓటర్ల సర్వే నిర్వహించడం కల కలం రేపింది. దీంతో తమ పార్టీకి చెందిన ఓటర్ల పేర్లు తొలగించేం దుకే కుట్ర పన్నుతున్నా రంటూ వైసీపీ నేతలు వారిని అడ్డుకున్నారు. ఈ వివాదం వైసీపీ నేత అరెస్ట్‌కు దారితీసింది. దీంతో ఆ పార్టీ నేతలు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కుమిలి గ్రామంలో గురువారం కొందరు పీవుల్స్ సర్వే సంస్థ పేరుతో ఓటర్ల సర్వే చేస్తుండగా వైసీపీ నాయకులు పట్టుకున్నారు. వైసీపీకు చెందిన ఓటర్ల పేర్లను తొలగించేందుకే సర్వే చేస్తున్నారనే అనుమానంతో వారిని పోలీసులకు అప్పగించారు. విచారణ అనంతరం వారిని పోలీసులు వదిలేశారు. పీవుల్స్ సర్వే సంస్థకు చెందిన వ్యక్తులకు సంబంధించిన ల్యాప్‌టాప్‌లు వైసీపీ నాయకులు స్వాధీనం చేసుకున్నారని, వాటిని తిరిగి ఇవ్వాలని వారు పట్టుబట్టారు. ఈ విషయంలో విజయనగరం జిల్లా వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ప్రధాన ప్రా వహించటంతో అతడిని శుక్ర వారం పోలీసులు అదువులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు జామి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. వైసీపీ నేతలు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకష్ణ ద్వివేదిని కలిసి ఓట్ల తొలగింవుపై ఫిర్యాదు చేశారు. విజయనగరంలో సర్వేల పేరుతో వైసీపీ ఓట్లు తొలగిస్తున్నారని, సర్వేలకు ఉపయోగించిన ట్యాబ్‌లను ఆయనకు చూపించారు. టీడీపీ అరాచకాలపై ఈసీకి ఫిర్యాదు చేశామని బొత్ససత్యనారాయణ తెలిపారు. ఓటర్ల జాబితాను ట్యాబ్‌లలో అప్‌లోడ్గ చేయాల్సిన అవసరం ఏముచ్చిందని ప్రశ్నించారు. సర్వేల పేరుతో వైసీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు.

28న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ల సదస్సు

అమరావతి, సూర్యప్రధానప్రతినిధి ఃఈ నెల 28వ తేదీన కలెక్టర్ల సదస్సును వీడియో కాన్పరెన్స్ ద్వారా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 28న (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సచివాల యంలోని ఒకటో బ్లాక్ లో ఉన్న కాన్పరెన్స్ హాల్ లో కలెక్టర్ల సదస్సును వీడియో కాన్పరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరవుతో పాటు వ్యవసాయం, కనీస మద్దతు ధర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, రాష్ట్రంలో అమలవుతున్న ఎన్టీఆర్ వైద్య సేవ సహా ఇతర ఆరోగ్య పథకాలపై చర్చించనున్నారు. వాటితో పాటు జన్మభూమితో పాటు వివిధ గ్రీవెన్స్ ల ద్వారా అందిన రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, 22ఏ చుక్కల భూములు, అన్ని రకాల భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లి కానుక, ముఖ్యమంత్రి యువ నేస్తం పథకాల ప్రగతి, ఇళ్ల నిర్మాణాలపైనా, అంగన్వాడీకేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుతెన్నులపైనా ఈ కాన్పరెన్స్ ద్వారా చర్చించనున్నట్లు ఆ ప్రకటనలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.సాంబశివరావు తెలిపారు.

30న ఏపీ మంత్రి మండలి సమావేశం

విజయవాడ, సూర్య బ్యూరో : ఈ నెల 30న ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం జరగ నుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృా ఎత్వంలో బుధవారం మధ్యాహ్నం (30.1.2019) 3 గంటల నుంచి సచివాలయంలోని కేబినెట్ మీటింగ్ హాల్ లో మంత్రి మండలి సమావేశం ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. ఈ మేరకు శుక్రారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సర్వేల పేరుతో తప్పుదోవ పట్టిస్తున్న మోడీ

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్

విజయవాడ, సూర్య బ్యూరో : మహిళలంతా మళ్ళీ చంద్రబాబు రావాలని కోరుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సర్వేల పేరుతో మోదీ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ముగ్గురు మోదీలు ఎన్ని ప్రయత్నాలు చేసినా మళ్ళీ చంద్రబాబే సీఎం అని డొక్కా స్పష్టం చేశారు.

వైసీపీ, బీజేపీ, టీఆర్‌ఎస్‌వి కుమ్మక్కు రాజకీయాలు

● వారి మాటలను ప్రజలు విశ్వసించరు ● ప్రజాసంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయి ● మరోసారి టీడీపీ గెలుపు ఖాయం ● చంద్రబాబు సేవలు ఇంకా అవసరం



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ప్రధాని మోదీ, బీజేపీనేతలు, కేసీఆర్‌తో కలిసి జగన్ చేస్తున్న కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీపై పాదయాత్రలో పల్లెత్తు మాటానని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర విభజనే లక్ష్యంగా ఏర్పాటై పలు విభజనాంశాలపై ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించని టీఆర్ఎస్ మాటలను ఏపీ ప్రజలు విశ్వసించబోరని మంత్రి లోకేశ్ తెలిపారు. విభజన తరువాత తెలంగాణలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అంశాలపై ఆంధ్రప్రదేశ్‌కు సహకరించడం లేదని, నీటివనరులు, ఆస్తుల పంపకాలపై ఇప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీసీ మరోసారి ఘనవిజయం సాధిస్తుందని, నాలుగున్నరేళ్లలో చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలే తమను గెలిపిస్తాయని అన్నారు. లోటు బడ్జెట్‌లోనూ కష్టపడి పనిచేస్తూ గ్రామీణాభివద్ధి, సులభతర వాణిజ్యంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని వివరించారు. విదేశీ పెట్టుబడులను అత్యధికంగా సాధించిన రాష్ట్రాల్లోనూ ముందున్నామని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు పూర్తి సంతప్తితో ఉన్నారని తెలిపారు.

చంద్రబాబు సేవలు ఇంకా అవసరం:'కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలు ఇంకా అవసరం. ఆయన ప్రధానిగా వెళ్లాలని నేను కోరుకోవడం లేదు. రాష్ట్రాన్ని ఎంతో అభివద్ధి చేయాల్సి ఉంది. ఎన్డీయేయేతర పార్టీల కూటమికి ప్రధాని అభ్యర్థి ఎవరనే దానికంటే, ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలను తప్పుదారి పట్టిస్తున్న బీజేపీను వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నదే లక్ష్యం. కోల్‌కతా బహిరంగ సభతో ప్రజలంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని స్పష్టమవుతోంది' అని మంత్రి వివరించారు. 'గవర్నర్లను కేంద్రం చెప్పుచేతుల్లో పెట్టుకొని ముఖ్యమత్రులను తొలగిస్తున్న తీరుకు వ్యతిరేకంగానే టీడీపీ వుట్టింది. ఇప్పుడు కూడా రాష్ట్రపతి పాలన విధించాలని కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్రంలోని పార్లమెంటు సీట్లకు కాంగ్రెస్, టీడీపీ వేర్వేరుగా పోటీ చేసి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కలిసి పని చేస్తాయా? అనే అంశంపై ఇప్పుడే మాట్లాడటం సరికాదు. తగిన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకుంటాం' అని లోకేశ్ స్పష్టంచేశారు. రాష్ట్రంలో అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను ప్రపంచ ఆర్థికవేదికపై వివరించి పెట్టుబడులను ఆహ్వానించామని మంత్రి లోకేశ్ వివరించారు. కొన్ని సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కూడా చేసుకున్నాయని తెలిపారు.విదేశంలో తెలుగు వంటకాలు:దావోస్‌లో దేశ, విదేశీయులకు రాష్ట్ర పర్యాటకశాఖ తెలుగు వంటకాలు రుచి చూపించింది. మ్యారియట్ హోటల్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లాంజ్‌లో ప్రత్యేక స్టాల్‌ని ఏర్పాటుచేశారు. దేశ, విదేశీ ప్రతినిధులు కూడా ఆంధ్రభోజనం తిని సంతప్తి ప్రకటించారని పర్యాటక సాధికార సంస్థ సీఈవో హిమాన్షు శుక్లా తెలిపారు.

ముగిసిన దావోస్ పర్యటన:'రాష్ట్రంలో ఐటీ రంగ అభివద్ధికి ఎన్నో చర్యలు చేపడుతున్నాం. నైపుణ్యంగల యువత ఇక్కడ ఉంది. డీటీపీ, క్లౌడ్గ హబ్ విధానాలు తీసుకొచ్చి రాయితీలు ఇవ్వడంతో అనేక కంపెనీలు ఏపీకి వస్తున్నాయి. మీరు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని పరిశీలించాలి' అని హ్యూలెట్ ప్యాకార్డ్ ఎంటర్‌ప్రైజ్(హెచ్‌పీఈ) స్ట్రాటజీ ఆఫీసర్ విశాల్‌లాల్‌ని మంత్రి లోకేశ్ కోరారు. ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో భాగంగా గురువారం ఆయన దావోస్‌లో విశాల్‌లాల్‌తో భేటీ అయ్యారు. ఎలక్ట్రానిక్ తయారీ రంగంలో రాష్ట్రం ఎంతో వేగంగా అభివద్ధి చెందుతోందని, అదాని రాకతో డేటా సెంటర్ హబ్‌గా మారబోతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అంశంపై కంపెనీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని విశాల్ హామీ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్థిక వేదికపై 'స్థిరమైన అభివద్ధి లక్ష్యాలు' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. గ్రామాలకు స్టార్ రేటింగ్‌తోపాటు ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేల ఆదాయం లభించేలా కార్యక్రమాలు అమలుచేస్తున్నామని ఆయన వివరించారు. లోకేశ్ ఆధ్వర్యంలోని అధికారుల ప్రత్యేక బందం గురువారం స్వదేశానికి తిరుగు ప్రయాణమైంది.

ఆర్టీసీకి ఎన్‌ఎంయూ సమ్మె సైరన్

ఫిబ్రవరి 6 నుంచి సమ్మె



విజయవాడ, సూర్య బ్యూరో : ఆర్టీసీ యాజమాన్యానికి ఎన్ఎంయూ సమ్మె నోటీస్ ఇచ్చింది. వేతన సవరణ చేయాలన్న ప్రధాన డిమాండ్గతో నేతలు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఫిబ్రవరి 6 నుంచి సమ్మె చేస్తామని ఇప్పటికే గుర్తింవు సంఘం, ఈయూ సహా 9 కార్మిక సంఘాలు ప్రకటించాయి. అయితే సంక్రాంతికి ముందే సమ్మెకు వెళ్లాలని కార్మిక జేఏసీ అనుకుంది. పండుగ తర్వాత డిమాండ్లపై సీఎంతో చర్చిస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడంతో సమ్మె వాయిదా వేసుకుంది. పండుగ తర్వాత జరిగిన చర్చల్లో ఎలాంటి వురోగతి లేకపోవడంతో ఫిబ్రవరి 6 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతోంది. మొత్తం 13 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని యూనియన్ నేతలు తెలిపారు. తమ ప్రదానమైన డిమాండ్గ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, వేతన సవరణ అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలనే తదితర డిమాండ్లతో జేఏసీ సమ్మెకు దిగుతోంది.

రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం

విజయవాడ, సూర్య బ్యూరో : యాక్టింగ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ విజయవాడలోని రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం సందర్భం గా జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ పతాక అవిష్కరణ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో హాజరుకాగలరని ఆ ప్రకటనలో హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) తెలియజేశారు.

'ఘన'తంత్ర సంబరాలు

జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతి వేడుకలలో భాగంగా ఈసారి గణతంత్ర వేడుకలు ఘనంగా జరపాలని కేంద్ర సర్కారు నిర్ణయించింది. గాంధీని స్మరిస్తూ, ఆయన జీవితాన్ని ప్రతిబింబించేలా శకటాలు తయారు చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. దేశం కోసం వీర మరణం పొందిన జవాన్లను స్మరించుకొనేలా నేషనల్ వార్ మెమోరియల్ ఆవిష్కరణ సాగనుంది. ఐఏఎఫ్ మూడు హెలికాప్టర్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఐఏఎఫ్ కూడా ఈ సంవత్సరం ప్రత్యేక శకటాన్ని తయారు చేసింది. మొట్టమొదటగా మహిళా ఆఫీసర్ ఆర్మీ సర్వీసెస్‌కు ప్రాతినిధ్యం వహించనుండటం ఈసారి విశేషం. అలాగే డేర్ డెవిల్స్ మోటార్ సైకిల్ టీమ్ కూడా పాల్గొని అలరించనుంది.

ఒక దేశవు రాజ్యాంగ అమలు ప్రారంభమైన రోజున ఆ దేశం గణతంత్ర దేశంగా ప్రకటించు కుని, జరు పుకునే జాతీయ దినోత్సవమే 'రిపబ్లిక్ డే'. భారత దేశంలో మన రాజ్యాంగం అమలు లోకి వచ్చిన 26 జనవరి 1950ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ రోజున బ్రిటీషు కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయిపోయి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైంది. భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. దేశానికి రాజ్యాంగం తయారుచేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. దీనికి అధ్యక్షులుగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది. రాజ్యాంగం తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ప్రజాస్వా మ్య విధానంగా రూపుదిద్దారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందిం చేందుకు రెండు సంవత్స రాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు బడింది.

ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం

వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యాయనం చేసిన కమిటీ, సుదీర్ఘ పరిశీలన తర్వాత మనదేశ ప్రజలకు అనుగుణంగా పలు మార్పులు చేపట్టి చివరకు రాజ్యాంగాన్ని రూపొందించింది. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా మన రాజ్యాంగానికి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి.

అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26, నుంచి అమలుపరచడంతో భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా రూపొందడంతో పరిణామ దశ పూర్తయ్యింది,ఆనాటి నుంచి భారతదేశము సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించబడింది. అప్పటినుంచి ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ముఖ్యంగా మనదేశ రాజధాని ఢిల్లీ నగరంలో భారత రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఈ గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ముందుగా రాష్ట్రపతి ప్రసంగం తరువాత వివిధ రంగాలలో నిష్ణాతులైన విద్యార్థులకు పతకాలను అందజేస్తారు. అదే విధంగా ఈ రోజున రాష్ట్ర రాజధానుల్లోనూ పెరేడ్లను నిర్వహిస్తారు.





ఉగ్రవాది నుంచి పరమ వీరచక్ర

మనిషి మార్పు సహజం. కాలం మనిషిలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. మంచీచెడుల మేలు కలయిగా ఆయా పరిస్థితులను బట్టి మనిషిలో నడవడికలో పలు మార్పులు జరుగుతుంటాయి. పుట్టుకతోనే ఎవరు దొంగలుగా..ఉగ్రవాదులు.. దుర్మార్గులుగా పుట్టరు. పుట్టిన పెరిగిన పరిస్థితుల రీత్యా..సమాజం మనిషిని మార్చివేస్తుంటుంది. ఈ క్రమంలో ఒకప్పుడు నరరూప రాక్షసుడిగా ఉగ్రవాదిగా ఉన్న వ్యక్తి ఇప్పుడు భారత ఆర్మీలో ప్రతిష్టాత్మక అవార్డ్ అయిన అశోకచక్ర అవార్డుకు ఎంపికయ్యాడు. అతనే లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్ వాని.

ఉగ్రవాద సంస్థలో పనిచేసిన లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్ వాని కొంతకాలానికి మనిషిగా మారి ఆర్మీలో చేరి ఎంతో సేవ చేశాడు. దేశానికే తలమానికంగా నిలిచాడు. దేశ సేవలోనే దేశానికి ముప్పు తెచ్చే ఉగ్రవాదులతో పోరాడుతూనే అమరుడయ్యాడు. దేశం కోసం అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఆ జవాన్‌కు ఆర్మీలోని అత్యున్నత పురస్కారం అశోక చక్రను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2019 జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్ వాని కుటుంబం అశోక చక్ర అవార్డును అందుకోనుంది.

టెర్రరిస్టుల ఘాతుకానికి బలైన అహ్మద్ వాని

దక్షిణ కశ్మీర్‌లోని సోఫియాన్ జిల్లాలో ఉగ్రవాదులు చొరబడేందుకు యత్నించగా..వారితో భారత ఆర్మీ జరిపిన పోరాటంలో అహ్మద్ వాని తన ప్రాణాలనే అర్పించాడు. ఈ ఘటనలో ఆరుగురు ఉగ్రవాదులను సైతం జవాన్లు మట్టుపెట్టారు. ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణాలర్పించిన అహ్మద్ వానికి మరణానంతరం ఈ ఏడాది అశోక్ చక్ర అవార్డును ప్రదానం చేయనున్నారు. గాయాలపాలైన తోటి జవాన్లను కాపాడేందుకు ఇద్దరు టెర్రరిస్టులను లాన్స్ నాయక్ కాల్చి చంపారు. ఎన్‌కౌంటర్‌లో వాని అమరుడైన తర్వాత అతడి తండ్రిని ఓదార్చడం తోటి జవాన్ల వల్లకాలేదు. కాగా, లాన్స్ నాయక్ నజీర్ అహ్మద్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ప్రాణాలను లెక్కచేయకుండా తోటి జవాన్లను కాపాడటంతో పాటు, ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలకు గానూ అశోకచక్ర అందిస్తున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం ప్రకటించింది.

ఉగ్రవాదిగా

వాస్తవానికి నజీర్ అహ్మద్ ఓ ఉగ్రవాది. 1990 దశకంలో ఉగ్రకార్యకలాపాలు నిర్వహించిన అతడు 2000 ఏడాది తర్వాత మారిపోయాడు. కొన్ని కారణాలతో ఆర్మీ ముందు లొంగిపోయిన నజీర్ అహ్మద్ 162వ బెటాలియన్లో 2004 లో చేరాడు. కౌంటర్ ఇన్సర్జెన్సీ ఆపరేషన్‌లో పాల్గొన్నాడు. ఉగ్రవాద నిర్మూలనతో తన వంతుగా పోరాటం చేశాడు. కుల్గామ్కు చెందిన అతడు సేనా మెడల్ను రెండుసార్లు నెగ్గాడు. చివరగా 2018 నవంబర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయాడు. అతని సేవలను కేంద్రం గుర్తించింది. ఫలితంగా సైనికులకు ఇచ్చే అవార్డుల్లో ప్రతిష్టాత్మక అశోకచక్ర పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. ఈనెల 26వ తేదీన జరిగే గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డును ఆయన కుటుంబీకులకు అందించనున్నారు.



వాడవాడలా మువ్వన్నెల జెండా

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు వాడవాడలో మువ్వ న్నెల జాతీయ జెండా రెప రెపలాడుతుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ప్రభు త్వ శాఖలను, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలతో ప్రదర్శన నిర్వహిస్తారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోనే కాకుండా.. ఆయా రాష్ట్ర రాజధానుల్లోనూ, ప్రతి ఒక్క ఊరిలోనూ, ప్రతి పాఠశాల లోనూ జనవరి 26ను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తారు. ఈ సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్యానికి కృషి చేసిన అమరవీరుల త్యాగఫలాలను కొనియాడుతూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేస్తారు. బాలలకు మిఠాయిలు పంచు తారు. సాయంత్రం జండా అవనతం చేస్తారు.

భారత
ప్రజలమైన మేము,
సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక,
ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా
ఏర్పరచాలని, దేశ పౌరులందరికీ కింది
అంశాలు అందుబాటులో ఉంచాలని
సంకల్పించాము, సామాజిక, ఆర్థిక, రాజకీయ
న్యాయం, ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ,
మతావలంబన స్వేచ్ఛ, హోదాలోను, అవకాశాలలోను
సమానత్వం, వ్యక్తి గౌరవాన్ని, దేశ సమైక్యతను,
సమగ్రతను కాపాడి సౌభ్రాతృత్వాన్ని
నెలకొల్పుతామని కూడా దీక్షాబద్ధులమై ఉన్నాము.
1949 నవంబర్ **26**వ తేదీన
మా రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని
స్వీకరించి, ఆమోదించి, మాకు మేము
సమర్పించుకుంటున్నాము...
– బిఆర్ అంబేద్కర్

సాహస బాలల అవార్డులు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాహసబాలల అవార్డుల గురించే. ఆపదలో చిక్కుకున్న ఇతరులను రక్షించేందుకు, తమ ప్రాణాలకు సైతం తెగించి నిస్వార్థంతో, ధైర్యసాహసాలు ప్రదర్శించిన బాలబాలికలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వము 'జాతీయ సాహస బాలల పురస్కారాల' (నేషనల్ బ్రేవరీ అవార్డ్స్)ను ప్రవేశపెట్టింది. ఈ అవార్డును ఏటా అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించిన బాలబాలికలకు ప్రదానం చేస్తారు. ఈ అవార్డులను పొందిన బాలలకు ఒక మెడల్నూ, సర్టిఫికేట్‌ను, క్యాష్ అవార్డుతో కలిపి ప్రదానం చేస్తారు. 'భారత్' అవార్డ్ గెలుపొందినవారికి గోల్డ్ మెడల్‌ను, మిగిలిన ఇతర అవార్డులను పొందినవారికి సిల్వర్ మెడల్‌ను అందిస్తారు. ఇవే కాక ఈ అవార్డులను పొందిన వారికి నగదుపురస్కారంతో పాటూ, వారి చదువు కోసం ప్రోత్సాహకాలను, ఉపకార వేతనాలనూ ప్రభుత్వం అందిస్తుంది. సాహస బాలల అవార్డుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచీ, ప్రభుత్వ విభాగాలనుంచీ, పంచాయతీల నుంచీ, జిల్లాపరిషత్ల నుంచీ స్కూల్ అథారిటీస్ నుంచీ, బాలల సంక్షేమ మండలి నుంచీ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేస్తారు. ఇందుకోసం 'ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్' (ఐసిసిడబ్ల్యు) ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నిష్పక్షపాతంతో వచ్చిన దరఖాస్తులన్నింటినీ సమగ్రంగా పరిశీలించి అర్హులైనవారిని ఎంపిక చేస్తుంది.



ఈసారి ముఖ్య అతిథి దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సైరిల్ రమఫోస

1950లో మన దేశం రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావడంతో సార్వభౌమాధికార దేశంగా ఆవిర్భవించింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26ను గణతంత్రదినోత్సవంగా (రిపబ్లిక్‌డే)గా ఘనంగా నిర్వహిస్తోంది. ఏటా ప్రపంచ దేశాల్లో ఒక దేశవు అధ్యక్షుడిని, లేదా ప్రధానిని ముఖ్యఅతిథిగా వేడుకలకు ఆహ్వానించడం సంప్రదాయంగా మారింది. గత ఏడాది 10 మంది దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానించిన

కేంద్రప్రభుత్వం ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సైరిల్ రమఫోసను ఆహ్వానించారు ప్రధాని. జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలంటూజులైలో జోహన్నెస్బర్గ్ వేదికగా జరిగిన బ్రిక్స్ సమావేశంలో భారత ప్రధాని మోడీ–రమఫోస మూడు ఒప్పందాలు కుదుర్చుకున్న సమయంలోనే కోరారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా రమఫోస గతఏడాది ఫిబ్రవరిలో బాధ్యతలు స్వీకరించిన విషయం విదితమే. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్సి) అధ్యక్షుడిగానూ పని చేస్తున్న ఆయన తొలిసారిగా అధ్యక్ష హోదాలో భారత్ వస్తుండ టంతో ఘన స్వాగతానికి భారీగా ఏర్పాట్లను చేసింది మోడీ సర్కారు. గాంధీ 150వ జయంతి.. దక్షిణాఫ్రికాతో గాంధీకి అనుబంధం ఉండడంతో మోడీ ఆయన్ను ఆహ్వానించారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగు పడుతాయని భావిస్తోంది సర్కారు. గాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. బాపూజీ జీవితాన్ని ప్రతిబింబించేలా శకటాలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రముఖ విదేశీ అతిథుల కోసం ప్రత్యేకంగా బుల్లెట్ ప్రూఫ్ గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు.

ఇక దాయాదిదేశమైన పాకిస్థాన్‌తో మనకు అప్పట్లోనే వైరమున్నప్పటికీ మన నేతలు పెద్ద మనసుతో వ్యవహరించేవారు. పాక్‌కు మేలుజరిగేలా సింధు జలాల ఒప్పందం కుదిరింది. 1955 గణతంత్ర దినోత్సవానికి పాక్ గవర్నర్ జనరల్ మాలిక్ గులామ్ మహమ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 1950 నుంచి 1954 వరకు గణతంత్ర వేడుకలను స్టేడియంలో నిర్వహించేవారు. 1955నుంచే తొలిసారిగా రాజ్‌పథ్‌లో ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా కవాతు, ఆయుధ ప్రదర్శన ప్రవేశపెట్టారు.



సూపర్‌స్టార్ దంపతులకు తెలుగు సినిమా గ్రంథం అంకితం



తెలుగు సినిమా లెజెండ్స్ అక్కినేని, దాసరి, రామానాయుడు, డి.వి.ఎస్.రాజు సలహాదారులుగా, ప్రోత్సాహకులుగా ఏర్పడిన 'ఫిలిం అనలిటికల్ అండ్ అసోసియేషన్' (ఫాస్), డా.కె.ధర్మారావు రచయితగా వెలువరించిన '86 సంవత్సరాల తెలుగు సినిమా' గ్రంథాన్ని సూపర్‌స్టార్ కృష్ణ, శ్రీమతి విజయనిర్మల అంకితం తీసుకున్నారు. సూపర్‌స్టార్ కృష్ణ నివాసంలో సినీ ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ అంకితోత్సవంలో.. 5 దశాబ్దాలుగా తెలుగు సినిమాకు సాంస్కృతిక పరంగా దేశవిదేశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె.ధర్మారావు తన స్వాగతవచనంతో తెలుగు సినిమాకు ఒక గాఢాభిమానిగా దశాబ్దాలుగా తన వద్దనున్న, వివిధ రకాలుగా సేకరించిన సమాచారంతో 86 వసంతాల తెలుగు సినిమాను ఒక పుస్తకంగా తీసుకురావడం జరిగిందని, ఈ విషయాలను దర్శకరత్న డా. దాసరి 4 సంవత్సరాలుగా వింటూ తమ ప్రశంసలు అందించడం తాను పడిన శ్రమను మర్చిపోయేటట్లు చేసిందన్నారు.

ఒక వివాహ వేడుకగా అద్భుతంగా జరిగిన ఈ అంకితోత్సవం తమను ఎంతగానో ఆకట్టుకుందని, ఇంత అందమైన విషయంతో కూడిన పుస్తకాన్ని తెలుగు సినిమాకు బహూకరిస్తున్నట్టుగా తాము భావించామని, తమకు ఇంత మంచి గ్రంథాన్ని అంకితం చేసినందుకు రచయితను అభినందించారు గ్రంథ స్వీకర్తలు స్టార్ కపుల్ కృష్ణ, విజయనిర్మల!!

అనీషా పెళ్లి అతనితో?



అలియాస్ జానకి చిత్రంతో చిత్ర రంగ ప్రవేశం చేసిన అనీషా అంబ్రోస్ పేరు వింటే ఆమె కూడా ఉత్తరాదికి చెందిన అమ్మాయిలా అనిపించవచ్చు. కానీ ఆమె అసలుసిసలు తెలుగమ్మాయి. తెలుగమ్మాయిలు తెలుగు సినిమాల్లో క్లిక్ అవ్వడం కష్టమే కాబట్టి.. ఆమె కూడా సహజంగానే అంతగా పేరు తెచ్చుకోలేకపోయింది. మనమంతా, ఉన్నది ఒక్కటే జిందగీ, ఫ్యాషన్ డిజైనర్ సన్నాఫ్ లేడీస్ టైలర్, ఈ నగరానికి ఏమైంది వంటి చిత్రాల్లో నటించినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది. దాంతో తన చిరకాల బాయ్‌ఫ్రెండ్ గుణ జక్కా అనే అతడ్ని పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడుతోంది. త్వరలోనే వీరి వివాహం జరగనుందని సమాచారం!!

నాటి లక్ష్మి నేటి సీత





కాజల్ పరిచయ చిత్రం లక్ష్మీ కళ్యాణం తేజ దర్శకత్వంలో రూపొందడం తెలిసిందే. తన తొలి చిత్ర కథానాయకుడు కళ్యాణ్‌రామ్‌తో ఆమధ్య ఎం.ఎల్.ఏ. చిత్రం చేసిన కాజల్ ఇప్పుడు తన తొలి చిత్ర దర్శకుడు తేజతో మరోసారి జత కట్టడం తెలిసిందే. ఈ చిత్రానికి సీత అనే టైటిల్ ఖరారు చేశారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. అతి త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది!!




పరిణితిని పరిశీలిస్తున్నారా?



సాహో సినిమాలో శ్రద్ధాకపూర్‌ను తీసుకున్నారు. శ్రద్ధాకపూర్‌కి బాలీవుడ్‌లో ఇప్పటివరకు సరైన హిట్ లేదు. హిందీ సినిమాలు చూసేవారందరికీ తెలిసిన హీరోయిన్ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, ఆ సినిమాలో ఆమెను తీసుకున్నారు. మరీ లీడింగ్‌లో ఉన్న హీరోయిన్స్ అయితే పది కోట్లు, పదిహేను కోట్లు పారితోషికం డిమాండ్ చేస్తారు.

ఇప్పుడు ఇదే స్ట్రాటజీ ఆర్.ఆర్.ఆర్ సినిమాకి కూడా అనుసరిస్తున్నారని తెలుస్తోంది. ప్రియాంక చోప్రా కజిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఇప్పటికీ తన ఖాతాలో ఖతర్నాక్ హిట్ అంటూ లేని పరిణితి చోప్రాను తీసుకోవాలని రాజమౌళి బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక హీరో ఉండే సినిమాలోనే ఇద్దరు ముగ్గురు హీరోయిన్లను తీసుకుంటున్న తరుణంలో.. ఇద్దరు హీరోలున్న ఆర్.ఆర్.ఆర్‌లో కనీసం ముగ్గురు నలుగురు హీరోలుండే అవకాశముందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో నటుడుగా మారిన తమిళ దర్శకుడు సముద్రఖనిఎంపిక చేయడం తెలిసిందే!!

పోలీస్‌కి గ్యాంగ్‌స్టర్‌కి మధ్య సాగే అంతర్యుద్ధం



పక్కా ప్రణాళిక, మొక్కవోని దీక్ష ఉండాలేగానీ కొండల్ని సైతం పిండి చేయొచ్చు అని అంటారు. అదే నమ్మకంతో బండి సరోజ్‌కుమార్ ప్రయత్నించి ఫలితం చూశారు. సినిమా అంటేనే 24 శాఖల సమ్మిళితం. అందులో 11 శాఖలను ఒంటి చేతి మీద నిర్వహించి అరుదైన ఫీట్ చేశారు బండి సరోజ్ కుమార్. ఆయనే కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసి సంగీతాన్ని సమకూర్చి, స్టంట్లు డిజైన్ చేసి, సినిమాటోగ్రాఫీని హ్యాండిల్ చేసి, ఎడిటింగ్ బాధ్యతలను భుజానికెత్తుకుని, ప్రొడక్షన్ డిజైన్ చేసుకుని ప్రధాన పాత్రలో నటించిన సూర్యాస్తమయం తొలి కాపీ సిద్ధమైంది. ఓజో మీడియా పతాకంపై రఘు పిల్లుట్ల, రవికుమార్ సుదర్శి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి ద్వితీయార్థంలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన ఉరిమే మేఘం స్నేహం, కురిసే వర్షం స్నేహం.. అనే పాటకు చాలా మంచి స్పందన వస్తోంది. స్నేహం గురించి పదికాలాల పాటు నిలిచిపోయే అద్భుతమైన పాట చేశావని పలువురు ప్రశంసిస్తున్నారు. నేను రాసిన పాటకు, సమకూర్చిన బాణీకి గాయకుడు శ్రీకర్ జొన్నలగడ్డ న్యాయం చేశారు. ఆయన గాత్రంలో పాట వినసొంపుగా ఉంది. సినిమాలోని ప్రతి పాటా అదే స్థాయిలో ఉంటుంది. సూర్యాస్తమయం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. సహజసిద్ధమైన లొకేషన్లలో ఆర్టిస్టులకు ఎలాంటి మేకప్ ఉపయోగించకుండా, చాలా నేచురల్‌గా తెరకెక్కించాం. ఇది నేచురల్ యాక్షన్ మూవీ. ఒక పోలీస్‌కీ, గ్యాంగ్‌స్టర్‌కీ మధ్య జరిగే అంతర్యుద్ధం ఈ సినిమాలో ప్రధాన కథాంశం. పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో నేను, గ్యాంగ్‌స్టర్‌గా త్రిశూల్ రుద్ర యాక్ట్ చేశాం. తమిళ నటుడు డేనియల్ బాలాజీ కీలకమైన పాత్ర పోషించారు. హైదరాబాద్, వికారాబాద్, నల్గొండ, రామోజీ ఫిల్మ్ సిటీ, కడప, కర్ణాటకల్లో చిత్రీకరణ జరిపాం. తొలి కాపీ సిద్ధమైంది. త్వరలోనే ట్రైలర్‌ని, ఫిబ్రవరి ద్వితీయార్థంలో చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం.. అని తెలిపారు.

త్రిశూల్ రుద్ర, హిమాన్సీ క్త్రాగడ్డ, బండి సరోజ్ కుమార్, కావ్యా సురేష్, డేనియల్ బాలాజీ, మాస్టర్ అక్షిత్, మాస్టర్ చరణ్ సాయికిరణ్, బేబీ శర్వాణీ, మోహన్ సేనాపతి, వివేక్ ఠాకూర్, సాయిచంద్, కేకే బినోజీ, ప్రేమ్‌కుమార్ పాత్రా, షానీ, వంశీ పసలపూడి, శరత్‌కుమార్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రానికి డీటీయస్ మిక్సింగ్: వాసుదేవన్, డీ ఐ కలరిస్ట్: ఎం. మురుగన్!!

మళ్లీ ఫిదా చేస్తారా?

వరుణ్‌తేజ్-హరీష్ శంకర్ కాంబినేషన్ సినిమాలో సాయిపల్లవి?



వరుణ్ తేజ్ కెరీర్‌కి తిరుగులేని బ్రేక్ ఇచ్చిన చిత్రం ఫిదా. అలాగే సాయిపల్లవిని పరిచయం చేసిన చిత్రం కూడా ఇదే. దిల్ రాజు నిర్మాణంలో శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రం కలెక్షన్ల వర్షం కురిపించింది. వచ్చిండే పాట సౌతిండియాలోనే హైయస్ట్ వ్యూస్ సాధించి, కొలవరి రికార్డును కూడా బ్రేక్ చేసింది.

ఈ నేపథ్యంలో వరుణ్‌తేజ్-హరీష్ శంకర్ కాంబినేషన్‌లో జిగార్తాండాకు రీమేక్‌గా రూపొందుతున్న చిత్రంలో సాయిపల్లవిని హీరోయిన్‌గా తీసుకునే అవకాశముందని తెలుస్తోంది. అయితే ఈ చిత్రంలో మరో హీరోగా నాగశౌర్య నటించనున్నాడని ప్రచారం జరుగుతున్నందున.. ఈ ఆఫర్‌ను సాయిపల్లవి స్వీకరిస్తుందా.. లేక తిరస్కరిస్తుందా అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్.

కణం సినిమా టైమ్‌లో ఆ సినిమాలో హీరోహీరోయిన్లుగా నటించిన నాగశౌర్య-సాయిపల్లవిల మధ్య అవగాహన కొరవడడం వల్ల.. అపార్థాలు చోటు చేసుకున్నాయి. పైగా ఇదేదో గిసిప్‌లా కాకుండా.. ఈ విషయాన్ని నాగశౌర్య డైరెక్ట్‌గా మీడియాతో ప్రస్తావించాడు.

అయితే సాయిపల్లవి నటించేది వరుణ్‌తేజ్‌తో కాబట్టి.. ఆమెను ఒప్పించడం కష్టం కాదని, అవసరమైతే నాగశౌర్య-సాయిపల్లవిల మధ్య సయోధ్య కుదర్చవచ్చని చిత్ర బృందం భావిస్తోంది.

ఫిదా, తొలిప్రేమలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొట్టి, అంతరిక్షంతో హ్యాట్రిక్ మిస్సయిన వరుణ్‌తేజ్.. ఎఫ్-2తో మళ్లీ మరో హిట్ తన ఖాతాలో జమ చేసుకున్నాడు!!

100 కోట్ల క్లబ్బులో



విక్టరీ వెంకటేష్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కాంబినేషన్‌లో హ్యాట్రిక్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రూపొందించిన ఎఫ్-2 చిత్రం వరల్డ్‌వైడ్‌గా హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా, మెహ్రీన్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు సమర్పణలో శిరీష్-లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 12న విడుదలై సంక్రాంతి విజేతగా నిలిచింది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం 100 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సంచలనం సృష్టిస్తోంది. ఈ సందర్భంగా సినిమాని ఇంతటి ఘన విజయం చేసిన ప్రేక్షకులకు థాంక్స్ తెలపడానికి చిత్ర యూనిట్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, తమన్నా, నటి ప్రగతి, తదితరులు పాల్గొన్నారు.

దిల్ రాజు మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ సినిమా 100కోట్ల గ్రాస్ కలెక్ట్ చేయడం సంతోషించదగ్గ విషయం. ఇంకెంత కలెక్ట్ చేస్తుందో తెలీదు. ఈరోజు నుండి మరికొన్ని సీన్స్ యాడ్ చేస్తున్నాం. ప్రేక్షకులు కేరింతలు కొట్టే విధంగా ఈ కొత్త సీన్స్ ఉంటాయి. గతంలో యాభైరోజులు, వందరోజులు ఫంక్షన్స్ ఉండేవి. ఇప్పుడు అవన్నీ పోయాయి. ఇప్పుడు 50కోట్లు, వందకోట్లు గ్రాస్, షేర్స్ వచ్చాయి. డిస్ట్రిబ్యూటర్స్, థియేటర్స్ అందరికీ మా ఎఫ్-2 చిత్రం 100 కోట్ల గ్రాస్ షీల్డ్స్‌ని పంపిస్తున్నాం. ఇది మా సినిమాతో స్టార్ట్ చేయడం హ్యాపీగా వుంది.. అన్నారు.

దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. వందకోట్ల సినిమా చెయ్యాలని ప్రతి డైరెక్టర్ కల. అది ఈ సినిమాతో నాకు దక్కినందుకు హ్యాపీగా వుంది. ఈ విజయం నా ఒక్కడిది కాదు.. దీని వెనుక చాలా మంది కష్టం వుంది. ఆర్టిస్టులు, టెక్నీషియన్స్, ప్రతి ఒక్కరూ కష్టపడి ఈ సినిమా చేసారు. వారందరికీ నా థాంక్స్. వెంకటేష్, వరుణ్ తమన్నా మెహ్రీన్, శిరీష్, లక్ష్మణ్ చాలా సపోర్ట్ చేసారు.. అన్నారు.

తమన్నా మాట్లాడుతూ... దిల్ రాజుగారి బ్యానర్లో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన రిలీజ్ చేసిన హ్యాపీడేస్ సినిమా నాకు టర్నింగ్ పాయింట్ అయ్యింది. మళ్లీ ఎఫ్ 2 సినిమా బిగ్గెస్ట్ హిట్ అవడం చాల సంతోషంగా వుంది. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా చేసాం. ఈ క్రెడిట్ అంతా అనిల్‌కె చెందుతుంది!!

సూర్యకాంతంతో పెట్టుకుంటే అంతే



నీహారిక ఇప్పటివరకు నటించిన రెండు సినిమాలూ (ఒక మనసు, హ్యాపీ వెడ్డింగ్) ఆశించిన ఫలితాలనివ్వలేదు. అయితే ఆమా తాజాగా నటిస్తున్న సూర్యకాంతం ప్రచారచిత్రం చాలా ప్రామిసింగ్‌గా ఉంది. పాత సినిమాల్లో సూర్యకాంతంలా అందరి మీద విరుచుకుపడిపోతూ సాగే నీహారిక క్యారెక్టర్‌ని డిజైన్ చేసిన విధానం బాగుంది.

ఈ మాయ పేరేమిటోతో హీరోగా పరిచయమైన ఫైట్ మాస్టర్ విజయ్ తనయుడు రాహుల్ విజయ్ ఈ చిత్రంతో తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నాడు. ప్రణీత్ అనే ప్రతిభాశాలి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని వరుణ్‌తేజ్ కొణిదెల సమర్పణలో సందీప్ ఎర్రంరెడ్డి-సృజన్ యారబోలు-రామ్ నరేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి నెలాఖరుకు ఈ చిత్రం విడుదల కానుంది!!

సుమలత బరిలోకి దిగితే నిఖిల్ పోటీ అనుమానమే



బెంగళూరు : లోక్‌సభ ఎన్నికల్లో మండ్య స్థానం నుంచి రెబల్ స్టార్ అంబరీష్ భార్య సుమలత బరిలోకి దిగితే సీఎం కుమారస్వామి వారసుడు నిఖిల్ పోటీ చేయడం అనుమానమే అనిపిస్తోంది. సుమలత కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తారా? లేక జేడీఎస్ తరఫున రంగంలోకి దిగుతారా? అన్నది ఇంకా తేలలేదు. ప్రస్తుతం రెండు పార్టీలు సంకీర్ణంగా ప్రభుత్వం కొనసాగిస్తున్నా ఆమె నిర్ణయం ప్రకటించలేదు. ఇటీవలే మండ్యలో జరిగిన అంబరీష్ సంస్మరణ సభలో పలువురు సినీ ప్రముఖులు సుమలత రాజకీయాల్లోకి రావాలని ప్రస్తావించగా అందుకు కుమారుడు అభిషేక్ కూడా రాజకీయాల్లోకి అమ్మ రావాలని బహిరంగ ప్రకటన చేశారు. అయితే, సుమలత రాజకీయ ప్రవేశం జేడీఎస్ కీలక నేతలు చర్చకు కారణమవుతోంది. రానున్న ఎన్నికల్లో జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు దేవేగౌడ రెండవ తరం వారసులు రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్‌ను హాసన్ నుంచి, సీఎం కుమారస్వామి వారసుడు నిఖిల్‌ను మండ్య నుంచి పోటీ చేయిస్తానని ప్రకటించారు. ఇరువురు మనవళ్లను ఒకేసారి రాజకీయాల్లోకి తీసుకువస్తానని గతంలోనే దేవెగౌడ వెల్లడించారు. సుమలత పోటీ చేస్తే నిఖిల్ రంగంలోకి దిగడం అనుమానమే. అంబరీష్ కుటుంబంతో కుమారస్వామి కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉంది. రాజకీయాల కోసం దూరం చేసుకుంటే మండ్య ప్రజల తీర్పు ఏ విధంగా మారనుందో అనేది కుమారస్వామి ఆలోచనలో పడేందుకు కారణమవుతోంది. తాజాగా రెండు రోజుల క్రితం నిఖిల్ వచ్చే ఎన్నికల్లో పోటీ విషయమై మాట్లాడుతూ ఎక్కడ పోటీ చేసేందుకైనా సిద్ధమంటూనే మండ్య నుంచి అయితే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. దీంతో మండ్య రాజకీయం కీలకమైన రెండు కుటుంబాల చర్చకు కారణమవుతోంది.

ఎన్నికల వేళ కుంభమేళా వేదికగా రాహుల్ హిందూ మంత్రం

- పుష్కర స్నానం ఆచరించడం ద్వారా ఆకర్షించే యత్నం
- లక్షలాది మంది వీక్షిస్తుండగా చేస్తే హిందూ మూలాలను వెల్లడించవచ్చన్న భావన
- అవసరమైన సన్నాహాలు చేస్తున్న పార్టీ వర్గాలు

అలహాబాద్ : ముల్లును ముల్లుతోనే తీయాలి అన్నది సామెత. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌తో పాటు దేశంలో ఇదే సూత్రాన్ని ఆచరించి ఫలితం సాధించాలని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ యోచిస్తున్నారా? అంటే, అవుననే అంటున్నారు పరిశీలకులు. తన సోదరి ప్రియాంకను తెచ్చి ఉత్తర ప్రదేశ్ తూర్పు బాధ్యతలు అప్పగించిన రాహుల్ హిందు కార్డుతోనే బీజేపీ హవాను నిలువరించాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇందు కోసం ఫిబ్రవరిలో కుంభమేళాలో పుణ్య స్నానం ఆచరించి దానికి విస్తృత ప్రచారం కల్పించడం మంచి అవకాశంగా భావిస్తున్నారట. ఇందుకు అనుగుణంగా అవసరమైన సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. లక్షలాది మంది వీక్షిస్తుండగా పుణ్య స్నానం ఆచరించడం ద్వారా హిందూ మూలాలను బలంగా ప్రజల్లోకి పంపవచ్చునని రాహుల్ భావిస్తున్నారు. ఇందు కోసం జంధ్యం, పసుపు పంచె, కండువా ధరించి గంగా జలాల్లో పుణ్య స్నానం ఆచరిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్ స్నానం చేస్తుండగా 12 మంది పండితులు వేద మంత్రాలను జపిస్తారని తెలిపారు. రాహుల్ జంధ్యం ధరించే బ్రాహ్మణుడని కాంగ్రెస్ ప్రతినిధి సుర్జేవాలా గతంలో అన్న విషయం గుర్తు ఉండే ఉంటుంది. అలాగే రాజస్థాన్ ఎన్నికల్లో భాగంగా పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయాన్ని సందర్శించిన రాహుల్ తాను బ్రాహ్మణుడనని, తమది దత్తాత్రేయ గోత్రమని వెల్లడించిన విషయం తెలిసిందే.



ఫోటోగ్రాఫర్‌కు రాహుల్ చేయూత

తన కళ్లెదుట కింద పడిపోయిన ఫోటోగ్రాఫర్‌ను పైకి లేపేందుకు ఒక్క ఉదుటున కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ కదిలిన వీడియో వైరల్ అవుతోంది. భువనేశ్వర్ విమానాశ్రయంలో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి రాహుల్ స్పందించిన తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. రాహుల్ ఫోటోగ్రాఫర్‌కు చేయూత ఇచ్చేందుకు కదిలిన తీరుపై కాంగ్రెస్ సభ్యురాలు హసీబా ప్రధాని నరేంద్ర మోడీని ఎండగట్టేందుకు ఉపయోగించుకున్నారు. కిందపడిన ఫోటోగ్రాఫర్‌కు సాయం అందించేందుకు కాంగ్రెస్ చీఫ్ ఎలా పరుగులు పెట్టారో చూడండి అంటూ ఆమె ట్వీట్ చేశారు. గతంలో మోడీ ప్రసంగిస్తుండగా ఆయన ఎదుటే ఓ పోలీస్ అధికారి కుప్పకూలినా ఆయన తన ప్రసంగం కొనసాగించిన ఘటనతో పోల్చుతూ ఇంత జరిగినా ఏమీ జరగనట్టే ప్రధాని అప్పట్లో తన ప్రసంగాన్ని కొనసాగించారని దుయ్యబట్టారు. ఒకరు ప్రాణాలు విడుస్తున్నా మోడీజీ పట్టించుకోకుండా తన ఉపన్యాసం కొనసాగిస్తారని ఆమె చురకలు వేశారు. 'మీ పక్కన ఉన్న వ్యక్తి హఠాత్తుగా గుండె పోటుకు గురైతే మీరు ఆ వ్యక్తికి సాయపడేందుకు ఉద్యుక్తులవుతారు. అయితే మన ప్రధాని అలా కాదు' అంటూ అప్పటి వీడియోను పోస్ట్ చేశారు. కాగా, 2013లో మోడీ గుజరాత్ సీఎంగా వ్యవహరిస్తున్న సమయంలో ఓ కార్యక్రమంలో మాట్లాడుతుండగా అప్పటి రాష్ట్ర డీజీపీ అమితాబ్ పాథక్ ఒక్కసారిగా కుప్పకూలారు. ఆ తరువాత తాను కుదుటపడ్డానని ఆయన చెప్పుకొచ్చారు.



పద్మ అవార్డు వరించింది వీరినే

పద్మవిభూషణ్: టీజెన్ భాయ్, ఇస్మాయిల్ ఒమర్ గులే, అనిల్ కుమార్ మణిబాయ్ నాయక్, బల్వంత్ మోరేశ్వర్ పురంధరే

పద్మభూషణ్: సుఖ్‌దేవ్ సింగ్ దిందా, మహాశయ దారమ్ పాల్, దర్శన్‌లాల్ జైన్, అశోక్ లక్ష్మణరావు, కరియా ముండా, బుద్ధాదిత్య ముఖర్జీ, నటుడు మోహన్‌లాల్, నంబినారాయణ్, కుల్దీప్ నయ్యర్, మిసెస్‌బచేంద్రపాల్, వీకే షుంగ్లా, హుకుందేవ్ నారాయణ్, జాన్ చాంబర్స్(అమెరికా), ప్రవీణ్ గోర్ధాన్ (సౌతాఫ్రికా).

పద్మశ్రీ: రాజేశ్వర్ ఆచార్య, బంగారు అదిగలర్, ఇలియాస్ అలీ, మనోజ్ బాజ్‌పాయి, ఉద్దవ్ కుమార్ భరలి, ఒమేష్ కుమార్ భారతి, ప్రీతమ్ భర్త్వాన్, జ్యోతి భట్, దిలీప్ చక్రవర్తి, మమెన్ చాందీ, స్వపన్ చౌదరి, కన్వల్ సింగ్ చౌహాన్, సునీల్ చెత్రి, దిన్యార్ కాంట్రాక్టర్, ముక్తాబెన్ పంకజ్‌కుమార్ దగ్లీ, బాబూలాల్ దహియా, తంగ దర్లంగ్, ప్రభుదేవా, రాజకుమారి దేవి, భగీరథి దేవి, బల్‌దేవ్ సింగ్ ధిల్లాన్, హారిక ద్రోణవల్లి, గోదవరి దత్తా, గౌతమ్ గంభీర్, ద్రౌపది ఘిమిరి, రోహిణి గాడ్బోలే, సందీప్ గులేరియా, పత్రాప్ సింగ్ హర్దియా, బులు ఇమాం, ఫ్రెడెరిక్ ఇరినా, జొరవ్‌సిన్హా జాదవ్, ఎస్. జైశంకర్, నర్సింగ్ దేవ్ జంవాల్, ఫయాద్ అహ్మద్ జాన్, కెజి జయన్, సుభాష్ కాక్, శరత్ కమల్, రజనీ కాంత్, సుదం కటే, వామన్ కేంద్రె, కాదర్ ఖాన్, అబ్దుల్ గఫార్ ఖత్రి, రవీంద్ర కోల్హే, స్మిత కొల్హే, బొంబాయల దేవి లైశ్రమ్, కైలాశ్ మద్భయా, రమేశ్ బాబాజీ మహరాజ్, వల్లభాయ్ వస్రంభాయ్ మార్వానియా, గీతా మెహతా, శదాబ్ మహ్మద్, కెకె మహమ్మద్, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, దైతారీ నాయక్, శంకర్ మహదేవన్ నారాయణ్, నర్తకి నటరాజ్, సెరింగ్ నోర్బ్ఫే, అనూప్ రంజన్ పాండే, జగదీశ్ ప్రసాద్ పారిఖ్, గగణపత్‌భాయ్ పటేల్, బిమల్ పటేల్, హుకుమ్‌చంద్ పతిదార్, హర్వీందర్ సింగ్ ఫూల్కా, మదురై చిన్న పిళ్ళై, టావ్ పోర్చున్ లించ్, కమలా పుజారి, బజరంగ్ పునియా, జగత్‌రామ్, ఆర్‌వి రమణి, దేరాపల్లి ప్రకాశ్‌రావు అనూప్‌షా, మిలేన షాల్విని, నాగినదాస్ సాంఘ్వీ, సిరివెన్నెల సీతారామ శాస్త్రి, షబ్బీర్ సయ్యద్, మహేష్ వర్మ, మహ్మద్ హనీఫ్ ఖాన్ శాస్త్రి, బ్రిజేష్ కుమార్ శుక్లా, నరేంద్ర సింగ్, ప్రశాంతి సింగ్, సుల్తానా సింగ్, జ్యోతికుమార్ సిన్హా, అనందన్ శివమణి, శారదా శ్రీనివాసన్, దేవేంద్ర స్వరూప్, అజయ్ ఠాకూర్, రాజీవ్ తారానాథ్, శాలుమారాద తిమ్మక్క, జమున తూడు, భరత్ భూషణ్ త్యాగి, రామస్వామి వెంకటస్వామి, రామ్‌వరన్‌వర్మ, స్వామి విషుదానంద, హిరాలాల్ యాదవ్, వెంకటేశ్వర రావు యడ్లపల్లి.

ఇందిరా గాంధీతో ఒప్పులకుప్ప ఆడుతున్న ప్రియాంక

- 40 ఏళ్ల నాటి ఫోటోను షేర్ చేసిన కాంగ్రెస్
- ఇందిర-ప్రియాంక ఒకటేనని చెప్పే ఉద్దేశం
- కుటుంబ ఆల్బం నుంచి తీసి మరీ షేర్ చేసిన వైనం
- సోషల్ మీడియాలో ఫోటో వైరల్
- ప్రియాంక గాంధీపై బీహార్ మంత్రి అభ్యంతరకర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్టు వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ నేతల్లో కొత్త ఉత్సాహం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ తిరిగి గాడిలో పడడానికి ఆమె చరిష్మా ఉపయోగపడుతుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రియాంక రాజకీయాల్లోకి రాబోతున్నారని వార్తలు వచ్చిన దగ్గరి నుంచి ఆమెను నానమ్మ ఇందిరా గాంధీతో పోలుస్తున్నారు. ఆమె ఆహార్యం అచ్చం ఇందిరలా ఉండడమే అందుకు కారణం. ఈ నేపథ్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఓ ఫోటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేసింది. ఇందిర కుటుంబ ఆల్బం నుంచి తీసి మరీ దీనిని షేర్ చేశారు. నానమ్మ ఇందిరా గాంధీతో ప్రియాంక ఒప్పుల కుప్ప ఆట ఆడుతున్న ఫోటో అది. ప్రియాంక గాంధీలో ఇందిరను చూపించే ప్రయత్నం చేయడంలో భాగంగానే ఈ ఫోటోను కాంగ్రెస్ పోస్టు చేసింది. 'శక్తి సంపన్నులైన మహిళలు శక్తిసంపన్నులనే ప్రోత్సహిస్తారు' అని ఈ ఫోటోకు క్యాప్షన్ తగిలించింది. 'నానమ్మ లానే మనవరాలు కూడా', 'కుటుంబం- ప్రేమ- మహిళా సాధికారత' అన్న ట్యాగ్ లైన్లు కూడా ఈ ఫోటోకు తగిలించింది. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ప్రియాంక ఎంట్రీతో బీజేపీకి షాక్ : కమల్ నాథ్



ఉత్తర ప్రదేశ్ (తూర్పు) కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టడం భారతీయ జనతా పార్టీకి చావుదెబ్బ వంటిదని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి కమల్ నాథ్ అన్నారు. అత్యధిక లోక్‌సభ సీట్లు ఉన్న యూపీలో ప్రియాంక ఆగ మనం ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీకి ఎదురుదెబ్బేనని వ్యాఖ్యానించారు. ప్రియాంక నేతృత్వంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని కమల్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ పార్టీని సమర్థంగా నడిపించడంలో విఫలమైనందునే ప్రియాంక గాంధీని తెరపైకి తెచ్చారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు.

ప్రియాంక గాంధీ అందం చూసి జనం వోట్లు వేయరు

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీపై బీహార్ మంత్రి వినోద్ నారాయణ్ ఝా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక అందమైన బొమ్మ మాత్రమేనని, ఆమెకు రాజకీయంగా ఎలాంటి నైపుణ్యమూ లేదని వ్యాఖ్యానించారు. 'ప్రియాంక అందమైన ముఖం చూసి జనం వోట్లు వేయరు. మరో ముఖ్య విషయం ఏమిటంటే... ఆమె భూ కబ్జాలు, అవినీతి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాబర్ట్ వాద్రా భార్య.



ఆమె చాలా అందంగా ఉంటుంది. అంతకు మించి రాజకీయంగా ఆమెకు ఎలాంటి అనుభవం, టాలెంట్ లేదు' అని ఝా వ్యాఖ్యానించారు. కాగా, మంత్రి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆయన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ప్రియాంక గాంధీ పొలిటికల్ ఎంట్రీపై బీహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోడీ కూడా ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేశారు. అవినీతి, కళంకిత మనిషి రాబర్ట్ వాద్రా భార్య కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు చేపట్టడం బీజేపీకి లాభిస్తుందని చెప్పారు. ప్రియాంకను ఇందిరా గాంధీతో పోల్చడం నవ్వు తెప్పిస్తోందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రియాంక గాంధీకి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవితో పాటు తూర్పు యూపీ ప్రచార ఇన్‌చార్జ్ బాధ్యతలను కూడా అప్పగించిన సంగతి తెలిసిందే.

51 కాదు 17 మంది మాత్రమే



తిరువనంతపురం : సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా 50 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలు దాదాపు 51 మంది శబరిమల ఆలయంలోకి ప్రవేశించారని కేరళ ప్రభుత్వం కోర్టుకు నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నివేదికలో మగవారి పేర్లు రావడం, 50 ఏళ్ల పైబడిన మహిళలు కూడా ఉండడంతో విమర్శల పాలైంది. ఈ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కొత్త నివేదికను సుప్రీం కోర్టుకు అందజేసింది. 50 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలు కేవలం 17 మంది శబరిమల ఆలయంలోకి ప్రవేశించారని ఈ నివేదికలో తెలిపింది. ఈ విషయం గురించి అధికారులు మాట్లాడుతూ, 'ఇంతకు ముందు సమర్పించిన నివేదికలో నలుగురు పురుషులు ఉన్నట్లు గుర్తించాము. వారితో పాటు 30 మంది మహిళలు 50 ఏళ్ల వయసు పైబడిన వారిగా గుర్తించి ఆ పేర్లను నివేదిక నుంచి తొలగించాం' అని తెలిపారు. ఈ క్రమంలో చివరకు 50 ఏళ్ల లోపు వయసు ఉన్న మహిళలు కేవలం 17 మంది ఆలయంలోకి ప్రవేశించినట్లు కేరళ ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతిస్తూ సుప్రీం కోర్టు గత ఏడాది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 2న బిందు, కనకదుర్గ అనే ఇద్దరు 50 ఏళ్ల లోపు మహిళలు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో కేరళలోని హిందూ నిరసనకారులు తీవ్ర ఆందోళనలు చేపట్టారు.

బీజేపీ ఎమ్మెల్యే తల నరికి తెస్తే రూ. 50 లక్షలు ఇస్తానన్న బీఎస్పీ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు



లక్నో : బీఎస్పీ అధినేత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే సాధనా సింగ్ తల నరికి తెచ్చిన వారికి రూ. 50 లక్షలు ఇస్తానని ప్రకటించిన బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే విజయ్ యాదవ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దినపత్రికలో వచ్చిన కథనాల ఆధారంగా యాదవ్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. మొఘల్‌సరాయ్‌లో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సాధనా సింగ్ మాట్లాడుతూ మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాయావతి హిజ్రా కంటే దారుణమని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తమ అధినేత్రిపై సాధనా సింగ్ చేసిన వ్యాఖ్యలపై యాదవ్ అంతే తీవ్రంగా స్పందించారు. ఆమె తల నరికి తెచ్చి ఇచ్చిన వారికి రూ. 50 లక్షలు బహుమానంగా ఇస్తానని ప్రకటించారు. దీంతో ఆయనపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు దర్యాప్తు అధికారి అవదేశ్ సింగ్ తెలిపారు.

మహిళా ఎస్పీని మందలించిన మంత్రి



బెంగళూరు : కర్నాటక పర్యాటక శాఖ మంత్రి సారా మహేశ్ ఓ మహిళా ఎస్పీపై వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. రెండు రోజుల క్రితం శివైక్యం చెందిన సిద్దగంగ మఠాధిపతి శివకుమారస్వామి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన ఎస్పీ దివ్య గోపీనాథ్‌పై దురుసుగా ప్రవర్తించారు. తుమకూరులోని మఠంలోకి వెళుతున్న మంత్రిని ఎస్పీ ఆపారు. దీంతో కోపోద్రిక్తుడైన మంత్రి ఆమెను తీవ్రంగా మందలించారు. ఎస్పీ తీరుతో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇది చూసిన మంత్రి ఈ విషయాన్ని పెద్దది చేయవద్దని సూచించినట్టు తెలుస్తోంది. విషయం బయటకు రావడంతో మంత్రిపై భారతీయ జనతా పార్టీ మండిపడింది. జేడీఎస్‌కు చెందిన మంత్రి మహేశ్ ఎస్పీని తీవ్రంగా దూషించడం వల్లే ఆమె కన్నీరు పెట్టుకున్నారని పేర్కొంది. బ్లడీ రాస్కెల్ అని ఆమెపై విరుచుకుపడడం వల్లే ఆమె కన్నీటి పర్యంతమయ్యారని ఆరోపించింది. పిల్లలకు ఆరోగ్యం బాగా లేకపోయినా విధులకు వచ్చిన ఎస్పీని ఇలా అవమానించడం సరి కాదని పేర్కొంది. కాగా, తాను కన్నీళ్లు పెట్టుకున్నానని వచ్చిన వార్తలపై ఎస్పీ దివ్య స్పందించారు. అటువంటిదేమీ లేదని, తానేమీ బాధ పడలేదని పేర్కొన్నారు. 12 లక్షల మంది హాజరైన కార్యక్రమంలో ఇటువంటి చిన్న చిన్న ఘటనలు మామూలేనని చెప్పుకొచ్చారు.

అధికారులూ తస్మాత్ జాగ్రత్త : ఆనంద్ శర్మ

న్యూఢిల్లీ : ప్రభుత్వాలు శాశ్వతం కాదని, అధికారులు ఇవాళ చేస్తున్న పనులకు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమాధానం చెప్పాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్ శర్మ అన్నారు. గురుగ్రామ్‌లో భూముల కేటాయింపు అవకతవకలకు సంబంధించి హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా నివాసాలపై శుక్రవారం సీబీఐ దాడులు జరిపిన నేపథ్యంలో ఆనంద్ శర్మ ఘాటుగా స్పందించారు. శుక్రవారం ఇక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, 2019 ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీబీఐ అధికారులు దీనిపై 'జవాబు' చెప్పాల్సి రావచ్చని అన్నారు. 'అధికారులూ ! మీరు తప్పనిసరిగా వినాల్సిన విషయం ఇది.

ఇస్రో ఖాతాలో మరో విజయం



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఖాతాలో మరో విజయం వచ్చి చేరింది. నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్) నుంచి గురువారం అర్ధరాత్రి నిర్వహించిన పీఎస్ఎల్‌వీ-సి44 ప్రయోగం విజయవంతమైంది. నిప్పులు చిమ్ముకుంటూ నింగికెగసిన రాకెట్ దేశ రక్షణశాఖ అవసరాల కోసం ఉద్దేశించిన 740 కిలోల మైక్రోశాట్-ఆర్ ఉపగ్రహంతో పాటు, తమిళనాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన 1.2 కిలోల బరువు ఉన్న 'కలాంశాట్'ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. బుధవారం రాత్రి 7.37 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 28 గంటలపాటు నిరంతరాయంగా సాగింది. సరిగ్గా గురువారం రాత్రి 11:37 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. ప్రయోగం అనంతరం ఇస్రో చైర్మన్ డాక్టర్ శివన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎవరైనా ఉపగ్రహాలు తయారు చేసుకుని తీసుకువచ్చి ఇస్రో నుంచి ప్రయోగించవచ్చని సూచించారు. కలాంశాట్‌ను తయారుచేసిన తమిళనాడు విద్యార్థులను ఆయన అభినందించారు.

బీజేపీపై మండిపడ్డ మమతా బెనర్జీ



కోలకతా : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ నుంచి బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి వరకు ఎవ్వరినీ బీజేపీ విడిచిపెట్టలేదని విమర్శించారు. దేశంలో తూర్పు నుంచి పడమర వరకు, ఉత్తరం నుంచి దక్షిణం వరకు తమ రాజకీయ ప్రత్యర్థులను వేధింపులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రవారం ట్విట్టర్‌లో మమతా బెనర్జీ స్పందిస్తూ, 'అఖిలేశ్ నుంచి మాయావతి వరకు, తూర్పు నుంచి పడమర, ఉత్తరం నుంచి దక్షిణం వరకు బీజేపీ ఎవ్వరినీ విడిచిపెట్టలేదు. రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. బీజేపీ నేతలు భయపడ్డారా? ఆశలు సన్నగిల్లాయా?' అని ట్వీట్ చేశారు.

జయలలిత మృతి కేసు విచారణ: ఫిబ్రవరి 24 లోగా నివేదిక?

- జస్టిస్ ఆర్ముగం కమిషన్ నిర్ణయం
- లాయర్ల ద్వారా వివరాలు అందుతున్నాయన్న కమిషన్
- ఫిబ్రవరి 24లోగా నివేదిక దాఖలుకు సన్నాహాలు



చెన్నై : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మృతిపై విచారణ జరువుతున్న జస్టిస్ ఆర్ముగం కమిషన్ శశికళను ప్రత్యక్ష విచారణ నుంచి మినహాయించినట్టు సమాచారం. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన జయలలిత మృతిపై పలు అనుమానాలు రేకెత్తిన నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ కమిషన్ ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు జయలలిత, శశికళ బంధువులు, పోయెస్ గార్డెన్‌లోని పనిమనుషులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, అపోలో వైద్యులు, నర్సులు, ఎయిమ్స్ వైద్యులు వంటి 140 మందికి పైగా వ్యక్తులను విచారించింది. ప్రస్తుతం జైలు జీవితం అనుభవిస్తున్న జయలలిత స్నేహితురాలు శశికళను కూడా విచారించాల్సి ఉన్నప్పటికీ, ఆమెకు సంబంధించిన వివరణను ఆమె న్యాయవాదులు ఎప్పటికప్పుడు కమిషన్‌కు తెలియజేస్తున్నందున ప్రత్యక్షంగా ఆమెను విచారించాల్సిన అవసరం లేదని కమిషన్ నిర్ణయించినట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వంతో కేసు విచారణ ముగించాలని కమిషన్ తొలుత నిర్ణయించినా కొన్ని అభ్యంతరాలు వ్యక్తం కావడంతో వాటిని పరిష్కరించి ఫిబ్రవరి 24 లోగా తన నివేదిక సమర్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

మలయాళ దర్శకునిపై పేడతో దాడి



తిరువనంతపురం : జాతీయ అవార్డు గ్రహీత, మలయాళ దర్శకుడు ప్రియానందన్‌పై శుక్రవారం ఉదయం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. త్రిశూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రియానందన్ శుక్రవారం ఉదయం ఆయన ఇంటి నుంచి పాలు తీసుకుని వచ్చేందుకు బయటకు రాగా గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆయన మీద ఆవు పేడతో దాడి చేశారు. దీని గురించి ప్రియానందన్ మాట్లాడుతూ, దాడి చేసిన వ్యక్తులు గతంలో తాను సామాజిక మాధ్యమాల్లో ఉంచిన పోస్ట్ గురించి ప్రస్తావించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ నాయకులే ఈ పని చేయించారని ఆరోపించారు. దాడి జరిగిన తరువాత స్థానికులు ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. అనంతరం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నారు. ఈ దాడి గురించి త్రిశూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో ప్రియానందన్ శబరిమల గురించి ఫేస్‌బుక్‌లో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆ వ్యాఖ్యలు హిందుత్వాన్ని అవమానపరిచేలా ఉన్నాయంటూ కొందరు ఆ పోస్ట్‌లను ఆయన ఖాతా నుంచి తొలగించేలా చేశారు. ఈ దాడి గురించి తెలుసుకున్న కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ దర్శకునిపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని పోలీసు కమిషనర్‌ను ఆదేశించారు. ఇలాంటి దాడులు జరిగితే సహించేది లేదని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రటరీ కేబీ గోపాల కృష్ణన్ ఈ దాడితో పార్టీకి ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ప్రియానందన్ 'పులి జన్మమ్' అనే చిత్రానికి 2006లో జాతీయ అవార్డు అందుకున్నారు.

నెలకు రూ. 66666 సంపాదిస్తుంటే పేదలు ఎలా అవుతారు?

- ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్
- అగ్ర వర్ణాలకు రిజర్వేషన్‌ను తప్పు పట్టిన నేత
- రూ. 8 లక్షల వార్షికాదాయ పరిమితిపై అసహనం
- 12న చట్టానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి

పాట్నా : అగ్ర కులాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం తీసుకువచ్చిన చట్టాన్ని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ తప్పు పట్టారు. ఈ చట్టంలో ఏడాదికి రూ. 8 లక్షల లోపు ఆదాయం ఉన్నవారిని పేదలుగా పరిగణించాలని ఉన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అసలు సంవత్సరానికి రూ. 8 లక్షలు సంపాదించేవారిని పేదలుగా ఎలా పరిగణిస్తారని నిలదీశారు. ఎలాంటి అధ్యయనం, పరిశీలన చేయకుండా ఆదరాబాదరాగా కేంద్రం రిజర్వేషన్‌ను తీసుకువచ్చిందని విమర్శించారు. 2016లో దేశానికి తీవ్ర నష్టం చేకూర్చిన పెద్ద నోట్ల చలామణీ రద్దుకు కొనసాగింపుగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని దుయ్యబట్టారు. ఏడాదికి రూ. 8 లక్షలు అంటే నెలకు రూ. 66666 సంపాదనను ఆర్థిక వెనుకబాటుగా ఎలా పరిగణిస్తారని తేజస్వీ ప్రశ్నించారు. ఇంత ఆదాయం సంపాదించేవారు ఐటీ శాఖకు ఏటా రూ. 72500 పన్ను కడతారని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలకు, ఓబీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశాన్ని ఆయన లేవనెత్తారు. చాలా కాలంగా రిజర్వేషన్లు పెంచాలని తాము కోరుతున్నా కేంద్రం పట్టించుకోలేదని స్పష్టం చేశారు. అగ్ర వర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్రం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి కోవింద్ ఈ నెల 12న ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే.



రోహిత్ శర్మని కలిసిన హర్మన్‌ప్రీత్ కౌర్



భారత వురుషుల జట్టుతో పాటు మహిళల జట్టు కూడా ప్రస్తుతం న్యూజిలాండ్‌లోనే పర్యటిస్తోంది. నేపియర్ వేదికగా న్యూజిలాండ్ మహిళల జట్టుతో గురువారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో స్మృతి మంధాన (105: 104 బంతుల్లో 94, 36) శతకం సాధించడంతో భారత్ 9 వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మని.. భారత మహిళల టీ20 జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈరోజు కలిసింది. కివీస్‌తో శనివారం ఉదయం 7.30 గంటల నుంచి రెండో వన్డే జరగనుండగా.. ఆ మ్యాచ్ కోసం రోహిత్‌కి హర్మన్‌ప్రీత్ ఆల్ ద బెస్ట్ చెప్పింది. గత బుధవారం ముగిసిన తొలి వన్డేలో 24 బంతులు ఎదుర్కొన్న రోహిత్ శర్మ ఒక ఫోర్ మాత్రమే కొట్టి 11 పరుగులకే పెవిలియన్ చేరిపోయాడు. అయితే.. శిఖర్ ధావన్ (75 నాటౌట్: 103 బంతుల్లో 64) అజేయ అర్ధశతకం బాదడంతో భారత్ జట్టు 8 వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. భారత వురుషుల జట్టుతో పాటు మహిళల జట్టు కూడా ప్రస్తుతం న్యూజిలాండ్‌లోనే పర్యటిస్తోంది. నేపియర్ వేదికగా న్యూజిలాండ్ మహిళల జట్టుతో గురువారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో స్మృతి మంధాన (105: 104 బంతుల్లో 94, 36) శతకం సాధించడంతో భారత్ 9 వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది.

బౌల్ట్ బ్యాటింగ్‌పై రోహిత్ శర్మ నవ్వులు



నేపియర్: టీమిండియా-న్యూజిలాండ్ జట్ల మధ్య నేపియర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో కోహ్లిసేన 8 వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచిన కివీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ట్రెంట్ బౌల్ట్ బ్యాటింగ్ చేస్తుండగా వికెట్ కీపర్ పక్కనే ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ శర్మ నవ్వావుకోలేకపోయాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. మ్యాచ్‌లో భాగంగా బౌల్ట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. 37వ ఓవర్లో స్పిన్నర్ చాహల్ బౌలింగ్ చేశాడు. ఈ క్రమంలో చాహల్ బౌలింగ్‌కు అనుగుణంగా బౌల్ట్ కూడా సన్నద్ధమై కిందికి వంగాడు. అయితే చివరి నిమిషంలో చాహల్ వేసిన బంతికి బౌల్ట్ కాస్త గందరగోళానికి గురయ్యాడు. ఈ తతంగాన్నంతా చూసిన రోహిత్ నవ్వావుకోలేకపోయాడు. అయితే బౌల్ట్ సైతం కోపగించుకోకుండా క్రీడా స్ఫూర్తితో రోహిత్ వైపు చూసి నవ్వుకుని బ్యాటింగ్ కొనసాగించాడు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. టీమిండియా-కివీస్ జట్ల మధ్య క్రీడా స్ఫూర్తి బావుందంటూ ఈ వీడియో చూసిన నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.


కోహ్లి..నువ్వు నీడలోనే ఉన్నావ్



వెల్లింగ్టన్: భారత కెప్టెన్ విరాట్ కోహ్లి, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ మంచి స్నేహితులు. ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరవున ఆడినపటి నుంచి వారి మధ్య స్నేహం ఉంది. అయితే తాజాగా ట్విటర్‌లో విరాట్ పెట్టిన పోస్ట్‌కు కెవిన్ సరదాగా సమాధానమిచ్చాడు. కొద్దిసేవు వారి మధ్య సరదా సంభాషణ కొనసాగింది. ప్రస్తుతం విరాట్ కోహ్లి న్యూజిల్యాండ్ పర్యటనలో ఉన్నాడు. వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ ఇలా మూడు ఐసీసీ అవార్డులను క్లీన్ స్వీప్ చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. న్యూజిల్యాండ్ మీద మొదటి వన్డేను గెలిచిన అనంతరం సేదతీరతూ ఉన్న ఓ ఫొటోను పోస్ట్ చేశాడు విరాట్. సూర్యుడి నులి వెచ్చని కిరణాల వేడిని ఆస్వాదిస్తూ... అని క్యాప్షన్ ఇచ్చాడు. దానికి వెంటనే పీటర్సన్ నుంచి రిప్లై వచ్చింది. నువ్వు ఎక్కువ భాగంలో నీడలోనే ఉన్నావు సోదర అని ట్వీట్ చేశాడు. నువ్వు నా మొదటి క్యాప్షన్‌ను చూసుండాల్సింది. నా మొహం ఇంకా ఎండలోనే ఉంది అని కోహ్లి సమాధానం ఇచ్చాడు. నువ్వు ఏదంటే అదే. ఎందుకంటే నువ్వంటే నాకిష్టం అని కెవిన్ సమాధానమిచ్చాడు. కెవిన్ ఇలా సరదాగా సమాధానాలు ఇవ్వడంలో దిట్ట. కెవిన్..టెస్టు క్రికెట్‌లో ఇంగ్లాండ్ తరవును అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఐదో స్థానంలో ఉన్నాడు. అయితే ఆస్ట్రేలియాలో యాషెస్ సిరీస్‌ను వైట్‌వాష్ చేసిన అనంతరం హఠాత్తుగా అతడిని జట్టు నుంచి తొలగించారు. అక్కడితోనే అతడి క్రికెట్ కెరీర్ ప్రమాదంలో పడిపోయింది.

నేడు టీమిండియా-కివీస్ రెండో వన్డే





- న్యూజిలాండ్‌కు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య
- భారత్-ఏ తరఫున ఆడనున్న కేఎల్ రాహుల్
- భారత్‌లో ఆ ముగ్గురే లక్ష్యం: కివీస్ బౌలర్
- భారత మిడిలార్డర్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తాం
- వ్యాఖ్యానించిన న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్
- కోహ్లి సేనలో చోటుకు పోటీ: గబ్బర్

మౌంట్ మాంగనుయ్: టీమిండియా - న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో భాగంగా కోహ్లిసేన మౌంట్ మాంగనుయ్ చేరుకుంది. ఈ సందర్భంగా భారత జట్టుకు అక్కడ ఘన స్వాగతం లభించింది. అక్కడి మావోరి తెగ కోహ్లిసేకు వినూత్నంగా స్వాగతం పలికింది. వారి సంప్రదాయం ప్రకారం కాపా హాకా నృత్యం చేసి భారత జట్టును ఆనందపర్చారు. మావోరీ తెగకు చెందిన వ్యక్తులు ఒక జట్టుగా చేరి పెద్దగా అరుస్తూ లయబద్ధంగా కాలుపదపడమే కాపా హాకా నృత్యం ప్రత్యేకత. బే ఓవల్ పరిసర ప్రాంతాల్లో ఈ తెగ ప్రజలకు నివసిస్తూ ఉంటారు. కోహ్లిసేన రెండో వన్డే సందర్భంగా అక్కడికి చేరుకోవడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. దీనికి సంబంధించిన ఫొటోలను, వీడియోలను బీసీసీఐ ట్విటర్ ద్వారా పంచుకుంది. మరో వైపు టీమిండియా కోచ్ రవిశాస్త్రి సైతం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఈ ఫొటోను షేర్ చేశాడు. దీంతో ఇవి వైరల్‌గా మారాయి. టీమిండియా-కివీస్ జట్ల మధ్య రెండో వన్డే శనివారం మౌంట్ మాంగనుయ్‌లో జరగనుంది. న్యూజిలాండ్‌పై తొలి వన్డే గెలిచిన టీమిండియా. ఐదు వన్డేలసిరీస్‌లో భాగంగా రెండో వన్డే శనివారం మౌంట్ మాంగానుయ్‌లో జరగనుంది. అయితే శుక్రవారం నేపియర్ నుంచి టీమ్ రోడ్డు మార్గంలోనే అక్కడికి వెళ్లింది. మధ్యమధ్యలో ఆగుతూ ప్రకృతి అందాలను చూసి పరవశిస్తూ టీమ్ తన ప్రయాణాన్ని కొనసాగించింది. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఈ ఫొటోలను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. కుల్‌దీప్‌తోపాటు ధోనీ, చాహల్, రాయుడు, కేదార్ జాదవ్ ఫొటోలకు పోజులిచ్చారు. సస్పెన్షన్ ఎత్తివేయడంతో టీమిండియా యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య న్యూజిలాండ్ బయల్దేరాడు. జట్టుతో కలవనున్నాడు. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ భారత్-ఏ తరవున ఆడనున్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో ఈ జట్టు ఐదు వన్డేలు ఆడనుంది. కాఫీ విత్ కరణ్ షోలో పాండ్య మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతడితో పాటు రాహుల్ సైతం షోకు హాజరవ్వడంతో ఇద్దరిపై వేటు వేశారు. కాగా వీరిపై ప్రస్తుతం సస్పెన్సన్ ఎత్తివేయడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే వారు తగిన శిక్ష అనుభవించారని కొందరు అనగా మరికొందరేమో వారి సేవలు జట్టుకు అవసరం లేదంటున్నారు. ప్రస్తుతం జట్టు కూర్పు బాగుందని ఇంకొందరు అభిప్రాయ పడుతున్నారు. అసలు ఈ వ్యవహారంలోకి సుప్రీంను ఎందుకు తీసుకొచ్చారని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. పాండ్య, రాహుల్‌పై ఎందుకు ఉన్నపళంగా వేటు వేశారు? ఎందుకు విచారణ లేకుండానే ఎత్తివేశారని బీసీసీఐని విమర్శిస్తున్నారు. ఇదిలావుండగా రెండో వన్డేలో టీమిండియా టాప్ ఆర్డర్‌ను త్వరగా పెవిలియన్ పంపించడమే తమ ప్రధాన లక్ష్యమని న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ అన్నాడు. శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే ఫార్మాట్‌లో ఎలాంటి విధ్వంసం సృష్టించగలరో అందరికీ తెలుసన్నాడు. ఒక బౌలింగ్ విభాగంగా మేం ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కకావికలం చేసి భారత మిడిలార్డర్‌పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తాం. బహుశా వారి రహస్యమూ ఇదే కావొచ్చు. పది ఓవర్లలోపే మూడు వికెట్లు పడగొడితే టీమిండియా శిబిరంలో ఎంత ఒత్తిడి ఉంటుందో మాకు తెలుసు. తొలి వన్డేలో మమ్మల్ని చిత్తుగా ఓడించారు. మేమెక్కడ పొరపాటు చేశామో తెలుసుకున్నాం. కొన్ని తప్పులను దిద్దుకునేందుకు బ్యాట్స్‌మెన్ ప్రయత్నిస్తున్నారు. బ్యాట్స్‌మెన్ వచ్చి నిలదొక్కుకొని భారీ లక్ష్యాలను నిర్దేశిస్తే ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడొచ్చు అని బౌల్ట్ అన్నాడు. గతంలో తమ బ్యాట్స్‌మెన్ క్రీజులో నిలిస్తే భారీ స్కోర్లు చేశారని బౌల్ట్ గుర్తు చేశాడు. ఈ ఫార్మాట్‌లో ముందుగానే వికెట్లు చేజార్చుకుంటే పరిస్థితి ఘోరంగా ఉంటుందన్నాడు. మంచి భాగస్వామ్యాలు లభిస్తేనే చివరి ఓవర్లలో భారీ పరుగులు చేయొచ్చని వెల్లడించాడు. భారత జట్టులో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ ఉన్నారని వారిని త్వరగా ఔట్ చేయడం కష్టమేనని పేర్కొన్నాడు. కాగా అందరూ మనుషులే కాబట్టి ఎక్కడో ఓ చోట తప్పు చేయకపోరని బౌల్ట్ తెలిపాడు. భారత జట్టులో విపరీతమైన పోటీ పెరిగిపోయిందని ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. యువ ఆటగాళ్లు జట్టులోకి రాకముందే పరిణతి సాధిస్తున్నారని పేర్కొన్నాడు. అండర్-19 సారథి పృథ్వీషా గతేడాది టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అతడి సహచరుడు శుభ్‌మన్ గిల్ న్యూజిలాండ్ సిరీస్‌లో అరంగేట్రానికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే రిషభ్ పంత్ స్థానం సుస్థిరం చేసుకున్నాడు. కివీస్‌తో రెండే వన్డేకు ముందు ధావన్ మాట్లాడుతూ యువ ఆటగాళ్లు త్వరగా పరిణతి సాధిస్తున్నారు. జట్టులో పోటీ పెంచుతున్నారు. ప్రతి ఒక్కరూ చోటు కోసం పోరాడాల్సి వస్తోంది. పృథ్వీషా విండీస్ టెస్టులో శతకం, 70తో అదరగొట్టాడు. ఇది మన రిజర్వు బెంచ్ బలమేంటో చూపిస్తోంది. తుది జట్టు సంగతేమో గానీ ఎంపికయ్యే 15 మందికీ విపరీతమైన పోటీ ఉంది. ఇక నేను 5000 పరుగుల మైలురాయి దాటేశానంటే నేను బాగా ఆడుతున్నట్టే. అందుకు సంతోషంగా ఉంది. ఆసీస్, కివీస్ పరిస్థితులు దాదావుగా ఒకేలా ఉంటాయి. ఇంతకు ముందూ న్యూజిలాండ్‌లో ఆడాను. అనుభవం ఉండటంతో ఇక్కడెలా ఆడాలో తెలుసు. నా బ్యాటింగ్ టెక్నిక్ అన్ని వికెట్లపై ఆడేందుకు బాగుంటుంది. ఫుట్‌వర్క్‌లో మార్పులేమీ చేయలేదు అని గబ్బర్ వెల్లడించాడు. విరాట్‌తో ఆడుతున్నప్పుడు మేమిద్దరం స్ట్రైక్ రొటేట్ చేసుకుంటాం. ఒత్తిడిని పంచుకుంటాం. ఇతర దేశాల సంస్కృతి, సంప్రదాయాలను నేను ఇష్టపడతాడు. గౌరవిస్తాను. న్యూజిలాండ్‌లో హాకా నృత్యం చూసేందుకు బాగుంటుంది. స్థానికులు మా వద్దకు వచ్చి హాకా నృత్యం చేసినందుకు అందరం సంతోషించాం. వారి ఆశీర్వాదాలు తీసుకున్నాం. రెండో వన్డేలో విజయం సాధిస్తాం అని శిఖర్ ధావన్ అన్నాడు.





ఇకపై అలాంటివి అడగను

కరణ్ జోహార్



దావోస్ : కాఫీ విత్ కరణ్ టీవీ షోలో మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి నిషేదాన్ని ఎదుర్కొంటున్నయువ క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌పై విధించిన నిరవధిక నిషేధాన్ని క్రికెట్ పరిపాలక కమిటీ (సీవోఏ) గురువారం ఎత్తివేసింది. నిషేధం తొలగించడంతో హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్ వెళ్లి జట్టుతో కలుస్తాడని... రాహుల్ భారత ఎజట్టు తరవున బరిలోకి దిగుతాడని బీసీసీఐ ప్రకటించింది. దీనిపై కాఫీ విత్ కరణ్ షో హోస్ట్ కరణ్ జోహార్ స్పందించారు. పాండ్యా, రాహుల్‌పై బీసీసీఐ నిషేదం ఎత్తివేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దావోస్‌లో జరగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన కరణ్ గురువారం ఇండియా టుడేకు ఇంటర్వ్యూ ఇచ్చారు. పాండ్యా, రాహుల్‌పై బీసీసీఐ నిషేదం విధించంతో చాలా కుంగిపోయానని కరణ్ చెప్పుకొచ్చారు. నా పిచ్చి ప్రశ్నల వల్లే మీరు ఈ వివాదంలో చిక్కుకున్నారు. నన్ను క్షమించండి అని పాండ్యా, రాహుల్‌లను కోరానని తెలిపారు. పెద్ద మనసుతో వారిద్దరూ తనను క్షమించారని కరణ్ వెల్లడించారు. అది మీ తప్పిదం కాదు అని వారి నుంచి రిప్లై వచ్చినట్టు తెలిపారు. తన తల్లి పాండ్యా అభిమాని అని, ఈ వివాదంతో ఆమె మనస్తాపం చెందాని కరణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ షోలో అమ్మాయిల గురించి ప్రశ్నలు అడగడం కొత్తేమీ కాదని అన్నారు. అయితే, పాండ్యా, రాహుల్‌ల విషయంలో అది కాస్త లయ తప్పిందని అభిప్రాయపడ్డారు. షోలో పాండ్యా, రాహుల్ కామెంట్లను ఎడిట్ చేయొచ్చు కదా అని చాలామంది అన్నారని, కానీ నేనది గ్రహించలేకపోయానని కరణ్ వాపోయారు.

తనకు క్రికెటర్లంటే చాలా ఇష్టమని చెప్పారు. కానీ ఇంత వ్యవహారం జరిగిన తర్వాత కాఫీ విత్ కరణ్‌కు మళ్లీ వారు వస్తారో రారో అని అనుమానం వ్యక్తం చేశారు. క్రికెట్‌పై నాకు పెద్దగా అవగాహన లేదు. క్రికెటర్లు నాకు మరో ఛాన్స్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఇకపై మహిళలను తక్కువగా చూపే ప్రశ్నలు అడగను. క్రికెట్‌పై అవగాహన పెంచుకుని.. పూర్తిగా ఆటకు సంబంధించిన ప్రశ్నలే అడుగుతాను అన్నారు.

కొత్త చాంపియన్ ఎవరో?

- సింగిల్స్ పోరులో తుది బెర్తులు ఖరారు
- టైటిల్ సమరంలో ఎనిమిదో సీడ్ పెట్రా క్విటోవా, నాల్గో సీడ్ నయోమి ఒసాకా





మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గ్రాండ్ స్లామ్ ఓపెన్ మహిళల సింగిల్స్ పోరులో తుది బెర్తులు ఖరారయ్యాయి. ఎనిమిదో సీడ్ పెట్రా క్విటోవా, నాల్గో సీడ్ నయోమి ఒసాకాలు టైటిల్ సమరంలో తలపడేందుకు సిద్ధమయ్యారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత క్విటోవా ఫైనల్ చేరగా, ఆపై మరో సెమీ ఫైనల్లో ఒసాకా విజయం సాధించి అమీతుమీ పోరులో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. క్విటోవా 7-6(7/2), 6-0 తేడాతో అన్ సీడెడ్ క్రీడాకారిణి డానియెల్లీ కొలిన్స్ (అమెరికా)పై విజయం సాధించి తుది పోరుకు అర్హత సాధించారు. ఇరువురి మధ్య తొలి సెట్ హోరా హోరీగా సాగగా, రెండో సెట్ ఏకపక్షంగా సాగింది. టై బ్రేక్‌కు దారి తీసిన తొలి సెట్‌ను క్విటోవా గెలుపొందగా, రెండో సెట్‌లో కూడా అదే జోరును కొనసాగించి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. ఫలితం గా ఆస్ట్రేలియా ఓపెన్‌లో తొలిసారి ఫైనల్‌కు చేరారు. దాంతో 28 తర్వాత ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఫైనల్‌కు చేరిన తొలి చెక్ రిపబ్లికన్ క్రీడాకారిణిగా క్విటోవా గుర్తింవు పొందారు. మరొక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో జపాన్ క్రీడాకారిణి ఒసాకా 6-2, 4-6, 6-4 తేడాతో కరోలినా ప్లిస్కోవా(చెక్ రిపబ్లిక్)పై విజయ సాధించారు. ఫలితంగా శనివారం జరిగే అంతిమ సమరంలో ఒసాకా-క్విటోవాలు తలపడనున్నారు. గతేడాది జరిగిన యూఎస్ ఓపెన్‌లో ఒసాకా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. తుది పోరులో సెరెనా విలియమ్సన్‌ను ఓడించి యూఎస్ గ్రాండ్ స్లామ్‌ను గెలుచుకున్నారు. ఇదే ఆమెకు తొలి సింగిల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్. కాగా, క్విటోవా రెండు సార్లు వింబుల్డన్ టైటిల్‌ను గెలిచారు. 2011, 2014ల్లో క్విటోవా వింబుల్డన్ సింగిల్స్ విజేతగా నిలిచారు. దాంతో ఆస్ట్రేలియా ఓపెన్‌ను వీరిలో ఎవరు గెలిచినా తొలిసారి ఈ టైటిల్‌ను సాధించినట్లవుతుంది. ఆస్ట్రేలియా ఓపెన్‌లో కొత్త చాంపియన్ ఎవరు అనే దానిపై ఆసక్తినెలకొంది.

సెమీఫైనల్లో సైనా... కిడాంబికి చుక్కెదురు



జకర్తా: ఇండొనేసియా మాస్టర్స్ బాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు శుక్రవారం మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత్ స్టార్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ సెమీఫైనల్లోకి ప్రవేశించగా, కిడాంబి శ్రీకాంత్ ఓటమిని చవిచూశాడు. థాయ్‌లాండ్ క్రీడాకారిణి పార్న్‌పావే చోచువాంగ్‌ను 21-7, 21-8తో ఓడించి సైనా సెమీఫైనల్లోకి ప్రవేశించింది. క్వార్టర్స్‌లో గెలిచిన చైనా క్రీడాకారిణితో సైనా సెమీస్‌లో తలపడనుంది. గతవారం జరిగిన మలేసియా మాస్టర్స్‌లో కూడా సైనా సెమీఫైనల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే.

కిదాంబి శ్రీకాంత్ ..స్థానిక ఆటగాడు, ఆసియన్ గేమ్ ఛాంపియన్ జొనాథన్ క్రిస్టీ చేతిలో ఓటమి చవిచూశాడు.

ఉగ్రవాద భయంతో మ్యాచ్‌ను వదులుకుంది





లాహోర్: ఉగ్రవాద భయం పొరుగు దేశాలకే కాదు ఖండాంతరాలకూ పాకింది. త్వరలో విండీస్-పాక్ మహిళా జట్ల మధ్య కరాచీ వేదికగా టీ20 సిరీస్ జరగనుంది. అయితే విండీస్ జట్టు సారథి స్టెఫానీ టేలర్ మాత్రం ఈ సిరీస్ నుంచి తప్పుకోనుంది. దీనికి కారణం అక్కడ ఉగ్రవాదుల భయమే. తన భయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ముందు ఉంచిందట. వారి నుంచి సరైన స్పందన లభించకపోవడంతో ఈ టోర్నీ నుంచి టేలర్ నిష్క్రమించనుంది. ఈ రెండు జట్ల మధ్య షెడ్యూల్ ఖరారైనప్పుడే పీసీబీకి విండీస్ జట్టు నుంచి అభ్యర్థన వెళ్లింది. అయితే ఎన్నిరోజులు ఎదురు చూసినప్పటికీ వారి దగ్గరి నుంచి సమాధానం రాలేదు. పాకిస్థాన్‌లో ఉగ్ర ముప్పు ఎక్కువగా ఉంటుందని, విండీస్ జట్టుకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలనేది టేలర్ వాదన. అయితే పీసీబీ మాత్రం ఈ విష యంలో ఇంతవరకు స్పందించ లేదు. దీంతో టేలర్ టోర్నీ నుంచే తప్పు కుంది. దీంతో మెరి స్సా అగ్విల్లెరా సారథ్య పగ్గా లు అందుకోనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·